సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 25 నవంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 34 | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం దశమి రా.1.25, ఉత్తరా రా.2.36 వర్జ్యం ఉ.8.12 నుంచి 9.57 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.08 నుంచి 12.53 వరకు తిరిగి మ.2.22 నుంచి 3.07 వరకు

నేను కూడా ఎన్‌సీసీలో ఉన్నా

- యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాతత్వాన్ని పెంపొందించాలి
- ఎన్‌సీసీలో తన అనుభవాలను పంచుకున్న ప్రధాని
- 116వ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ప్రధాని మోడీ వ్యాఖ్యలు

6 లో

యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాతత్వాన్ని పెంపొందించడంలో ఎన్‌సీసీ ప్రముఖ పాత్ర వహిస్తుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆదివారం ప్రసారమైన 116వ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సీసీ డే సందర్భంగా మాట్లాడిన ఆయన.. తాను క్యాడెట్‌గా ఉన్న సమయంలోని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ రోజు ఎన్‌సీసీ దినోత్సవం. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజు. ఎన్‌సీసీ పేరు వినగానే మనందరికీ మన కాలేజీ, అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తుంటాయి. నేను కూడా ఎన్‌సీసీ క్యాడెట్‌నే. ఆ సమయంలో నేను పొందిన అనుభవం నాకెంతో అమూల్యమైంది. పూర్తి విశ్వాసంతో ఈ మాట మీకు చెబుతున్నాను. యువతలో క్రమశిక్షణ, సేవా గుణాన్ని, నాయకత్వ లక్షణాలను మరింత పెంపొందించడంలో దీని పాత్ర కీలకం అని ప్రధాని వ్యాఖ్యానించారు.

వాడీవేడిగా అఖిలపక్ష సమావేశం

6 లో

- నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు
- అదానీ గ్రూప్‌పై అమెరికా మోపిన లంచం ఆరోపణలపై కాంగ్రెస్ గురి
- మణిపుర్‌లోని పరిస్థితులు తదితర విషయాలపై చర్చకు అవకాశం

సమగ్ర సర్వేలో డేటా ఎంట్రీ దశ
ముఖ్యమైంది

- ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదు
- రాంచీ నుంచి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై భట్టి వీడియో కాన్ఫరెన్స్.

సమగ్ర సర్వేలో డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాంచీ నుంచి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ లో భట్టి విక్రమార్క మాట్లాడారు. డోర్ లాక్, వలసలు వారి వివరాలను సేకరించాలని ఉన్నతాధికారులు, కలెక్టర్లకు ఆదేశించారు.



3 లో

మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష
నాయకుడెవరు?

- ఏ పార్టీకి దక్కని ప్రతిపక్ష హోదా
- పదవి కోసం కూడా పార్టీల మధ్య కుమ్ములాటలు
- ప్రతిపక్ష నాయకుడు లేని రాష్ట్రాల జాబితాలోకి మహారాష్ట్ర

మహారాష్ట్ర రాజకీయాలు గత అయిదు సంవత్సరాలుగా థ్రిల్లర్ సినిమాకు తలపించే విధంగా ఉన్నాయి. ఇప్పుడు ఎన్నికలు ముగిసినా కొన్ని తేలని ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. ఎన్నికల్లో ఆరు ప్రధాన పార్టీలు రెండు కూటములుగా తలపడ్డాయి.

6 లో

నేడు హస్తినకు
సీఎం రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్ అధిష్ఠానంతో సమావేశం
- ప్రజా పాలన విజయోత్సవాలపై చర్చించే అవకాశం

సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ బాట పట్టారు. సోమవారం దేశ రాజధానికి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలపై చర్చించే అవకాశం ఉంది.

3 లో

ప్రధాని మోడీ పర్యటనకు ఏర్పాట్లు

2 లో

- రోడ్ షో, సభల నిర్వహణ,
- జనం రాక, సదుపాయాలపై చర్చించిన నేతలు

నెల 29వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన దాదాపు ఖరీరైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాదీ స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

జిల్లేడు బండ రిజర్వాయర్
భూ సేకరణకు నిధులివ్వండి

- వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడికక్కడ ఆగిన పనులు
- తొలి దశ భూ సేకరణ కోసం రూ.93.59 కోట్లు కావాలి
- పనుల పూర్తికి సిఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు
- జల వనరుల శాఖా మంత్రి రామానాయుడుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ లేఖ

దర్శవరం నియోజకవర్గం పరిధిలోని జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్టు భూ సేకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లో తాగు, సాగునీటిని సరఫరా చేసే ఈ ప్రాజెక్టు కోసం గతంలో ఆగిన పనుల్ని తిరిగి ప్రారంభమయ్యేలా చూడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

2 లో

కేసీఆర్ దీక్షతో మలుపు తిరిగిన తెలంగాణ ఉద్యమం

3 లో

- 2009 నవంబర్ 29న గులాబీ బాస్ చేపట్టిన దీక్ష
- తెలంగాణలో ఉమ్మడి రాష్ట్రం నాటి నిర్బంధాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

అంతా ఇంతే!



దీదీ గట్టిగా జవాబు చెప్పినట్లుంది

ఫిలిప్పీన్స్ దేశాధ్యక్షుడిని
హత్య చేయిస్తా

- ఓ హంతకుడిని సిద్ధంగా ఉంచానంటున్న ఉపాధ్యక్షురాలు
- దేశ స్పీకర్ మార్టిన్‌ను కూడా మట్టుబెట్టాలని ఆదేశాలు

6 లో

తన ప్రాణాలకు ముప్పు ఏర్పడితే.. దేశాధ్యక్షుడిని చంపేందుకు ఏర్పాట్లు చేసి పెట్టానని ఓ మహిళ బెదిరించారు. ఆమె ఎవరో కాదు.. ఆ దేశ ఉపాధ్యక్షురాలు. ఫిలిప్పీన్స్‌లో ఈ ఘటన చోటు చేసుకొంది.

అమరావతి విస్తరణ



2 లో

- చర్యలు తీసుకుంటున్నసీ ఆర్ డిఏ
- 217 నుంచి 534 కిలో మీటర్ల నిడివికి పెంచాలనే ఆలోచన
- రెండున్నర సంవత్సరాల కాలంలో అన్నింటినీ కలిపే ఆలోచన

రాజధాని అమరావతిని మరింత విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం,. ప్రస్తుతం 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రతిపాదిత నగరాన్ని 534 కి.మీకు విస్తరించాలని భావిస్తున్నట్లు తెలిసింది.

విశాఖలో రైల్వే జోన్ భవన
నిర్మాణానికి టెండర్లు

- రైల్వేశాఖ చర్యలు
- నెరవేరనున్న విభజన హామీ
- మొత్తం తొమ్మిది అంతస్తులు, రెండు సెల్లార్లు
- పార్కింగ్ ఫ్లోర్లతో కలిపి 11 అంతస్తుల భవనం
- ప్రధాని శంకుస్థాపన

2 లో

పారదర్శకంగా న్యాయమూర్తుల
నియామకాలు

మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్

న్యాయమూర్తుల నియామకాలు మరింత పారదర్శకంగా ఉండాలని సుప్రీం కోర్టు మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. ఎన్డీటీవీ నిర్వహించిన సంవిధాన్ఏ75 కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడారు. సుప్రీం, హైకోర్టుల్లో జడ్జిల నియామకానికి ఉన్న కొలీజియం వ్యవస్థపై ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య అధికార పంపిణీ స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. న్యాయమూర్తుల నియామకం చాలా సూక్ష్మస్థాయిలో.. వివిధ దశల్లో జరుగుతుందని చంద్రచూడ్ వివరించారు.

వివరాలు-6లో

వైసీపీలో ఆ నేతలను విడిచిపెట్టం.. బుద్దా వెంకన్న మాస్ వార్నింగ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధినేత జగన్‌కు దమ్ముంటే ఇప్పుడు అమెరికా వెళ్లమనండి. ఇక జీవితాంతం ఆయన తిరిగి ఏపీకి రాలేరని తెలుగుదేశం సీనియర్ నేత, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో అడ్డగోలుగా వాగిన వారంతా జైలుకు వెళ్లాల్సిందే.. శిక్ష అనుభవించాల్సిందేనని బుద్దా వెంకన్న మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఆల్ ఇండియా పిరికిపందుల సంఘానికి వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీలు అధ్యక్ష, కార్యదర్శులు అని తెలుగుదేశం సీనియర్ నేత, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆరోపించారు. కొడాలి నాని, వల్లభనేని వంశీలు పదవులు, డబ్బుల కోసం కక్కుర్తి పడే వ్యక్తులని విమర్శించారు. గతంలో టీడీపీ నుంచి కొడాలి నాని వెళ్లిపోవడానికి డబ్బుల డీల్ ప్రధాన కారణమని ఆక్షేపించారు. ఆ తర్వాత వల్లభనేని వంశీ వైసీపీ అధికారంలోకి రాగానే పార్టీ మారిపోయారని ఆరోపించారు. మాలాంటి ఎంతో మంది జగన్ అరాచకాలకు ఎదురొడ్డి నిబడ్డారని అన్నారు. వైసీపీ పాలనలో అధికార మదంతో కళ్లు నెత్తికెక్కి నాని, వంశీలు నోటికొచ్చినట్లు వాగారని విమర్శలు చేశారు. నిజంగా మనిషి అనే వాడు ఎవడైనా ఇలా మాట్లాడతారా అని ప్రశ్నించారు. వారి నోటిదూల చూసిన ప్రజలంతా చట్టపకారం శిక్షించాలని ప్రజలే డిమాండ్ చేస్తున్నారని అన్నారు. అసలు కొడాలి నాని, వంశీ అడ్రెస్ ఏది. ఎక్కడ ఉన్నారని నిలదీశారు. చంపేస్తాం, పొడిచేస్తామని అన్న వారంతా ఇప్పుడు ఎక్కడికి పారిపోయారని బుద్దా వెంకన్న విమర్శించారు. మీలాగా అధికారం ఉంటే వాగటం, అధికారం పోతే పారిపోయే తత్త్వం మాది కాదు. సినీనటుడు పోసాని మురళీకృష్ణ అసలు మనిషిలా ఎప్పుడైనా మాట్లాడారా. మేము ఎప్పుడైనా భారతిరెడ్డి గురించి మాట్లాడామా. ఇప్పుడు ఏదో సంగనాచి కబుర్లు చెప్పినా.. ప్రజలే మిమ్మలను ఛీ కొడుతున్నారు. వంశీ, పోసాని, కొడాలి నాని , దేవినేని అవినాష్‌లు క్షమాపణకు అర్హులు కాదు. టీడీపీలో పోటీ చేసి ఓడిపోయి.. వైసీపీలో చేరగానే పార్టీ కార్యాలయంపై అవినాష్ దాడి చేయించాడు.

విశాఖలో రైల్వే జోనల్ కార్యాలయ నిర్మాణానికి టెండర్లు

● రైల్వేశాఖ చర్యలు ● నెరవేరనున్న విభజన హామీ ● మొత్తం తొమ్మిది అంతస్తులు, రెండు సెల్లార్లు, ● పార్కింగ్ ఫ్లోర్లతో కలిపి 11 అంతస్తుల భవనం ● ప్రధాని శంకుస్థాపన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏపీలో అనేక కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తోంది. ఇక కేంద్రం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ఫోకస్ చేస్తూ శరవేగంగా నిర్ణయాలు తీసుకుంటూ చంద్రబాబు ప్రభుత్వానికి అండగా నిలుస్తూ ఏపీని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పేర్కొన్న విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు హామీకి కీలక అడుగు పడింది. మొదలైన రైల్వే జోనల్ కార్యాలయ టెండర్ ప్రక్రియ రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్ళు దాటినా కూడా ఇప్పటివరకు రైల్వే జోన్ ఏర్పాటు కాలేదు. అయితే తాజాగా విశాఖ రైల్వే జోన్ ఏర్పాటులో కీలక ముందడుగు పడింది. ఇది విశాఖపట్నం సంతోషానికి కారణంగా మారింది. విశాఖపట్నంలో జోనల్ కార్యాలయం నిర్మాణానికి రైల్వే శాఖ టెండర్ ప్రక్రియను ప్రారంభించింది. త్వరలో ప్రధాని మోడీ పర్యటన భారత ప్రధాని నరేంద్ర మోడీ నవంబర్ 29న విశాఖలో పర్యటించనున్న నేపథ్యంలో విశాఖ రైల్వే జోన్ 2 కు ఆయన శంకుస్థాపన చేయనున్నారని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే రైల్వే జోన్ కార్యాలయ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. మొత్తం తొమ్మిది అంతస్తులు, రెండు సెల్లార్ పార్కింగ్ ఫ్లోర్లతో కలిపి 11 అంతస్తుల భవన నిర్మాణానికి టెండర్లను ఆహ్వానించింది. భూసేకరణ చేసి అ రైల్వేకు అప్పగించిన చంద్రబాబు సర్కార్ ఆగస్టు నెలలో చినగదిలి మండలం ముదుసర్లోభ గ్రామంలోని సర్వే నెంబర్లు 57, 58, 59/1, 61/1, 62, 63, 64, 65లో దాదావు 53 ఎకరాల భూమిని సేకరించింది ఏపీ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆ 53 ఎకరాల భూమిని రైల్వే శాఖకు అప్పగించగా జోన్ కార్యాలయ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను మొదలుపెట్టారు. 49.16 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రైల్వే జోన్ కార్యాలయ నిర్మాణం మొత్తం 149.16కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించాలని నిర్ణయించారు. డిసెంబర్ 27వ తేదీలోవు ఆసక్తి ఉన్న కాంట్రాక్టర్లు టెండర్లను దాఖలు చేయాలని రైల్వేశాఖ ఇప్పటికే ప్రకటించింది. అంతేకాదు టెండర్లు దక్కించుకున్న సంస్థ రెండు సంవత్సరాలలో నిర్మాణం పూర్తి చేయాలని కూడా పేర్కొంది.

ప్రధాని మోడీ నవంబర్ 29న విశాఖకు వేదికగా రైల్వే జోన్ టూ కు శంకుస్థాపన చేయడంతో పనులను పరుగులు పెట్టించాలని రైల్వే శాఖ భావిస్తుంది. దూసుకొస్తున్న హైడ్రోజన్ రైలు.. ట్రయల్ రన్ ఎప్పుడంటే.. రైల్వే జోన్ కార్యాకలాపాలపై స్థానికుల డిమాండ్ ఇక విశాఖ రైల్వే జోన్ మంజూరు చేసిన నేపథ్యంలో జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని విశాఖ వాసులు డిమాండ్ చేస్తున్నారు. భవన నిర్మాణాలతో సంబంధం లేకుండా తొలుత జోన్ కార్యకలాపాలను ప్రారంభిస్తే బాగుంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సొంత భవన నిర్మాణానికి రెండు నుంచి మూడు ఏళ్ల సమయం పడుతుంది. కాబట్టి అప్పటివరకు విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ఆపడం తగదని వారు అంటున్నారు.

బాలినేని ఇంత దిగజారుతారని అనుకోలేదు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జగన్ ప్రభుత్వ హయాంలో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలపై ప్రస్తుతం తీవ్ర దుమారం రేగుతుంది. ఈ నేపథ్యంలో నాటి జగన్ కేబినెట్‌లో విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన బాలినేని శ్రీనివాసరెడ్డి ఇటీవల స్పందిస్తూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో జనసేన పార్టీ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆదివారం ఒంగోల్లో స్పందిస్తూ.. మండిపడ్డారు. విద్యుత్ ఒప్పందాలపై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎవరూ హర్షించరన్నారు.బాలినేని వ్యాఖ్యలు చూస్తుంటే.. అబద్దాలు కూడా ఆయన ఇంత గొప్పగా చెప్పగలరా? అనిపిస్తుందని చెవిరెడ్డి ఈ సందర్భంగా వ్యంగ్యంగా అన్నారు. పార్టీ నేతల మెప్పు పొందడానికి బాలినేని ఈ విధంగా మాట్లాడి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్‌ను విమర్శిస్తే.. పార్టీలో మెచ్చుకుంటారనే భావనలో బాలినేని ఉండి ఉండ వచ్చునన్నారు. అందుకే ఇలా దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలినేని మరీ ఇంతలా దిగజారి పోతాడని ఊహించలేదని తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్సీ సీటు కోసం బాలినేని.. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారని అంతా అనుకుంటున్నారన్నారు. మీరు మంత్రిగా ఉన్నవుడు మంచి జరిగితే అందరికీ చెప్పాల్సిన అవసరం ఉందని బాలినేనికి చెవిరెడ్డి భాస్కరరెడ్డి సూచించారు. సెకి నుంచి లేఖ వచ్చినప్పుడు మీరు సంతకం పెట్టిన విషయం మర్చిపోయారా?.. అంటూ బాలినేనిని చెవిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. నాడు ఒప్పందాలపై రెండు సార్లు సంతకాలు పెట్టి.. ప్రస్తుతం అర్ధరాత్రి తనను సంతకం పెట్టామన్నారు అని చెప్పటం బాధాకరమని అభివర్ణించారు. అయితే కేబినెట్‌లోని కొన్ని అంశాలు టేబుల్ అజెండాగా వస్తాయని గుర్తు చేశారు. అవి కేబినెట్‌లోని మంత్రుల ఆమోదంతో తీర్మానాలు అవుతాయన్న విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. అయినా.. ఏ కుటుంబం అయితే రాజకీయంగా ఈ స్థితికి తీసుకు వచ్చిందో.. వారిపైనే విమర్శలు చేస్తున్నారన్నారు. అయితే గత ప్రభుత్వం హయాంలో మంత్రిగా తనకు స్వేచ్ఛ లేదని చెప్పడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.

అమరావతి విస్తరణ



● చర్యలు తీసుకుంటున్న సీఆర్‌డిఏ ● 217 నుంచి 534 కిలో మీటర్ల నిడివికి పెంచాలనే ఆలోచన ● రెండున్నర సంవత్సరాల కాలంలో అన్నింటినీ కలిపే ఆలోచన

ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిది : రాజధాని అమరావతిని మరింత విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం,. ప్రస్తుతం 217 చదరవు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రతిపాదిత నగరాన్ని 534 కి.మీకు విస్తరించాలని భావిస్తున్నట్లు తెలిసింది. మంగళగిరి, విజయవాడలతో పాటు గుంటూరు, తెనాలి నగరాలను కూడా రాజధానికి అనుసంధానం, విలీనం చేయడం ద్వారా భవిష్యత్‌లో భారీ మెట్రోపాలిటన్ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. తొలివిడతలో భాగంగా రాజధానిలో కీలకమైన పనులు పూర్తిచేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మధ్యలో ఆగిపోయిన పనులు పూర్తి చేసేందుకు కనీసంగా రెండున్నర సంవత్సరాల కాలపరిమితిని విధించారు. ఈ పనులు ప్రారంభమైన వెంటనే చుట్టుపక్కల నగరాలను అమరావతికి విలీనం చేయడంపై ఫ్యూఎష్టి సారించారు. దీనికోసం కార్యాచరణ రూపొందించేదిశగా సిఆర్‌డిఏ అడుగులు వేస్తోంది. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ కూడా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. తొలివిడతలో రాజధానిలో నదుపాయాల కల్పన, రెండో విడతలో చుట్టుపక్కల నగరాల అభివృద్ధి అనుసంధానం చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇన్నర్‌రింగురోడ్డుకూ అనుమతి రావడంతో దీనికి అనుగుణంగా దాని మధ్యలో ఉన్న ప్రాంతం మొత్తాన్ని కలపేలా సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఇప్పటికే ఇన్నర్‌రింగురోడ్డుకు సర్వే నెంబర్లు కూడా ప్రకటించారు. కేంద్రం కూడా నిధులు ఇస్తామని చెబుతున్న నేపథ్యంలో అతిత్వరలో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. దీని పరిధిలోకే ప్రస్తుతమున్న విజయవాడ కార్పొరేషన్, తాడిగడప, కొండపల్లి మున్సిపాలిటీతోపాటు, కీలకమైన మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కూడా రానుంది. వీటిల్లో విజయవాడ నగరంలో సుమారు 61.88 చదరవు కిలోమీటర్ల పరిధిలో ఉంటే, మంగళగిరి తాడేపల్లి 194.41 చదరవు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది.

జిల్లేడుబండ రిజర్వాయర్ భూ సేకరణకు నిధులివ్వండి

● వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడికక్కడ ఆగిన పనులు ● తొలి దశ భూ సేకరణ కోసం రూ.93.59 కోట్లు కావాలి ● పనుల పూర్తికి సిఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు ● రిజర్వాయర్ ఏర్పాటుతో తీరనున్న తాగు, సాగు, పారిశ్రామిక నీటి అవసరాలు ● పెద్ద ఎత్తున ప్రత్యక్ష , పరోక్ష ఉపాధి అవకాశాలు ● జల వనరుల శాఖా మంత్రి రామానాయుడుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ లేఖ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్టు భూ సేకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లో తాగు, సాగునీటిని సరఫరా చేసే ఈ ప్రాజెక్టు కోసం గతంలో ఆగిన పనుల్ని తిరిగి ప్రారంభమయ్యేలా చూడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు. మొదటి దశ భూ సేకరణ పూర్తి చేసేందుకు రూ.93.59 కోట్ల పెండింగ్ నిధుల్లి విడుదల చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు, మంత్రి నిమ్మల రామానాయుడుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ లేఖ రాశారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేగా లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్ట్ కోసం అవసరమైన భూమి 3,378 ఎకరాలు కాగా, అందులో 2,790 ఎకరాల సేకరణ వివిధ దశల్లో ఉందని వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ భూ సేకరణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని లేఖలో పేర్కొన్న శ్రీ సత్య కుమార్ యాదవ్, ఆగిన పనులను రికార్డు సమయంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎన్నికల ప్రచారంలో శ్రీ నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు హామీ ప్రకారం, భూమి సేకరణ, ప్రాజెక్టు నిర్మాణాలు తిరిగి ప్రారంభమయ్యేలా చూడాలని మంత్రి రామానాయుడుకు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం అత్యంత కరవు పీడిత ప్రాంతాల్లో ఒకటని గుర్తు చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ తాగు, సాగునీటి అవసరాలు తీరక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లేడుబండ రిజర్వాయర్ ఏర్పాటుతో తాగు, పారిశ్రామిక నీటి అవసరాలు మాత్రమే కాదని, ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లోని 23 వేల ఎకరాల ఆయకట్టుకు కూడా నీరు అందుతుందని వివరించారు. జిల్లేడుబండ రిజర్వాయర్‌ను పూర్తి చేయడం ధర్మవరం నియోజకవర్గానికి చిరకాల స్వప్నమని వెల్లడించారు. ఇప్పటికప్పుడు పనులు ప్రారంభించినా లక్ష్యాన్ని చేరుకోవడానికి కనీసం రెండేళ్లు పడుతుందని లేఖలో పేర్కొన్నారు. జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పన జరుగుతుంని మంత్రి సత్య కుమార్ యాదవ్ వివరించారు. రిజర్వాయర్ ఏర్పాటు ద్వారా అభివృద్ధి చేసే పారిశ్రామిక హబ్ ఎంతటి కీలకమో వివరించే కొన్ని ప్రధానాంశాల్ని తన లేఖలో ఆయన ఉదహరించారు. జెబిఆర్ ప్రాజెక్టు అనంతవురం-కదిరి-తిరుపతి-చెన్నై హైవేకి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉంటుందని వెల్లడించారు. ధర్మవరం-రేణిగుంట సెక్షన్‌లో ఉన్న ముదిగుబ్బ రైల్వే స్టేషన్‌కు కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టు విజయవాడ-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలోని మొలకలచేముల ఇంటర్‌చేంజ్‌కు సమీపంలో ఉందని లేఖలో పేర్కొన్నారు. కదిరి-ముదిగుబ్బ-బత్తలపల్లి ప్రాంతాల మధ్య భారీ బంజరు భూములు అందుబాటులో ఉన్నాయని తెలిపిన మంత్రి సత్యకుమార్ ఈ ప్రాంతానికి మెరుగైన అనుసంధానత ఉన్నందున పారిశ్రామిక హబ్ అభివృద్ధికి అత్యంత అనుకూలమైనదని తెలిపారు. ప్రతిపాదిత కడప-ముద్దనూరు -ముదిగుబ్బ-బెంగుళూరు రైల్వే లైన్ పనులు ప్రారంభమైతే ఈ ప్రాంతానికి మరింత అనుసంధానత అందుబాటులోకి రావడంతో పాటు బాగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ ప్రాంతం అన్ని రకాల వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉన్నందున, రిజర్వాయర్ నుంచి నీటిని సరఫరా చేస్తే ఉద్యాన పంటలు పెరిగే అవకాశాలున్నాయని తన లేఖలో మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. ఇది ప్రజల ఆదాయ మార్గాల్ని, జీవన ప్రమాణాల్ని మెరుగుపరుస్తుందని లేఖలో రాశారు. రిజర్వాయర్‌లో నీటి నిల్వ వల్ల ఈ ప్రాంతంలో ఆక్వాకల్చర్‌కు కూడా ప్రయోజనం చేకూరుతుందని మంత్రి నిమ్మల రామానాయుడుకు రాసిన లేఖలో మంత్రి సత్య కుమార్ వివరించారు.

అదాని విషయంలో ఏపీ ప్రస్తావన రావడం దురదృష్టకరం

● పార్లమెంట్ అనెక్స్‌లో అఖిలపక్ష సమావేశంలో ఎంపీల ప్రసంగాలు ● రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చ ● విభజన హామీలు,పోలవరం, అమరావతి సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అదానీ వ్యవహారంలో ఏపీ ప్రస్తావన రావడం దురదృష్టకరమని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణ ఎష్ణదేవరాయలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపికి ఓ బ్రాండ్ ఇమేజ్ ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతినేలా ఇలాంటి సంఘటనలకు కారకులైన వారిని సమర్ధించే విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పార్లమెంట్ అనెక్స్‌లో ఇవాళ(ఆదివారం) ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం రెండున్నర గంటలపాటు సాగింది. పలు కీలక అంశాలపై ఈ సభలో చర్చించారు. సభలో చర్చించిన పలు అంశాలను లావు శ్రీకృష్ణ ఎష్ణదేవరాయలు మీడియాకు వెల్లడించారు. ఏపీ విభజన అంశాల్లో కొన్ని పూర్తయ్యాయు, ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పదేళ్లుగా నెమ్మదిగా పోలవరం నిర్మాణం జరుగుతున్న తీరుతెన్నులపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని కోరానని అన్నారు. కడప స్టీల్ ఫ్యాక్టరీ విషయంలో నెలకొన్న పరిస్థితి, జాప్యానికి కారణాలపై కూడా చర్చ జరగాలని కోరానని చెప్పారు. విభజన హామీల్లో కొన్ని సంస్థలకు శాశ్వత కట్టడాలు వచ్చాయి. కౌలు రైతుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరికొన్ని సంస్థలు ఏర్పాటు కావాలని లావు శ్రీకృష్ణఎష్ణదేవరాయలు తెలిపారు. విజయవాడలో వరద భీభత్సం నేపథ్యంలో, దేశంలో పలు నగరాలు, పట్టణాలను ముంచెత్తుతున్న వరదలు, ప్రకృతి వైపరీత్యాలపై పార్లమెంటులో వివులంగా చర్చ జరగాలని కోరానని అన్నారు. నదుల అనుసంధానంపై కూడా చర్చ జరగాలని కోరానని చెప్పారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానంతో ఏపీలో 10 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఏపీలో జరిగే నదుల అనుసంధానం దేశానికే ఆదర్శం, స్ఫూర్తిదాయకం కావాలని చెప్పారు. ఆచార్య రంగా శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో, కౌలు రైతుల ఈతిబాధలు పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని అన్నారు.

అలాగే, వలస కార్మికుల కష్టాలు, సమస్యలను కూడా సమగ్ర చర్చించాలని చెప్పారు. సోషల్ మీడియా విశ్వాసంఖలత్వం పై చర్చతో పాటు, కట్టడి చేసేందుకు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వక్ఫ్ పై చర్చ పూర్తి కాలేదు. ఇంకా సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. ముస్లింల అభీష్టం మేరకు, బిల్లు రూపకల్పన జరగాలని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఎవరికి మద్దతు ఇవ్వాలి, ఎవరిని సమర్ధించకూడదో తెలుసుకోవాలి, గ్రహించాలని లావు శ్రీకృష్ణ ఎష్ణదేవరాయలు పేర్కొన్నారు.

ఇబ్బంది లేకుండా వక్ఫ్ చట్ట సవరణ చేయాలి..

అఖిలపక్ష సమావేశంలో విభజన హామీలు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, విజయవాడ వరదల నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ అంశాల గురించి చర్చించాలని కోరాను. సోషల్ మీడియా అబ్యూజ్ గురించి పార్లమెంటులో చర్చించి, దాన్ని కట్టడి చేయడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలో అందరి నుంచి అభిప్రాయాలు సేకరించాలని కోరాను.

ముస్లిం మైనారిటీల అభిప్రాయాలను గౌరవిస్తూ, వారికి ఇబ్బంది లేకుండా వక్ఫ్ చట్ట సవరణ చేయాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీలోనే సూచించాం. ఆంధ్రప్రదేశ్ సాధించిన ఘనకార్యాలపై అంతర్జాతీయంగా చర్చ జరగాల్సిన చోట, అపకీర్తి మూటగట్టుకునే అంశాలపై రాష్ట్రం పేరు బయటికి రావడం బాధాకరం అని లావు శ్రీకృష్ణ ఎష్ణదేవరాయలు తెలిపారు. అఖిలపక్ష సమావేశంలో ఏపీకి సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించామని లోక్‌సభ్ జనసేన ఫ్లోర్ లీడర్ బాలశౌరి తెలిపారు. విభజన సమస్యలను వేగంగా పరిష్కరించాలని ప్రస్తావించానని అన్నారు. విభజన హామీల మేరకు, ఆయిల్ రిఫైనరీ, కడప స్టీల్ ప్లాంట్. ఓడ రేవు కూడా ఏపీకి ఇవ్వాలని కోరానని చెప్పారు.

పోలవరం మొత్తం ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరించాలని అన్నారు. వునరావాసం కల్పించి రెండేళ్లలోనే నిర్మాణం పూర్తవ్వాలని అన్నారు. పోలవరం ఎత్తును తగ్గించకుండా

ప్రజల కోరుకుంటున్న రీతిలో ప్రాజెక్ట్ నిర్మాణం జరగాలని అన్నారు. ఆహార ధాన్యాలను ఎక్కువగా పండించేందుకు కౌలు రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కౌలు రైతులకు మేలు కలిగేలా, నష్ట పరిహారం.. వారికే వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరానని అన్నారు. ఏపీ డివ్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో ప్రచారం చేసిన, ప్రతి నియోజకవర్గంలోనూ అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు. అదానీ వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చకు వచ్చినప్పుడు తమ అభిప్రాయాన్ని ప్రస్తావిస్తామని బాలశౌరి తెలిపారు.

ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నెల 29వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన దాదాపు ఖరారైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రోడ్ షో నిర్వహణ, ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో సభ నిర్వహణ, ప్రజల సీటింగ్ ఏర్పాట్లు, రవాణా సదుపాయం తదితర అంశాలపై విశాఖపట్టణం ఎంపీ ఎం. శ్రీభరత్, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే వీఐపీల రాక, ప్రధాన మంత్రికి స్వాగతం ఏర్పాట్లు, రోడ్ షో, ప్రజలకు తాగునీరు, ఆహారం, ఇతర కనీస వసతుల కల్పన తదితర అంశాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు సలహాలు, సూచనలు అందజేశారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించిన అంశాలపై ముందుగా జిల్లా కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, ఉప ముఖ్యమంత్రి వస్తున్నారని, వారు ఉండేందుకు బస ఏర్పాట్లను వెల్లడించారు. గవర్నర్ నోవొటెల్, ముఖ్యమంత్రి పోర్టు గెస్ట్ హౌస్ లో ఉండేందుకు ప్రాథమికంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

అనంతపురం జిల్లా రోడ్డు ప్రమాదంపై

మంత్రి రాంప్రసాద్ రెడ్డి విచారం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనంతవురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర రవాణా,యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంపస్రాద్ రెడ్డి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం, కలగాసుపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురు మ్యూఎత్యువాత పడటంపై తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు గారు ఘటనపై స్పందించి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చి ఒక్కో మ్యూఎతుని కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. సాధారణ కుటుంబానికి చెందిన మ్యూఎతులు కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

ఏపీ ప్రజలకు ట్రంప్ నాయం చేయాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ న్

సమగ్ర సర్వేలో డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైంది

- ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదు
- రాంచీ నుంచి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై భట్టి వీడియో కాన్ఫరెన్స్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సమగ్ర సర్వేలో డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాంచీ నుంచి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి విక్రమార్క మాట్లాడారు. డోర్ లాక్, వలసలు వారి వివరాలను సేకరించాలని ఉన్నతాధికారులు, కలెక్టర్లకు ఆదేశించారు. సమగ్ర సర్వే లో డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని అధికారులకు తెలిపారు.

సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధ కరించుకోవాలని సూచించారు. అంతేకాకుండా.. వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలి అని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని గుర్తు చేశారు. ఈ పాఠశాలలో ఆహారం మరియు పరిశుభ్రతపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

భక్త రామదాసు ప్రాజెక్టుతో
ఖమ్మంను సస్యశ్యామలం చేస్తాం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఖమ్మం జిల్లాలో సీతారామ భక్తరామ దాసు ప్రాజెక్ట్ లతో సస్య శ్యామలం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. ప్రపంచీకరణ నేపథ్యంలో కమ్మ వారు అమెరికాలో రాణిస్తున్నారని తెలిపారు. తోటి కులాలను గౌరవిస్తూ లౌకిక భావనతో కమ్మ కులం ఆదర్శంగా నిలిచిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నందమూరి తారక రామారావు దీవెనలతో తాను రాజకీయాల్లో ఉన్నానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తుచేశారు. సెంటి మీటర్ లేని జిల్లాలో జాతీయ రహదారులుతో ప్రగతి బాటలు పట్టించానని పేర్కొన్నారు. కాకతీయులు కాలం నుంచి కుమ్మ వారి చరిత్ర సజీవ సాక్ష్యమని వ్యాఖ్యానించారు. ఖమ్మంలో కార్తీక ఆదివారం వన సమారాధనల సందడి నెలకొంది. చెరుకూరి వారి తోటలో యాదవ బ్రాహ్మణ వైశ్య వన సమారాధన, వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో కమ్మ వారి వన సమారాధన జరిగాయి. ఈ రెండు వన సమారాధనల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కమ్మ వారికి తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన పూజ్యులు నందమూరి తారక రామారావు అని ప్రశంసించారు. కమ్మ జాతి అన్నికులాలను అక్కున చేర్చుకొని ఆదర్శంగా ఉంటారని తెలిపారు. పోయేటపుడు బంగారం వజ్రాలు నగలు మనతో రావు అని చెప్పారు. దాన గుణం కమ్మ వారికి ఆభరణమని అన్నారు. కాకతీయులు ముసునూరు కమ్మ రాజుల స్ఫూర్తి ముందు తరాలకు ఆదర్శమని చెప్పారు. వ్యవసాయం ప్రధానంగా ఉన్న కమ్మ జాతి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని అన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో కమ్మ వారు అమెరికాలో రాణిస్తున్నారని తెలిపారు. తోటి కులాలను గౌరవిస్తూ లౌకిక భావనతో కమ్మ కులం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ భక్తరామ దాసు ప్రాజెక్ట్‌లతో సస్య శ్యామలం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు.

నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్ అధిష్ఠానంతో సమావేశం
- ప్రజాపాలన విజయోత్సవాలపై చర్చించే అవకాశం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ బాట పట్టారు. సోమ వారం దేశ రాజధానికి వెళ్లి కాంగ్రెస్ అధి ష్ఠానంతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సంద ర్భంగా నిర్వహించే ప్రజాపాలన విజయో త్సవాలపై చర్చించే అవకాశం ఉంది. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని ఏఐసీసీ పెద్దలను రేవంత్ రెడ్డి కోరనున్నట్లు సమా చారం. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు సభకు హాజరుకావాలని రాహుల్ గాంధీని కోరనున్నట్లు తెలుస్తోంది. అలాగే కార్పొరేషన్ పదవులు, మంత్రివర్గ విస్తరణపై కూడా కాంగ్రెస్ పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చించనున్నట్లు సమాచారం.

కేసీఆర్ దీక్షతో మలుపు తిరిగిన తెలంగాణ ఉద్యమం

- 2009 నవంబర్ 29న గులాబీ బాస్ చేపట్టిన దీక్ష
- తెలంగాణలో ఉమ్మడి రాష్ట్రం నాటి నిర్బంధాలు
- 29న రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. నవంబర్ 29న ఘనంగా దీక్ష దివస్ నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపుచ్చారు. రేవంత్ రెడ్డి పాలనలో ఉమ్మడి రాష్ట్రం నాటి నిర్బంధాలు మళ్ళీ వచ్చాయన్నారు. కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్ కబంద హస్తాల నుంచి తెలంగాణ ప్రజలను కాపడుకుంటామన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ దీక్షతో తెలంగాణ ఉద్యమం ములుపు తిరిగిందని, శుక్రవారం (29స) 33 జిల్లాల కేంద్రాల్లో దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. అయితే దీక్ష దివస్‌లో కేసీఆర్ పాల్గొనటం లేదని చెప్పారు. ఈనెల 26న అన్ని జిల్లా కేంద్రాల్లో సన్నాహక సమావేశాలు జరుగుతాయన్నారు. తెలంగాణపై కేసీఆర్ దీక్ష చెరగని ముద్ర వేసిందని, కేసీఆర్ విమరణ రోజు డిసెంబర్ 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందన్నారు. దీక్షకు గుర్తుగా 29న నిమ్స్‌లో రోగులకు అన్నదాన కార్యక్రమం చేస్తామన్నారు. రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీల మెడలు వంచుతామన్నారు.

ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిది నరం లేని నాలుక అని.. ఏదైనా మాట్లాడుతుందని విమర్శించారు. అది నోరైతే నిజాలు వస్తాయి-అదే మూసీ అయితే మాయమాటలే వస్తాయని ఆక్షేపించారు. పిల్ల చేష్టలు, గారడీ మాటలు, లక్ష్యం లేని చర్యలతో రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రజా వ్యతిరేక చర్యలను ఖండిస్తునే ఉంటామని హెచ్చరించారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్)లో కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ కొడంగల్‌లో భూసేకరణ ఫార్మా విలేజ్‌ల కోసం అని స్పష్టంగా వెల్లడించారని అన్నారు. ఫార్మా క్లస్టర్ ఏర్పాటు చేస్తామని పలుమార్లు, పలు వేదికల మీద ప్రకటనలు చేయలేదా అని ప్రశ్నించారు. 'మీ అన్న తిరుపతి లగచర్ల చుట్టుపక్కల గ్రామాల్లో తిరిగి ప్రైవేటు సైన్యంతో, పోలీసు బలగాలతో కలిసి భూములు ఇవ్వాలని రైతులను బెదిరించలేదా' అని నిలదీశారు. ఎదురు తిరిగిన రైతుల మీద అక్రమ కేసులు పెట్టి, జైళ్లకు పంపి అక్రమ నిర్బంధం, అణచివేత కొనసాగించడం లేదా అని అడిగారు. ఇంత చేస్తూ ఇప్పుడు అక్కడ పెట్టేది ఫార్మా సిటీ కాదు ఇండస్ట్రియల్ కారిడార్ అంటూ మాటమార్చి ఎవర్నీ పిచ్చోళ్లను చేస్తున్నారని ప్రశ్నించారు. చెప్పెటోడికి వినేవాడు లోకువ అన్నట్లు అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన నువ్వు అబద్ధాలతోనే కాపురం చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

'ఈవీ'లపై రాయితీలు ప్రజలకు తెలియాలి

- వాహన షో రూమ్‌ల వద్ద బోర్డులు పెట్టాలి
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాలుష్యాన్ని తగ్గించడంలో భాగంగా ఈవీ(ఎలక్ట్రిక్ వాహనాలు)ల రిజిస్ట్రేషన్‌లో ప్రభుత్వం రాయితీలు ఇస్తున్న విషయం ప్రజలకు చేరువవ్వాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించింది. ఈ రాయితీలపై వాహన షోరూమ్‌ల వద్ద ఆయా సంస్థలు బోర్డులు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు రవాణా శాఖ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించిన ఆయన కీలక సూచనలు చేశారు. అలాగే, 'మహాలక్ష్మీ' పథకం అమలుతో ఆర్టీసీ లాభాల బాట పట్టిందని టీజీఆర్టీసీ అధికారులతో నిర్వహించిన మరో సమీక్షలో మంత్రి పేర్కొన్నారు.

కౌషిక్ రెడ్డికి పోలీసులు నోటీస్
బీఆర్ఎస్‌కు బిగ్ షాక్..

తెలంగాణ బ్యూరోప్రతినిధిః హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఆదివారం పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9వ తేదీన దళితబంధు లబ్ధిదారులతో హుజూరాబాద్‌లో అనుమతి లేకుండా ధర్నా చేశారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. కౌశిక్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేశారు. సెక్షన్ 35(3) యాక్ట్ కింద హుజూరాబాద్‌లో కేసు నమోదు చేసినట్లు నోటీసులో పోలీసులు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో దళితబంధు రెండో విడత నిధులు విడుదల చేయాలని దళితులు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారి తీసింది. దళిత బంధు రెండో విడత డబ్బులు రాని వారు తమ ఇంటికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే ఇంటికి పెద్దఎత్తున తరలివచ్చారు. హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద తాము చేపట్టిన ధర్నాలో పాల్గొనాలని లబ్ధిదారులు కౌశిక్‌రెడ్డిని కోరారు. దీంతో అందరూ కలిసి ర్యాలీగా చౌరస్తాకు చేరుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు దిగారు.

అరెకపూడి గాంధీతో వివాదం.. అలాగే... గతంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో సవాళ్లు, ప్రతిసవాళ్లకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు ఝలక్ ఇచ్చారు. పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అడిషనల్ ఎస్పీ రవి చందన్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేవారు. 132, 351 (3) బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు నమోదు చేశారు. పోలీసులు ఎమ్మెల్యేను అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం జరిగింది. కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు యత్నించగా లబ్ధిదారులు అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎమ్మెల్యేను అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో కౌశిక్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఆయనను హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కౌశిక్‌రెడ్డిని విడుదల చేయాలని దళితబంధు లబ్ధిదారులు గంట పాటు రాస్తారోకో చేశారు. దీంతో కరీంనగర్-హనుమకొండ ప్రధాన రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. దళితబంధు రెండో విడత నిధులు లబ్ధిదారులకు ఇచ్చేదాకా పోరాటం చేస్తామని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. పార్టీ ఫిరాయింపుల అంశంపై ఇద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. గాంధీ ఇంటికెళ్లి బీఆర్ఎస్ జెండా ఎగరేస్తానని కౌశిక్ శపథం చేశారు. అయితే ఆయనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అయితే అనూహ్య రీతిలో పాడి కౌశిక్ రెడ్డి విల్లాకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తన అనుచరులను వెంటబెట్టుకొని వెళ్లడం రచ్చకు దారితీసింది. టమాటాలు, కోడిగుడ్లతో దాడి చేశారు. కిటికీలు, కుండీలు ధ్వంసం చేశారు. ప్రతిగా బీఆర్ఎస్ కార్యకర్తలు చెప్పులు విసిరారు. దీంతో దాదాపు గంటన్నరపాటు అక్కడ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. గాంధీని పోలీసులు అరెస్టు చేసి ఆ తర్వాత విడుదల చేశారు. ఆ తర్వాత సైబరాబాద్ కమిషనరేట్‌కు హరీశ్, కౌశిక్‌లను తరలించారు.

కాంగ్రెస్ అసత్య ప్రచారం
ప్రజలు విశ్వసించలేదు

- మహారాష్ట్రలో బీజేపీ గెలుపుపై డీకే అరుణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. అందుకే కాంగ్రెస్ కూటమిని తిప్పికొట్టారని బీజేపీ ఎంపీ రేవంత్ రెడ్డి చేసిన ప్రచారాన్ని ప్రజలు విశ్వసించలేదని వ్యాఖ్యానించారు, మహారాష్ట్రలో బీజేపీ కూటమి 'మహాయుతి' గెలుపుపై బీజేపీ నేత, ఎంపీ డీకే అరుణ స్పందించారు. మహారాష్ట్రలో సర్వేలు, అంచనాలు. తారుమారయ్యాయన్నారు. ఇప్పటికే అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేస్తున్న మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని, అందుకే వారి కూటమిని తిప్పికొట్టారన్నారు. మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రచారం చేశారని, కానీ ఆయన మాటలను అక్కడి ప్రజలు విశ్వసించలేదన్నారు. మహారాష్ట్ర బీజేపీకి అద్భుత విజయాన్ని ఇచ్చిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇక్కడ అభివృద్ధి గెలిచిందని, కాంగ్రెస్ ఓడిందన్నారు. కాంగ్రెస్ కూటమి బూటకపు వాగ్దానాలను తిరస్కరించి, అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజలు అభినందనీయులు అన్నారు.ప్రధాని మోదీ డబుల్ ఇంజిన్ సర్కార్‌పై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసాన్ని ఇది వెల్లడిస్తోందన్నారు. మహారాష్ట్ర నిర్మాణం పట్ల బీజేపీ నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. విజయాన్ని అందించిన ఈ చారిత్రక క్షణాలు అభివృద్ధి, సుపరిపాలన ఆకాంక్షించిన ప్రజలందరివీ అన్నారు.

మహాధర్నాకు పోలీసులు సహకరించాలి

- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ వినతి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నీతులు చెప్పే పాలకులు నీతిమాలిన విధంగా మహబూబాబాద్‌లో మహాధర్నాకు అనుమతిని ఇవ్వలేదని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. తమ ఉద్దేశం సరైనదే అని గుర్తించి హైకోర్టు అనుమతినిచ్చిందని తెలిపారు. గిరిజన, దళిత, పేద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వ దమనకాండకు నిరసనగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన మహా ధర్నా స్థలాన్ని మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యా నాయక్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. . హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు అని అన్నారు. బీఆర్ఎస్ తలపెట్టిన ఈ మహాధర్నాకు పోలీసులు, అధికార యంత్రాంగం సహకరించాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు. బీఆర్ఎస్ హయాంలో పార్టీలకు అతీతంగా అనుమతులు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని గౌరవించామని పేర్కొన్నారు. లగచర్ల ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. రేపటి మహబూబాబాద్ మహా ధర్నాను అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ యత్నిస్తుందని ఆరోపించారు. మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుంటుందని మండిపడ్డారు. సోషల్ మీడియాలో వాస్తవాలను వెల్లడిస్తే తమపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాలను అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. రేపటి మహబూబాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ.. లగచర్లలో గిరిజనుల మీద దాడులపై నిరసనలు తెలుపుతామని తెలిపారు. రేపటి మహా ధర్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చిందని అన్నారు. ఈ ధర్నాకు వ్యతిరేకంగా దాడులు చేస్తామని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు.సంఘ విద్రోహ శక్తుల పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా గిరిజనులు స్వచ్ఛందంగా ఈ మహాధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎమ్మెల్యే కన్నుమూత

- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి
- అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు
- ఆయన మృతిపై పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య(70) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ(ఆదివారం) ఉదయం తుది శ్వాస విడిచారు. ఇల్లందు మండలం హనుమంతుల పాడు గ్రామానికి చెందిన అబ్బయ్య సీపీఐ పార్టీలో సుదీర్ఘంగా పనిచేసి తొలుత సుదిమల్ల సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత అబ్బయ్య అంచలంచెలుగా ఎదిగి బూర్గంపాడు, ఇల్లందు నుంచి సీపీఐ తరుపున పోటీ చేసి రెండుమార్లు గెలుపొందారు. ఆ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటు చేసుకోవడంతో తెలుగుదేశం పార్టీలో చేరి ఇల్లందు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2018లో టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగారు. 1983లో బూర్గంపాడు నియోజకవర్గం నుంచి, 1994, 2009లో ఇల్లందు నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన అబ్బయ్య మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్, గుమ్మడి నరసయ్య, సీపీఐ, సీపీఎం, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, వామపక్షాల నాయకులు సంతాపం తెలిపారు. అబ్బయ్య మృతితో కుటుంబ సభ్యులు, అనుచరులు శోకసంద్రంలో మునిగిపోయారు.

నేడు రవీంద్రభారతిలో
బీసీల సమర భేరీ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీల డిమాండ్ల పై నేడు రవీంద్రభారతిలో సమర భేరీని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం సచివాలయం మీడియా పాయింట్ వద్ద సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్, పి సుధాకర్ ముదిరాజ్, నందగోపాల్, ఉదయ్ నేత, రాందేవ్ మోడీ తదితర బీసీ నేతలతో కలిసి కృష్ణయ్య మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనగణలలో కులగన చేపట్టాలని అన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసి బీసీల సంక్షేమం కోసం పాటుపడాలి. ప్రైవేట్ రంగంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి. కేంద్రం అమలు చేస్తున్న 27% నుండి 50% కు బిసి రిజర్వేషన్లు పెంచాలి. మొత్తం 18 డిమాండ్ల పైన నేడు బీసీ రణభేరి మహాసభను నిర్వహిస్తున్నాం. ఈ సభకు అఖిలపక్షాన్ని పిలుస్తున్నాం... అన్ని పార్టీల నేతలు వస్తున్నారు. బీసీలకు 75 ఏళ్లుగా ఈ దేశంలో అన్యాయం జరుగుతుంది. బీసీల డిమాండ్లు పరిష్కరించేంతవరకు ఈ రణభేరి గ్రామ గ్రామాన కొనసాగుతూనే ఉంటది. బీసీ ఉద్యమాలలో పాల్గొని నాయకత్వాన్ని పెంపొందించుకొని ప్రజా ప్రతినిధులుగా ఎదగాలి. దేశంలో పెద్దపెద్ద కంపెనీలకు 16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారు. బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగే వరకు దేశ వ్యాప్తం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కృష్ణయ్య హెచ్చరించారు.

మహా' ఓటమి తర్వాతైనా మారండి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాతైనా కాంగ్రెస్ పార్టీ మారాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలోని లగచర్లకు నేతలెవరూ వెళ్లకుండా అడ్డుకొంటున్నారని, తెలంగాణలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు. లగచర్లలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం అబద్ధాలు చెబుతున్నారు. ఫార్మా సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు జులై 19న గెజిట్ విడుదల చేశారు. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో పారిశ్రామిక కారిడార్ అని మాట మార్చారు. నిజాన్ని నిర్భయంగా అంగీకరించి పాత గెజిట్‌ను ఉపసంహరించుకోండి" అని సూచించారు. "పారిశ్రామిక కారిడార్ పేరుతో కొత్త గెజిట్ విడుదల చేస్తేనే ప్రజలు నమ్ముతారు. సీఎం రేవంత్ లగచర్లకు వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడాలి. అంతే తప్ప పోలీసులను ఉపయోగించి అక్రమ కేసులు పెడితే కుదరదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో గోబెల్స్ ప్రచారం చేశారు. ఇప్పుడేమో కాళేశ్వరం నుంచి 20 టీఎంసీల మంచినీటిని హైదరాబాద్‌కు తీసుకెళ్తామని చెప్పి టెండరక్లు పిలవాలంటున్నారు. కాళేశ్వరం కూలిపోతే.. మరి 20 టీఎంసీలు ఎలా తీసుకెళ్తామంటున్నారు?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

కేసు నమోదు చేయాలంటే కోరిక తీర్చాలి

- దారుణం.. న్యాయం కోసం వెళ్తే మహిళపై లైంగిక వేధింపులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేనే కంచెను వేసిన సందర్భంగా ఈ పోలీసు అధికారి తీరు కనిపిస్తోంది. హైదరాబాద్ హయత్ నగర్‌కు చెందిన ఓ మహిళ భర్త వేధింపులు తట్టుకోలేక స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు 40 రోజుల కిందట వెళ్లింది. తన ఫోడు మ్నెత్తం ఎస్సై ఎదుట వెల్లబోసుకుంది. బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు గాడి తప్పుతున్నారు. చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన పోలీసులే వాటిని తుంగలో తొక్కుతున్నారు. న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఓ మహిళకు దారుణ పరిస్థితి ఎదురైంది. సమస్య పరిష్కరించాలని ఎస్సై వద్దకు వెళ్లడం ఆమెకు కొత్త చిక్కులు తెచ్చిపెట్టింది. స్టేషన్ మెట్లు ఎక్కడమే ఆమె చేసిన పాపంగా మారిపోయింది. న్యాయం కోసం వెళ్తే చివరికి అన్యాయానికి గురైంది. ఎస్సై వేధింపులు తాళలేక సదరు మహిళ ఉన్నాతా

ప్రపంచమంతా ప్రశాంతమైతే

ప్రపంచమంతా ప్రశాంతమైతే
కుటిల దేశాలకు వణుకు పుడుతుంది
కుంపటిలో మంట లారితే
వాటి కంటిపై కునుకు పోతుంది
నిప్పుపై నివురు గప్పితే
తమ పెద్దరికం దారి తప్పుతుంది
అప్పుడే
అతివాదమో, మతవాదమో
ముసుగు తగిలిస్తుంది
ఇంకో అగ్గిపుల్ల రగిలిస్తుంది
విచక్షణ బుగ్గి చేసి,
రాక్షస బుద్ధి నెగదోస్తుంది
సామ్రాజ్య దాహం విషపు నవ్వుతో
ఆజ్యం పోస్తుంది
ఆహుతినొందిన పూలతోట
తీరని యుద్ధ పిపాస కు దారులు వేస్తుంది
దహనమౌతూ దహిస్తుంది
నిస్సహాయంగా..

– డా. డి.వి.జి.శంకర రావు , మాజీ ఎంపీ,

మెట్రో స్టేషన్

అలసిన నా కన్నుల ఆశలు
ఏవో వెతుకుతుండగా..
వైట్ డ్రెస్సులో అమీర్ పేట
మెట్రో స్టేషన్ లో మెరుపులా
"తార"సపడ్డావు నువ్వు..!
నా మైండ్ వండర్ వరల్డ్ లో
నీ సిత్రం ముద్రిస్తుండగా
ట్రైన్ మెల్లగా కదిలింది..!

ఇక నా చూపుల ట్రైలర్
నీ ముఖం పై ప్రదర్శిస్తుంటే
నీచూపుల వర్షపు సుడిగుండంలో
నా మది లోలకమై నీవెంటే
డోలనాలు చేస్తుంది.
నీ చిరునవ్వుల భూకంపంలో
నా మౌనవురాతల తడి
శృతిదండంలా కంపిస్తుంది.

Ear buds ఇలా అందంగా
ఆఫ్ లైన్ లో మొదటిసారి
కనిపించాయి నాకు..!
అది ఆన్ లైన్ లోని నీ చెవుల
కలువల పరిమళమెమో..!!
నిన్ను చూస్తూ నేను దిగాల్సిన
స్టేషన్ నాకు చెప్పకుండా వెళ్లిపోయింది.

చివరి స్టేషన్లో డోర్ తెరుచుకున్నాక
నీ అడుగుల అమృత ఘడియలు
నా జీవన గమన తలుపులు
దాటి వెళ్తున్నాయి..!
నా గుండె రాకెట్ సవ్వడి
నీముంగురుల మువ్వల సందడిలా
నా శ్వాస తలపుల అలికిడి
నీవలపుల నాట్యంలా
ఇదేదో నేనెప్పుడూ చూడని
నవప్రపంచంలో నన్నోదిలేసి
జనం మధ్యలో అ"మాయ"కంగా
నువ్వు అదృశ్యమయ్యావు..!

ప్రతిరోజూ నా దినచర్య
నీ చిరునామాకు అన్వేషణే అయ్యింది.
మళ్ళీ నువ్వు కనిపిస్తావని
నా హృదయపు గది నీజ్ఞాపకాల
బోణాన్ని సంపూర్ణ కోణంలో
మోస్తూనే వుంది..!!
ఇదెంతకాలమో..
నడిచే ఆ కాలపు గాలిపటమె చెప్పాలి..!
దాని వెంట అలుపెరగని
పాదయాత్ర చేస్తున్న నా కలమే
మన కలయికకు సాక్ష్యమవ్వాలి..!

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

ప్రకృతి



మన నేస్తం సమస్తం ప్రకృతి
జీవనాడికి జీవంపోసేది ప్రకృతి
ప్రకృతితోనే మనం.. ప్రకృతిలోనే మనం...
ప్రకృతి మాత..మన ప్రాణ దాత
తన చల్లని చూపే..మన పచ్చని బ్రతుకు
తొమ్మిది నెలలు మోసే కన్న తల్లి కన్నా
నూరేళ్ళ బంధమై కాచే ప్రకృతి మాత మిన్నా
తన క్షేమమే..మన క్షేమమై
తన రక్షణే..మన లక్ష్యమై
సాగుదాం!.. ముందుకు సాగుదాం....
పరిసరాల శుభ్రత మన బాధ్యతై
పచ్చదనం సంరక్షణ మన బంధమై
నింగి నేల గాలి నీరు..
నిన్ను నన్ను కాపాడేలా..
నీవంతుగా నువ్వు నాటు ఒక చెట్టు
అది నిన్ను కాపాడుతుంది ఒట్టు...
వర్షపు నీటిని నిల్వ చేసి వాడుకుందాం
జలం ఉంటేనే మనం..
జలం కోసం కావాలి వనం
అదే మనం తీర్చుకునే పుడమి తల్లి రుణం ...
చెట్లు నరకడం ఆపేద్దాం
కరెంటు పొదుపుగా వాడుతూ
ఇంధన వాడకం తగ్గిస్తూ ..
సాగుదాం ముందుకు సాగుదాం..
ప్లాస్టికుల వాడకం వదిలేద్దాం
కాలుష్యాన్ని అరికడుతూ
పర్యావరణాన్ని పరిరక్షిస్తూ
సాగుదాం.. ముందుకు సాగుదాం
దేశం నాకేమీ ఇస్తుందా అని ఆశపడకు
దేశానికి నేనేమీ చేయాలా అని ఆలోచించు
భావితరాలను రక్షించే భాధ్యత మన అందరిదీ
నేడు ప్రకృతిని మనం కాపాడితేనే
భవిష్యత్తు బంగారమవుతుంది
ప్రతి మనిషి బాధ్యతతో చేయి చేయి కలిపి
శుభ్రమైన స్వచ్ఛమైన స్థిరమైన
పర్యావరణం కోసం కృషి చేద్దాం
మన కృషి ఈ ధరణికి రక్ష అని
చాటి చెబుదాం...

గిరిపట్ల
9985926292

మానస పద్మవ్యూహం!!

నీ మానస
పద్మవ్యూహంలోకి
నేరుగా చొరబడుటకు
పదివేలదారుల్లేవుగా ప్రేయసీ!
అడుగడుగునా
అతిరథ మహారథులెందరో
యుద్ధంలో అడ్డుపడుటకు
నేనా ఒంటరినే నెచ్చెలీ!
వలపు యుద్ధభూమికి
పరిచయంలేని పసివాడిని
నేర్పరులైన నేస్తులూలేరు
యుద్ధసన్నద్ధంజేయుటకు చెలీ!
వెన్నుచూపుటా నేర్వలేదు
దార్లు పదివేలుగానీ
కోటిపదారువేలదారులవనీజి
ఢీకొందునందరినీ నీకై ప్రియా!
మునుపు క్రీగంటజూచి
ఓ చిరునవ్వు విడిచిపోతివి
దొరుకునేమోనని దొంగగా
నిల్చినవ్విసచోటే తెగవెతికితి సఖీ!
విరహపు గ్రీష్మతాపంలోవేగి
తొలకరివర్షపు ప్రేమలేఖలకు
పరవశించి పరిమళముల
మెండుగా వెదజల్లు పుడమిలా!
నీ చిరుక్షణవీక్షణ భాగ్యమునకే
హృదిలో పులకల పదనిసలురేగేనని
చూపులభాషతోనే విన్నవించాలని
తొలిప్రాయపు ప్రేమికుల తపన!

– రవి కిషోర్ పెంట్రాల,
లాంగ్లీ, లండన్!

తెలుగు సాహితీవనం నిర్వహించిన దీపావళి కవితల పోటీ ఫలితాలు

తెలుగు సాహితీవనం నిర్వహించిన "శ్రీ శేషం విజయలక్ష్మి నరసింహాచార్యులు స్మారక దీపావళి కవితల పోటీ" ఫలితాలు.
బహుమతి ప్రదాత – వసుధదేవి తిరుమల
ముగ్గురు ఉత్తమ కవితా విజేతలు: మమతా కట్ల –కరీంనగర్, సృజన కుమార్ ముస్కూరి – కరీంనగర్, సత్యచాగంటి –కాకినాడ
వీరికి ఒక్కొక్కరికి రు 1,116 నగదు.
ప్రోత్సాహక బహుమతి విజేతలు: వసంత ఇంజాపురి–కరీంనగర్, సోమిశెట్టి వేణుగోపాల్ –కరీంనగర్, చంద్రశేఖర ప్రతాప్–కరీంనగర్
వీరికి ఒక్కొక్కరికి రు 516 నగదు.
విజేతలకు నగదు బహుమతి తో పాటు మెమెంటో తో సన్మానం ఉంటుంది. బహుమతి ప్రదానం 01.12.2024 తేదీన కరీంనగర్ లో జరుగు "వైజయంతి" పుస్తక ఆవిష్కరణ సభలో ఉంటుంది. విజేతలు తప్పనిసరిగా సభకు వచ్చి బహుమతిని అందుకోవలసి ఉంటుంది. పోటీ నిర్వహణ : తెలుగు సాహితీవనం టీమ్ సభ్యులు.

దేవహూతి-కర్దములకు కపిలుడుగా జన్మించిన విష్ణువు

వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నురీతి 'జ్వాలా' మతినై

స్వాయంభవ మనువు తన కుమార్తె దేవహూతిని కర్దముడికి ఇచ్చి వివాహం చేసి తన రాజ్యానికి వెళ్లిపోయిన తరువాత, దేవహూతి, పతిభక్తితో అనునిత్యం భర్తకు సేవచేయ సాగింది. ఆమె పతిభక్తికి, సేవకు మెచ్చి ఆమెకు అంతులేని భోగాలు కలుగుతాయనీ, ఆమెకు దివ్యదృష్టిని కూడా ఇస్తున్నాననీ కర్దముడు చెప్పాడామెకు. ఆ దివ్యదృష్టి వల్ల ఆమెకు సర్వం కనిపిస్తుందన్నాడు. అయితే, సంతానం కావాలనుకున్న ఆమె, గతంలో ఆయన అన్న మాటలను గుర్తు చేసింది. సంతానం కలిగేటంత వరకు శరీర సంగమం కలిగి ఉంటానని కర్దముడు చెప్పాడనీ, కాబట్టి తనను అను గ్రహించి రతిరహస్యాన్ని చెప్పే కామశాస్త్రాన్ని నేర్పమనీ కోరింది. అప్పుడాయన ఒక దివ్య విమానాన్ని సృష్టించాడు. దానిలో అందమైన గదులు, సన్నని వస్త్రాలు, పట్టు చీరెలు, పట్టె మంచాలు....ఇలా ఎన్నెన్నో సకల భోగ్యాలకు అనుకూలమైనవి ఉన్నాయి. సరోవర జలాలలో స్నానం చేసి విమానాన్ని ఎక్కమన్నాడు.

ఆమె స్నానికి సరోవరంలోకి దిగగానే, అందులోంచి వేలాది కన్యకామణులు ఆమె చెంతకు చేరి, నలుగుపెట్టి స్నానం చేయించారు. అలంకరించారు. కర్దముడు స్నానంచేసి కూచున్న దేవహూతిని చూసి మురిసిపోయాడు. ఇద్దరూ విమానం ఎక్కి మేరుపర్వత గుహ దగ్గరకు చేరి విహరించారు. ఆ తరువాత భూమండలమంతా వాయువేగంతో చుట్టారు. కర్దముడు భార్యకు ధరామండలం అంతా చూపించి, తిరిగి వాళ్ళుండే చోటుకు తీసుకువచ్చాడు. భార్య మనస్సు అర్థం చేసుకుని శృంగారంలో మునిగి తేలాడు ఆమెతో. అలా నూరు సంవత్సరాలు ఒక ముహూర్తంలాగా గడిపారు. అలా గడుపుతూ కర్దముడు ఒకనాడు, తొమ్మిది విధాలైన దేహాలను ధరించి, మృదువుగా తన వీర్యాన్ని తన భార్య గర్భంలో తొమ్మిది విధాలుగా నిలిపాడు. ఆ కారణంగా దేవహూతి తొమ్మిదిమంది కూతుళ్లను కన్నది. అనంతరం సన్యసించడానికి సిద్ధపడు తున్న భర్తను చూసి, కుమార్తెల

వివాహం జరిగినదాకా ఆగమనీ, కొడుకును కూడా ప్రసాదించి కటాక్షించమనీ వేడుకుంది దేవహూతి. కర్దముడికి శ్రీహరి తనకు చెప్పిన మాటలు జ్ఞాపకానికి వచ్చాయి. శ్రీహరి ఆమె గర్భంలో జన్మిస్తాడని, విచారించవద్దనీ, భగవంతుడిని ధ్యానించమనీ చెప్పాడు.

కర్దముడి మాటలకు సంతోషించిన దేవహూతి విష్ణుమూర్తిని ధ్యానిస్తూ కొన్ని సంవత్సరాలు గడిపింది. అప్పుడు హరి ఒకనాడు కర్దముడి తేజస్సు ధరించి, జమ్మిచెట్టు తొర్రలో నుండి వచ్చిన అగ్నిలాగా దేవహూతి గర్భంలో జన్మించాడు. ఆ సమయంలో దేవహూతికి తత్త్వ జ్ఞానాన్ని బోధించడం కోసం, గర్భస్త నారాయణుడిని దర్శించడం కోసం, బ్రహ్మ వచ్చాడు. కర్దముడి, దేవహూతి జన్మలు సాఫల్యమైనాయని అన్నాడు బ్రహ్మ. వారి కుమార్తెలను శ్రేష్ఠులైన మునులకు ఇచ్చి వివాహం చేయమన్నాడు. అప్పుడు అనేక రకాలైన ప్రజా సృష్టి జరుగుతుంది అని చెప్పాడు. దేవహూతి గర్భంలో ఉన్న శ్రీమన్నారాయణుడు వారికి తత్త్వబోధ చేస్తాడని కూడా చెప్పాడు. అతడు కపిలుడు అనే పేరుతో విరాజిల్లుతాడని అన్నాడు. ఇలా చెప్పి బ్రహ్మ వెళ్లిపోయాడు.

బ్రహ్మ ఆజ్ఞానుసారం కర్దముడు తన కుమార్తెలకు పెళ్లి చేశాడు. కళను మరీచికి, అనసూయను అత్రికి, శ్రద్ధను అంగిరసుడికి, హవిర్భువును పులస్త్యుడికి, గతిని పులహుడికి, క్రియను క్రతువుకు, ఖ్యాతిని భృగువుకు, అరుంధతిని వశిష్టుడికి, శాంతిని అధర్వుడికి ఇచ్చాడు.

కర్దముడు, భగవంతుడైన శ్రీహరి దేవహూతికి కపిలుడుగా జన్మించాడన్న విషయం గుర్తుకు తెచ్చుకుని ఆయన్ను స్తుతించాడు పలువిధాలుగా.

శ్రీ మహాభాగవత కథ-12

కర్దము డి మాటలు విన్న భగవంతుడైన కపిలుడు, తాను కేవలం ముని వేషం ధరించడం కోసం పుట్టలేదనీ, మహాత్ములైన మునులకు భగవత్సంబంధమైన తత్త్వజ్ఞానాన్ని బోధించడం కొరకు మాత్రమే ఈ దేహాన్ని ధరించానని అన్నాడు. మోహాన్ని విడిచి, మోక్షం కోసం యోగామార్గాన్ని అనుసరించమని కర్దముడికి చెప్పాడు కపిలుడు. భగవంతుడు చెప్పినట్లే ఆయన చేసి, భక్తియోగంలో భాగవతులు పొందే స్థానాన్ని పొందాడు.

కర్దముడు అరణ్యాలకు పోయిన తరువాత దేవహూతి కపిల మహర్షిని చూసి తనకు మోహాంధకారం నుండి బయటపడే ఉపాయం చెప్పమని అడిగింది. తల్లి వాక్యాలను విన్న కపిలుడు సమాధానంగా దేవహూతికి తత్త్వజ్ఞానం, భక్తియోగం తెలియ చేశాడు

(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,
రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)

ప్రజల రెక్కలు విరిసి..!

అదేంటో..
రికార్డులు పట్టుకొని
అక్కడ కొలతలు వేసేస్తున్నారు
జిరాయితీ ఎంత..
ప్రభుత్వ భూమి ఎంత
చెరువులు ఎన్ని
స్మశానాలు ఎన్ని
ఎంత కావాలి
ఇంకెంత సేకరించాలి
అక్కడ మనుషుల లెక్కలు
ఎవరికీ పట్టినట్టు లేదు!
అసలు లెక్కల్లో
ఉన్నారో లేదో తెలియదు
గ్రామాలు ఎన్ని
వ్యవసాయం ఎంత
జీవులు ఎన్ని
జీవ వనరులు ఎన్ని
ఇవేవి లెక్కలోకి
వచ్చినట్టు లేవు
లెక్కలన్నీ...
ప్రజల రెక్కలు విరిసి
విమానాల రెక్కలు వాల్చేందుకే!

వినోద్ కుత్తుం
9634314502

తెలంగాణా సారస్వత పరిషత్ "భాషా సాహిత్య వైభవం"

ఆనాటి నిజాం రాజు పాలన కాలంలో తెలుగు భాష సంస్కృతి సంప్రదాయాలు క్షీణిస్తున్నటువంటి సమయంలో వాటి పరిరక్షణ కోసం పుట్టినదే "ఆంధ్ర సారస్వత పరిషత్తు". ప్రస్తుతం తెలంగాణ సారస్వత పరిషత్తుగా దాదాపు 80 సంవత్సరాలుగా తన నిరంతర కృషిని కొనసాగిస్తున్నది. తెలుగు పరీక్షల నిర్వహణ ,పుస్తకాల ప్రచురణ కళాశాల నిర్వహించడం తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన కవులను కళాకారులను పురస్కారాలతో సన్మానం పరిషత్తు కొనసాగిస్తూ ఉన్నది.నేటి కాలంలో అందుబాటులోకి వచ్చిన శాస్త్ర సాంకేతిక పరికరాలు నేటితరం పిల్లలకు మన భాష యాస సంస్కృతి సంప్రదాయాలు దూరమవుతున్నాయి. రచనాభివృద్ధిని అంతేకాకుండా వారిలో నైతిక విలువలను అభివృద్ధి చేసి ఆదర్శపరులుగా తీర్చిదిద్దడం ఇప్పుడు పరిషత్ ముందున్న తక్షణ కర్తవ్యం. అందుకే రకరకాలైన కార్యక్రమాలను తెలంగాణ సారస్వత పరిషత్తు కృషి చేస్తున్నది.

"నేటి బాలలు రేపటి పౌరులు" ఈ సమాచార సాంకేతిక పరిజ్ఞాన విస్ఫోటనం బాలలను ఏ దిశ వైపు తీసుకు వెళుతుందోనన్న ఆందోళన ఎక్కువ అయింది .వాళ్ళను మంచి మార్గంలో నడిపించడానికి బాల సాహిత్య సమ్మేళనం లాంటి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది సారస్వత పరిషత్. అందులో భాగంగానే వెలువడిన గ్రంథం "భాషా సాహిత్య వైభవం" .

ఈ పుస్తక రూపకల్పనలో దాదాపు 20 మంది సాహితీ వేత్తలు పాల్గొన్నారు. బాలలకు సరళ మనోహరంగా హృదయానికి హత్తుకునే విధంగా మనిషి మనిషిగా జీవించడానికి దారి చూపేది సుభాషితాలు. మనలో మార్పు రావడానికి మహోన్నతమైన మానవ జీవితం అదృష్టంగా ఉండడానికి నైతిక విలువలు జీవన రీతులు ప్రవర్తన నియమాలు వంటివి సుభాషితాలలో పొందుపరిచారు పెద్దలు. ఆలాంటి సుభాషితాల నుండి బంధాలు బంధుత్వాలు వరకు ఇందులో చేర్చడం జరిగింది. విద్యార్థులకు తప్పనిసరిగా ఎంతో ఉపయోగకరమైన "చిన్న బాలశిక్ష" లాగా ఈ గ్రంథం పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఈ భాషా సాహిత్య వైభవంలో సుభాషితాలు, శతకనీతులు, చమత్కార పద్యాలు, చాటు పద్యాలు, వర్ణమాల, ఏకక్షర పదాలు, తెలుగు సాహిత్య ప్రక్రియలు ,అవగాహన విశేషాలు, అలంకారాలు, చందస్సు, వేదాలు ,ప్రసిద్ధ సూక్తులు, పండుగలు జాతరలు, పొడుపు కథలు బాలల కోసం చక్కటి విషయాలను నిష్ణాతులైన సాహితీవేత్తలు పొందుపరిచారు. గొప్ప ఆశయంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు కె.వి.రమణాచారి గారి ఆలోచనలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య కృషితో ఇలాంటి గ్రంథాలు మరెన్నో రావాలని కోరుకుందాం. ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థి చేతిలో ఉండాల్సిన పుస్తకం భాషా సాహిత్య వైభవం .పుస్తక ముఖ చిత్రం తెలుగు కవులు కళాకారులు పిల్లలతో అందంగా తీర్చిదిద్దబడింది. పుస్తకం ధర 200 రూపాయలు.

పుస్తక ప్రతులకు: తెలంగాణ సారస్వత పరిషత్, హైదరాబాద్
పుస్తక సమీక్షలు: యాదవరం చంద్రకాంత్ గౌడ్, 9441762105

గోటీలాట-పసిమనసుల కథలు

బాల సాహిత్యం అతి పురాతనమైనది. పెద్దలు పాడే జోలపాటలు, పద్యాలు, కథలు సామెతలు వంటివన్నీ బాలలను విశేషంగా ప్రభావితం చేస్తూ వారిని సంస్కారవంతులుగా తీర్చిదిద్దడానికి ఉపయోగపడుతున్నాయి. బాల సాహిత్యంలో విశిష్ట సేవలు అందిస్తున్న వారిలో ముఖ్యులు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 'కీర్తి పురస్కార గ్రహీత' శ్రీ గరిపెల్లి అశోక్ గారు. ఈయన ఇంటర్ చదివే రోజుల్లోనే "నాంది" పేరిట కవితా సంకలనాన్ని వెలువరిం చారు. కథలు, కవిత్వం రాయడమే కాకుండా, ఉపాధ్యాయుడిగా పిల్లలచేత అనేకచోట్ల వర్క్ షాప్లు నిర్వహించి, వాళ్ళను కవులుగా, రచయితలుగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయునిగా పదవీ విరమణానంతరం కూడా, పూర్తి కాలాన్ని బాల సాహిత్యానికి కేటాయిస్తున్నారు. వీరు పుట్టి పెరిగిన ఊరిలో సుబోధిని గ్రామ గ్రంథాలయం – భీముని మల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ప్రచురించబడిన కథా సంకలనం "గోటీలాట". సమాజాన్ని శుద్ధి చేసే శక్తి సాహిత్యానికి మాత్రమే ఉందని, ఊరిలోని ఉపాధ్యాయులందరూ కలిసి స్థాపించిన గ్రంథాలయమే " సుబోధిని" అంటారు ప్రముఖ రచయిత పెద్దింటి అశోక్ కుమార్ గారు. ఈ కథలు "చిన్నబడుల్లో జరి గిన వివిధ యథార్థ దృశ్యాలు. ఆత్మీయతకు, అనురాగానికి, బంధాలకు, అనుబంధాలకు, ఆవేశాలకు, ఆలోచనలకు ఆప్యాయతలకు చిహ్నాలు అంటారు" రచయిత. ఆణిముత్యాల్లాంటి పదకొండు కథలు పిల్లలను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఇవ్వడంలో ఉన్న గొప్పదనాన్ని తెలిపే ఉపాధ్యాయుడిని 'పిప్పరమెంట్లు' కథలో చూస్తాము. "బఠానీలు" కథలో.. తరగతి గదిలో పిల్లల చేష్టలు, శ్యామ్ సార్ నేర్పే క్రమశిక్షణ పిల్లలను చక్కటి ఆలోచన వైపు తీసుకెళ్తుంది. సమాజంలో వాస్తవికతకు అద్దం పట్టే కథ "బిస్కెట్లు". తినడానికి తిండి కూడా లేని రామ్ లాల్ లాంటి పిల్లలు, ప్రభుత్వం కల్పించే ఉచిత భోజనం, దుస్తులు, పుస్తకాలు వంటి సౌకర్యాల వల్ల చదువుకోగలుగుతున్నారు. ఈ కథలో తోటి విద్యార్థి పేదరికం, గుర్తించి తలో చేయి వేసి, సహాయం అందించాలన్న ఆలోచన అభినందించదగినది. ఈ కోవకే చెందిన మరో కథ " కూరా చారు". ఇందులో ఇంటి పరిస్థితిని అర్థం చేసుకున్న కూతురు మనకు కనబడుతుంది. "ఎండ్రికా యలు – చేపలు కథలో..

"పుస్తకాల్లో ఉన్నది చదువు కాదు. జీవితానుభవం కూడా గొప్ప చదువు, బతకడానికి, బతికించడానికి" అని ఉపాధ్యాయుడు విద్యార్థులని ప్రేమగా దగ్గరికి తీసుకుంటాడు. "పండ్ల బుట్టలు" కథ నిజాయితీ గల ఏడవ తరగతి చదివే సత్యం కథ.. హాస్య ధోరణిలో..ఆత్మీయత, అనురాగా నికి అద్దం పట్టే కథ "మక్క కంకులు". చిన్నప్పటి జ్ఞాపకాలను తట్టి లేపే కథ "గోటీలాట". పెద్దల మందలింపులు, ఆటలలో పోటీ తత్వం, సంబంధ బాంధ వ్యాలను గుర్తుచేస్తాయి. "ఎల్లిగడ్డలు" కథ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలన్న నీతిని తెలియచెబుతుంది. "జామకాయలు కథ" లో గ్రామంలోని కుల వృత్తుల నైపుణ్యాన్ని దృశ్యమానం చేశారు. అలాగే తల్లిదండ్రుల ఆశలు బలవంతంగా పిల్లలపై రుద్దకూడదనీ, వారికి స్వేచ్ఛనిస్తూ నచ్చిన రంగంలో ముందుకు సాగేలా, పెద్దలుఅండగా నిలవాలని అభిలషిస్తారు. తెలంగాణ సంస్కృ తిని, పల్లె జీవనశైలిని, ఆత్మీయతానురాగాలని తెలియజేసే కథ "చిప్పల పండ్లు".

ఈ పుస్తకం బాల్యంలోని మధురజ్ఞాపకాలను గుర్తుకు తెచ్చే 'నాస్టాలజీ' కథల పుస్తకం అని పాతూరి మహేందర్ రెడ్డి గారు ముందుమాటలో అన్నారు. ప్రతి ఇంట్లో, ప్రతి ప్రాథమిక ఉపాధ్యాయుని చేతిలో ఉండదగిన కర దీపిక ఈ పుస్తకం అని ప్రముఖ సాహితీవేత్త 'పైడిమర్రి గిరిజ' గారు అభిప్రాయపడ్డారు. పిల్లల ప్రపంచం అద్భుతమైనది. వారి ప్రపంచంలోకి వెళ్లి, వాళ్ళతో మమేకమై, వాళ్ళలా అనుభూతి చెంది కథలు రాయడం అందరికీ సాధ్యం కాదు. పిల్లల లాంటి పసి మనసున్న 'గరిపెల్లి అశోక్' గారి లాంటి వాళ్లకు తప్ప.

పుస్తకాల కొరకు సంప్రదించవలసిన చిరునామా: గరిపెల్లి సరోజన, 404, వి.ఎల్.ఆర్. రెసిడెన్సి, శ్రీనివాస నగర్ , సిద్దిపేట్ – 502103 , సెల్: 9849649101. ల

–లేదాళ్ళ జయ, 8790182908

ఇది ఓ జీవితం.. ఓ కవితా సముద్రం

శైలజామిత్ర 'జన్మించడమే కవిత్వం' పుస్తక సమీక్ష

'జన్మించడమే కవిత్వం' ఓ జీవితం. ఓ కవితా సముద్రం. దీన్ని సమీక్షించాలంటే భాష, భావం లోతులకు వెళ్లాలి. వెళతాం. ఒక్క మాటలో చెప్పాలంటే శైలజా మిత్ర భాషతో అడుకున్నారు. "నా జీవితం సాహిత్యంలో ఉందా? లేక సాహిత్యం నా జీవితంలో ఉందా?" అనే సందిగ్ధంలో పడతానన్నారు ఆమె. అయితే, రెండూ కలిపిన జీవితం ఆమెది.

'నా ప్రయాణం చందమామ కై' అనే కవితలో శైలజామిత్ర తన జీవిత,30 ఏళ్ల కవితా ప్రయాణాన్ని అంతా చొప్పించేశారు. భూమి అంటేనే బోరుకొట్టడం–శూన్య ముహూర్తం చూసి ఇల్లు మొదలుపెట్టడం–ఒంటిరిగానైనా సంతోషంగా నివసించడం– నిర్మలమైన నవ్వులు– నిర్బంధమే లేనితనం – గడిచిన బాల్యం – భావాల విహంగంమై గగన తలాన్ని చుట్టడం– ప్రతి అనుభూతి నేనే అవడం – అలసటలేని అరణ్యం – అంతిమపోరాటం – అక్షరమై నిలిచిపోవడం... ఇదంతా ఒకే కవితలో అల్లేశారు. ఒక జీవిత ప్రయాణ అనుభవాలన్నీ ఇందులో ఉన్నాయి. "కవిత్వం నాకు తెలిసినంతవరకు ఒక సజీవ ప్రక్రియ" అని ముందే చెప్పారు. అలాగే రాశారు. ఓ మనిషి, ముఖ్యంగా ఓ స్త్రీ జీవితమంతా శైలజామిత్ర కవిత్వంలో ఉంది.

"ఇప్పటికీ నా అణువణువులో అమ్మ లాలిపాట వినిపిస్తుంటే
నా బిడ్డకు డబ్బు కోసం ఈ అమ్మ పోరుబాట కనిపిస్తోంది" రెండు లైన్లలో నాటి తల్లికి, నేటి తల్లికి తేడా చాలా స్పష్టంగా చెప్పేశారు. ఇందులో ఓ గ్రంథం రాసేటంతని నిగూఢ అర్థం దాగుంది. ఇదే అసలైన సిసలకైన అద్భుతమైన అందరికీ అర్థమయ్యే కవిత్వం.



అమ్మానాన్న–ఉదయం–మధ్యాహ్నం–సాయంత్రం–రాత్రి– ఈ మధ్యలో వచ్చే స్వార్థం– అబద్ధం–ఆకలి–అన్యాయం–ప్రేమ–కోపం– ఒంటరితనం –కన్నీరు –ఆనందం –ఆత్మీయత–అనురాగం–ఆశలు–నవ్వులు –ఆశయాలు–చీకటి–వెలుగు..ఇదే మనజీవితం. అదే శైలజామిత్ర కవిత్వం. మరణం ఏ ఒక్కరి ఆస్తి కాదు. వాహ్! ఇందులో ఎంత భావం ఉందో!!

అంతస్తులను బట్టి అనుబంధాలు..ప్రేమేలేని వింత బంధాలు.. ఎంత కాదన్నా అల్లుకున్న బంధాలు.. ఎంత కొత్త యుద్ధమైనా ఫలితాలన్నీ పాతవే.. క్షణికావేశాల మధ్య గడ్డ కడుతున్న పాషాణ హృదయాలు.. కాలం గమనానుసారం సాగిపోవడం. ఎందరో వ్యక్తులు, మనస్తత్వాలతో నడవడం.. తెల్లవారితే వెళ్లిపోయే రాత్రి. 'పగ'లతో రగిలిపోయే పగలు.. ఇలా సాగుతుంది శైలజా మిత్ర కవిత్వం. కవిత్వంతోపాటు ఈ పుస్తకంలో 2004లో బెంగళూరు సాహిత్య అకాడమి వారు ఇచ్చిన ట్రావెల్ గ్రాంట్ ద్వారా శైలజా మిత్ర సాహితీ ప్రయాణ విశేషాలు ఓ బోనస్. గొప్ప గొప్ప తమిళ రచయితలు, కవులను, సాహితీవేత్తలను ఆమె స్వయంగా కలిశారు. వారి గురించి, వారి సాహిత్యం గురించి చాలా చాలా చక్కగా శైలజా మిత్ర తనదైన శైలిలో వివరించారు. ఆమె సాహితీ ప్రయాణం తప్పక తెలుసుకోవాలి. ఆమె తన ప్రయాణంలో ఓ పబ్లిషర్, ఓ నటుడు, ఓ ఉపాధ్యాయుడు, ఓ ఉపాధ్యాయురాలు, ఓ బ్యాంక్ ఆఫీసర్, ఓ ఐఏఎస్ ఆఫీసర్, ఓ పబ్లిషర్, ఓ విలేకరి, ఓ అనువాదకుడు, ఓ రాజకీయ నాయకురాలు, ఓ స్క్రీన్ ప్లే రైటర్, ఓ ఎలక్ట్రానికి మీడియా న్యూస్ ఎడిటర్, ఓ ఎలక్ట్రానికి మీడియా ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్, ఓ ఆస్పత్రి సూపరింటెండెంట్, ఓ తత్వవేత్త, ఓ ప్రభుత్వ ఉద్యోగి .....ని కలిశారు. వీరంతా తమిళ ప్రజల మనసు దోచుకుని ఎన్నో అవార్డులు అందుకున్న ప్రముఖ సాహితీవేత్తలే.

శైలజా మిత్ర ఒక్కొక్కరిని కలిసినప్పటి అనుభవాలు తప్పక తెలుసుకోవాలి. నడుస్తున్న చరిత్ర అది. ఆ విధంగా ఆమె తమిళ సాహితీవేత్తల హృదయాన్ని మన ముందు పెట్టారు.

కవిత్వం : జన్మించడమే కవిత్వం ,కవయిత్రి : శైలజా మిత్ర,,పేజీలు : 214, వెల : రూ.175, ప్రతులకు : 9705972222, ప్రముఖ పుస్తక కేంద్రాలు

– శిరందాసు నాగార్జున

పుస్తకాల తోటలో..16

డా:అమ్మిన@77298 83223

నేటి ఆధునిక బాలసాహిత్యానికి అవసరమైన, అచ్చమైన ఆధునిక బాలసాహిత్యం అందిస్తున్నర చయితల్లో ముందు వరుసలో నిలిచే రచయిత "ముక్కా మల జానకిరామ్", నల్లగొండ జిల్లా వాసి అయిన ఈ నవ యువ రచయిత వాసిలోనూ రాశి లోనూ ఉన్నత శ్రేణిలో నిలుస్తూ.. అత్యుత్తమ కథలు వ్రాస్తున్నారు.

కథ కథనమే కాక ప్రాంతాలు, పాత్రల పేర్లు, సైతం నేటితరం పిల్లలకు దగ్గరగా ఉండే విధంగా జాగ్రత్త పడటంతో పాటు కొన్ని కథల్లో కాల్పనికత జోడిస్తూ పిల్లలను అబ్బురపరిచిన.. అందులో కూడా సమకాలీనమైన చక్కని సందేశం నిండి ఉండటం జానకిరామ్ కథల్లోని ప్రత్యేకతగా చెప్పవచ్చును.

ఈ కోవకు చెందిన కథలతో తన ద్వితీయ కథా సంపుటిగా వెలువరించిన అద్వితీయ కథా సంపుటి "ఏడు రంగుల వాన" దీనిలో నక్షత్ర రాశుల సంఖ్యను పోలుస్తూ మొత్తం 27 కథలు పొందుపరిచారు, "సింహం ఓ.. బుజ్జి మేక" కథ మొదలు "జగన్నాథం మారిపోయాడు" కథ వరకూ సాగిన ఈ కథాజావళీలో అన్ని కథలు వేటికవే అద్భుతంగా, ఆహ్లాదంగా ఉన్నాయి.

"ఆపదలో ఉన్నవారికి ఆశ్రయం కల్పించి ఆదుకోవాలి తప్ప హాని తలుపెట్టకూడదు" అనే మంచి సందేశాన్ని సింహం ద్వారా మానవజాతికి అందించి

ఏఓఐ లో సింక్రోనస్ ప్రైమరీ డ్యూయల్ క్యాన్సర్ చికిత్స

ఏఓఐ లో సింక్రోనస్ ప్రైమరీ డ్యూయల్ క్యాన్సర్ చికిత్స

మంగళగిరి – మంగళగిరిలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఓఐ) రొమ్ము మరియు గర్భాశయం రెండింటినీ ప్రభావితం చేసే అరుదైన సింక్రోనస్ ప్రైమరీ డ్యూయల్ క్యాన్సర్ తో బాధపడుతున్న 61 ఏళ్ల శ్రీమతి వి వి ఎస్ కి విజయవంతంగా చికిత్స అందించింది. ఈ సంక్లిష్టమైన కేసుకు చికిత్స అందించటం కోసం డాక్టర్ ఎన్ సుబ్బా రావు, డాక్టర్ కళ్యాణ్ పోలవరపు, డాక్టర్ ఎస్ మణి కుమార్ నేతృత్వంలోని బృందం, అంతర్జాతీయ ట్యూమర్ బోర్డు తో సంప్రదింపులతో పాటు సమగ్రమైన మరియు బహుళ అంచెల చికిత్సా విధానం అనుసరించింది. "ఇలాంటి కేసులు బహుళ క్యాన్సర్‌లకు చికిత్స చేయడంలో ఉన్న ఇబ్బందులను వెల్లడిస్తాయి మరియు అధునాతన, పర్సనలైజ్డ్ ట్రీట్మెంట్ అందించడంలో మా అంకితభావాన్ని ప్రదర్శిస్తాయి" అని సిటీ ఎస్ఐ –దక్షిణాసియా సీఈఓ హరీష్ త్రివేది అన్నారు. "ఈ కేసు లో విజయవంతమైన చికిత్స, టార్గెటెడ్ థెరపీ యొక్క కీలక పాత్రను మరియు మల్టీడిసిప్లినరీ విధానాన్ని నొక్కి చెబుతుంది.

అత్యంత అనుభవజ్ఞులైన వైద్యులు మరియు అత్యాధునిక చికిత్స ఎంపికలను ఏఓఐ కలిగి ఉంది, మేము చాలా సవాలుగా ఉన్న కేసులను కూడా పరిష్కరించడానికి బాగా సిద్ధంగా ఉన్నామని నిర్ధారిస్తుంది. ఆవిష్కరణ మరియు సమగ్రమైన చికిత్స పట్ల మా నిబద్ధత సంక్లిష్ట క్యాన్సర్ నిర్ధారణలను ఎదుర్కొంటున్న రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన ఫలితాలను అందించడానికి, వారికి మెరుగైన జీవన నాణ్యతను సాధించడంలో సహాయపడుతుంది" అని అన్నారు.

త్వరగా కోలుకోవడానికి బాదంపప్పు

బాదంపప్పులను క్రమం తప్పకుండా తినడం వల్ల కండరాల పనితీరు మెరుగుపడటం మరియు నొప్పి , కండరాల దెబ్బతినడం తగ్గి వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుందని ఒక కొత్త అధ్యయనం కనుగొంది. ఈ కొత్త అధ్యయనం, వ్యాయామం తర్వాత కోలుకోవటాన్ని బాదం ఎలా ప్రభావితం చేస్తుందో, అన్వేషించే శాస్త్రీయ ఆధారాలను పెంచుతుంది. మునుపటి అధ్యయనాలు అలసట మరియు వ్యాయామ జీవక్రియ యొక్క భావాలపై బాదం యొక్క ప్రభావాన్ని పరిశోధించాయి మరియు నొప్పి మరియు కండరాల పనితీరుపై బాదం తినడం యొక్క ప్రభావాన్ని అన్వేషించాయి. ఈ కొత్త అధ్యయనం, కరెంట్ డెవలప్‌మెంట్స్ ఇన్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడింది మరియు ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా నిధులు సమకూర్చింది. పరిశోధకులు ట్రెడ్‌మిల్ రన్‌కు ముందు, తరువాత పరిశోధనలో పాలు పంచుకున్నవారి కండరాల నొప్పి, కండరాల పనితీరు (కండరాల సంకోచ పరీక్ష మరియు వర్టికల్ జంప్ ద్వారా అంచనా వేయబడింది) మరియు కండరాల నష్టం/వాపు (క్రియేటిన్ కినేస్, సి–రియాక్టివ్ ప్రోటీన్, మయోగ్లోబిన్ మరియు యాంటీఆక్సిడెంట్ సామర్థ్యం) కొలిచారు. శాన్ డియాగో స్టేట్ యూనివర్శిటీలో వ్యాయామం మరియు పోషకాహార శాస్త్రాల ప్రొఫెసర్ అయిన డాక్టర్ మార్క్ కెర్న్, %ూష్ణ, =ణ, జూరాణ % మాట్లాడుతూ "ఫిట్‌నెస్ రికవరీకి మద్దతు ఇవ్వడంలో బాదం పోషించే పాత్రపై మా అధ్యయనం మరింత పరిజ్ఞానం అందిస్తుంది. బాదంలో ప్రోటీన్, యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైటోన్యూట్రియెంట్‌లతో సహా వ్యాయామ పునరుద్ధరణకు తోడ్పడుతుందని మనకు తెలిసిన అనేక రకాల పోషకాలు ఉన్నాయి.." అని అన్నారు.

డిసెంబర్ 6 నుంచి గోవాలోని వాగేటర్‌లో ఇండియా బైక్ వీక్



ముంబయి : గల్ఫ్ సింట్రాక్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇండియా బైక్ వీక్ కు రంగం సిద్ధమైంది. 11వ సారి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఈవెంట్ లో సరికొత్త అనుభవాలు ప్రతీ ఒక్కరికి అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇందుకోసం ఒక్కరినీ స్వాగతిస్తున్నాము, ఇక్కడ "అందరూ ఒక్కటే." ఆహ్వానిస్తున్నాము. ఈ సీజన్‌లో, "నెక్స్ట్ చాప్టర్ " యొక్క ఫీచర్‌గా, మేము రెండు ఎఫ్ఎంఎస్‌సిఐ అనుబంధ రేసులతో గ్రాస్‌రూట్ రేసింగ్‌ను ప్రోత్సహించేందుకు సిద్ధమయ్యాము. ఐబిడబ్ల్యూ హిల్ క్లైంబ్ ను రీస్ మోటో అందిస్తే... ఫ్లాట్ ట్రాక్ రేస్ ను హార్లే–డేవిడ్‌సన్‌తో సంయుక్తంగా అందించారు. ఎఫ్ఎంఎస్‌సిఐ రేసింగ్ లైసెన్స్ తో సహా ఫ్లాట్ ట్రాక్‌కు రూ. 1,250 మరియు హిల్ క్లైంబ్ కోసం రూ. 1,000 గా నిర్ణయించారు. పోటీదారులందరూ రేసు కోసం ఈ మొత్తాన్ని కట్టి తమ పేర్లని నమోదు చేసుకోవాలి. అన్ని రేసుల నుండి మొత్తం ప్రైజ్ మనీని రూ. 12 లక్షలుగా నిర్ణయించారు. ఫ్లాట్ ట్రాక్ కోసం రిజిస్ట్రేషన్ ప్రస్తుతం లైవ్‌లో ఉందియ మొత్తం 81 రిజిస్ట్రేషన్‌లు పూర్తయిన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియ క్లోజ్ అవుతుంది.

డిసెంబర్‌లో 10 ఐపీఓలు

రూ. 20,000 కోట్ల సమీకరణ

భారత స్టాక్ మార్కెట్లలో ఐపీఓల సందడి కొనసాగుతోంది. వచ్చే నెలలోనూ సూపర్‌మార్ట్ చెయిన్ విశాల్ మెగా మార్ట్‌తో పాటు బ్లాక్‌స్టోన్‌కు చెందిన డైమండ్ గ్రేడింగ్ కంపెనీ ఇంటర్నేషనల్ జెమెలాజికల్ ఇన్‌స్టిట్యూట్ (ఇండియా) సహా 10 కంపెనీలు పబ్లిక్ ఆఫర్‌కు రానున్నాయి. ఈ కంపెనీలన్నీ కలిసి రూ. 20,000 కోట్ల వరకు నిధులను సమీకరిస్తాయని మర్చంట్ బ్యాంకర్లు తెలిపారు. మిగిలిన కంపెనీల్లో విద్యారంగంపై పనిచేసే ఎన్‌బీఎఫ్‌సీ అవాన్సె ఫైనాన్షియల్ సెర్వీసెస్, సాయి లైఫ్ సైన్సెస్, హాస్పిటల్ చెయిన్ పారాస్ హెల్త్‌కేర్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ డీఏఏ కేపిటల్ అడ్వైజర్స్ వంటివి ఉన్నాయి. గతవారం మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు, యూపీ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఐపీఓ కార్యకలాపాలు, నిధుల సేకరణ ప్రయత్నాలు మరింత పెరగవచ్చనే అంచనాలు ఉన్నాయని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ఈ ఏడాదంతా ఐపీఓలకు సానుకూలంగా ఉన్నప్పటికీ ద్వితీయార్థంలో కొన్ని కంపెనీలు ఇబ్బందులు పడ్డాయి. లిస్టింగ్ తర్వాత అధిక వాల్యుయేషన్ ప్రభావంతో బలహీనపడ్డాయని విశ్లేషకులు పేర్కొన్నారు. చివరి నెలలో ఎన్నికలు, ఈక్విటీ మార్కెట్లు పుంజుకోవడం, గ్రే మార్కెట్ మళ్లీ యాక్టివ్‌గా మారడం వంటి పరిణామాల మధ్య ఐపీఓలు రాణిస్తాయని వెల్లడించారు.

జపనీస్ బైక్ కొనుగోలుపై

రూ.1.14 లక్షల డిస్కౌంట్

జపనీస్ బైక్ తయారీ సంస్థ కవాసకి భారతీయ విఫణిలోని తన నింజా 'జెడ్ఎక్స్ 10ఆర్' బైక్ ధరను రూ. 1.14 లక్షలు తగ్గించింది. దీంతో ఈ బైక్ ధర 17.34 లక్షలకు చేరింది. కవాసకి నింజా జెడ్ఎక్స్–10ఆర్ 2025 ఎడిషన్ ప్రారంభ ధర సెప్టెంబర్‌లో రూ. 17.13 లక్షలు. మార్కెట్లో అడుగుపెట్టిన తరువాత.. ఈ బైక్ ధర కొద్దిసేపటికే రూ.18.50 లక్షలకు చేరింది. అయితే ప్రస్తుతం ఇయర్ ఎండ్ సమయంలో మంచి అమ్మకాలను పొందాలనే ఉద్దేశ్యంతో కంపెనీ ఈ భారీ డిస్కౌంట్స్ ప్రకటించినట్లు తెలుస్తోంది. నింజా జెడ్ఎక్స్–10ఆర్ బైక్ 998 సీసీ ఇన్‌లైన్ ఫోర్ సిలిండర్, లిక్విడ్ కూల్డ్ ఇంజన్ పొందుతుంది. ఇది 13200 %తీజూఎ% వద్ద 203 %ష్ణజూ% పవర్, 11400 ఆర్‌పిఎం వద్ద 114.9 ఎన్ఎం టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 6 స్పీడ్ గేర్‌బాక్స్.. బై–డైరెక్షనల్ క్విక్ షిఫ్టర్ వంటివి పొందుతుంది. బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన ఎఫ్‌టిఐ కన్సోల్, మల్టిపుల్ రైడింగ్ మోడ్‌లు, క్రూయిజ్ కంట్రోల్, లాంచ్ కంట్రోల్, ఇంజిన్ బ్రేక్ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్ వంటి అనేక లేటెస్ట్ ఫీచర్స్ కలిగిన కవాసకి నింజా జెడ్ఎక్స్–10ఆర్.. ఇప్పుడు రూ. 1.14 లక్షల తగ్గుదలతో లభిస్తోంది.

మహాకాయ రంగోలి ఆసియా వరల్డ్ రికార్డు

మధ్య ప్రదేశ్‌లోని నీమచ్‌లో జరిగిన 9 రోజుల భైరవ అష్టమి ఉత్సవం సందర్భంగా 84,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అద్భుతమైన రంగోలి తయారైంది. ఇది ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్లో ప్రవేశించి చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. ఈ అపూర్వమైన రంగోలి భారతదేశ సాంస్కృతిక సంపదను, ఆధ్యాత్మిక గురువులను, మరియు జాతీయ మహనీయులను అద్భుతంగా ప్రదర్శించింది. ఇది భక్తి మరియు కళల సమ్మిళిత రూపంగా నిలిచి, నీమచ్‌ను ప్రపంచ పటంలో స్థాపించింది. ఈ ఉత్సవ సమయంలో భైరవ దేవుడికి 2,024 రకాల స్వీట్లు భక్తి ప్రసాదంగా సమర్పించబడింది, ఇది మరో విశేష ప్రపంచ రికార్డుగా నిలిచింది. ఈ అసామాన్య విజయాలు భారతదేశం మరియు విదేశాలలో 50కి పైగా సంస్థల ద్వారా గుర్తించబడతాయి. ఈ ఉత్సవం తమిళనాడులోని కృష్ణగిరిలో ఉన్న పార్శ్వ పద్మావతి శక్తి పీఠ ధామం పీఠాధిపతి రాష్ట్రసంత్ డాక్టర్ వసంత్ విజయ్ మహారాజ్ గారి నాయకత్వంలో, అఖిల భారతీయ బటుక భైరవ భక్త మండలంతో కలిసి నిర్వహించబడింది. ఉత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, డాక్టర్ వసంత్ విజయ్ మహారాజ్ మాట్లాడుతూ "భైరవ అష్టమి సందర్భంగా నిర్వహించే కష్టం హరణ మహాయజ్ఞం మరియు కథా సాధనకు విశేష ప్రాముఖ్యత ఉంది. ఈ భైరవ అష్టమి ఉత్సవం, దేశాన్ని భవిష్యత్తులో సంభవించే ఆర్థిక సంక్షోభాలు మరియు మహమ్మారుల నుండి రక్షించేందుకు భైరవ దేవుని ప్రార్థించడానికి దోహదపడుతుంది. అన్నారు . ఉత్సవం యొక్క ప్రతి రోజూ 8 యా కుండాలలో యజ్ఞాలు నిర్వహించబడ్డాయి, వీటిని కాశీ నుండి వచ్చిన 46 మంది పండితులు తొమ్మిది రోజుల పాటు నిరంతరం ఆచరించారు. ఈ ప్రాముఖ్యమైన ఉత్సవంలో మధ్య ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి జగదీష్ దేవడా, పార్లమెంట్ సభ్యులు సి.పి. జోషి, సుధీర్ గుప్తా, రాజ్యసభ సభ్యుడు బంసీలాల్ గుర్జర్, శాసనసభ సభ్యుడు ఓం ప్రకాశ్ సక్లేచా, మరియు ఇతర ముఖ్య వ్యక్తులు పాల్గొన్నారు.

అణుశక్తిపై అపోహలను తొలగించేలా 'అటామ్ ఆన్ వీల్స్'

భారత ప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఆధ్వర్యంలోని న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అణుశక్తి యొక్క ప్రయోజనాలు మరియు సామాజిక ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి, అలాగే తెలియజేయడానికి భారతదేశం అంతటా ప్రచార శ్రేణిని ప్రారంభించింది. భారతదేశంలో అణు విద్యుత్ ప్లాంట్ల సురక్షిత ఆపరేషన్ గురించి జనాలు. కొనసాగుతున్న ప్రజా చైతన్య ప్రచారాలను మరింత బలోపేతం చేయడానికి, "ఆటమ్ ఆన్ వీల్స్" క్రింద ఒక ప్రత్యేక ప్రదర్శన ప్రచారాన్ని శ్రీమతి ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. కృష్ణవేణి, ఆగష్టు సమక్షంలో ఎన్‌పిసిఐఎల్ కొవ్వాడ ప్రాజెక్ట్ యొక్క రవి కుమార్ బల్లా మరియు . అమృతేష్ శ్రీవాస్తవ, డిప్యూటీ జనరల్ మేనేజర్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్, ఎన్‌పిసిఐఎల్ ముంబై పాల్గొన్నారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలోఎన్‌పిసిఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అమృతేష్ శ్రీవాస్తవ 1200 మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు మరియు రేడియేషన్, న్యూక్లియర్ వేస్ట్ మేనేజ్‌మెంట్, డిఫెన్స్–ఇన్–డెప్త్ మొదలైన అణుశక్తికి సంబంధించిన వివిధ అంశాల గురించి వారికి అవగాహన కల్పించారు. అంతేకాకుండా విద్యుదుత్పత్తి ప్రక్రియ గురించి విద్యార్థులకు చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి. శ్రీకాకుళం మరియు సమీప గ్రామాల ప్రజలలో అణుశక్తిపై అవగాహన పెంచేందుకు ఎన్‌పిసిఐఎల్ చేస్తున్న కృషిని ఎన్.కృష్ణవేణి అభినందించారు.ఈ మొబైల్ ఎగ్జిబిషన్ యొక్క లక్ష్యం రోజువారీ జీవితంలో న్యూక్లియర్ ఎనర్జీ యొక్క వివిధ సామాజిక అనువర్తనాల గురించి అవగాహన కల్పించడం మరియు దీనికి సంబంధించిన వివిధ భయాలను తొలగించడం. ఈ మొబైల్ ఎగ్జిబిషన్ బస్సు రాబోయే 3 నెలల్లో శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటు చేయనున్న కొవ్వాడ అటామిక్ పవర్ ప్రాజెక్ట్ పరిసర గ్రామాలలోని పంచాయతీ భవన్, పాఠశాలలు, ఆసుపత్రులు, కమ్యూనిటీ సెంటర్లు, తహసీల్ భవన్ వంటి ముఖ్యమైన ప్రదేశాలను కవర్ చేస్తుంది మరియు వివిధ అంశాలను వివరిస్తుంది. ఈ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులు, మహిళలు, యువత, కార్మికులు, గ్రామపంచాయతీ సభ్యులతో పాటు స్థానికులు కూడా అణుశక్తికి సంబంధించిన వివిధ అంశాలను సరళంగా, స్పష్టంగా తెలుసుకోవచ్చు.

ఈ ప్రదర్శన రాబోయే 4 నెలల్లో దాదాపు 240 నుండి 250 గ్రామాలను సందర్శించి కవర్ చేస్తుంది మరియు బస్సులో రూపొందించిన వివిధ విద్యా/యానిమేటెడ్ సినిమాలు, బ్యానర్లు మరియు పోస్టర్లు మొదలైన వాటి ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుంది, తద్వారా ప్రజలు అణుశక్తి సందేశాన్ని సులభంగా అర్థం చేసుకోవచ్చు. .

దుబాయ్‌లో డిసెంబర్ వేడుకలు

చల్లని వాతావరణం, ఔట్ డోర్ అనుభవాలు మరియు పండుగ వినోదం ఆఫర్‌తో, దుబాయ్‌ని సందర్శించడానికి సరైన సమయంగా డిసెంబర్ నిలుస్తుంది. సంవత్సరం చివరి నెలలో, యుఎఈ జాతీయ దినోత్సవం మరియు దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ నుండి ఎమిరేట్స్ దుబాయ్ 7లు మరియు నూతన సంవత్సర వేడుకల వరకు నగరం అంతటా అనేక ప్రధాన కార్యక్రమాలు జరుగుతాయి.

దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ (డిఎస్ఎఫ్) 30వ ఎడిషన్ 6 డిసెంబర్ 2024 నుండి 12 జనవరి 2025 వరకు జరుగుతుంది. ఈ ప్రతిష్టాత్మక వార్షిక కార్యక్రమం అద్భుతమైన షాపింగ్ అనుభవాలు మరియు డీల్‌లతో నిండి ఉంది . సందర్శకులకు జీవితాన్ని మార్చే బహుమతులను గెలుచుకునే అవకాశం సైతం వుంది. ఔట్ డోర్ అనుభవాలు ఎడారి సఫారీలు, నక్షత్రాల క్రింద రాత్రి గడపడం ఒక మరపురాని అనుభవం. హట్టాలో హైకింగ్ ట్రైల్స్, మౌంటెన్ బైకింగ్ మరియు మంచినీటి సరస్సులపై కయాకింగ్, క్యాంపింగ్ మరియు గ్లాంపింగ్ వంటివి ఉంటాయి. మీరు సంతోషకరమైన అనుభవాన్ని కోరుకుంటే, అట్లాంటిస్, ది పామ్ మరియు జుమేరాస్ వైల్డ్ వాడి వంటివి వున్నాయి. దుబాయ్ థీమ్ పార్కులు మరియు రిసార్ట్స్ మధ్యప్రాచ్యంలో అతిపెద్ద థీమ్ పార్క్ గమ్య స్థానంగా వుంది. నగరం అంతటా శీతాకాలపు మార్కెట్‌లు ఉన్నాయి, ఎక్స్‌పో సిటీ దుబాయ్‌లోని వింటర్ సిటీ (డిసెంబర్ 6–31), దుబాయ్ మీడియా సిటీ యాంఫిథియేటర్‌లోని వింటర్ డిస్ట్రిక్ట్ (డిసెంబర్ 14–22), సౌక్ మదీనాట్ జుమేరా క్రిస్మస్ మార్కెట్ (డిసెంబర్ 6 నుండి) మరియు హబ్బార్ ప్యాలెస్ దుబాయ్ యొక్క వింటర్ గార్డెన్ ప్రసిద్ధ ఆకర్షణలుగా నిలవనున్నాయి.

శ్రేయ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఉద్యోగులపై కేసు

కర్నూలు : శ్రేయ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కు చెందిన రూ.80 కోట్ల మోసంపై నాగి రెడ్డి, నలుగురు సహచరులపై ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో ముస్కాన్ గులిస్తాన్, బీరేంద్ర దుబే, ఏకే తివారి, బ్రజేశ్ కుమార్ ఉన్నారు. వీరు ప్రణాళికాబద్ధంగా ఆర్థిక కుంభకోణం జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. శ్రేయ గ్రూప్ చైర్మన్ హేమంత్ కుమార్ రాయ్ వ్యక్తిగత ఖాతా నుంచి మోసపూరితంగా విత్‌డ్రా చేసినట్లు వెలుగులోకి వచ్చింది. శ్రేయా గ్రూప్ ఆఫ్ కంపెనీ నుంచి రూ. 80 కోట్ల మోసం చేసి బ్లాక్ మెయిల్ చేసినందుకు నాగి రెడ్డి, అతని నలుగురు సహచరులపై ఎఫ్ఐఆర్ నమోదైంది. నిందితుల్లో ముస్కాన్ గులిస్తాన్, బీరేందర్ దూబే, ఏకే తివారీ, బ్రజేష్ కుమార్ ఉన్నారు. ఈ మొత్తాన్ని శ్రేయ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ హేమంత్ కుమార్ రాయ్ వ్యక్తిగత ఖాతా నుంచి మోసపూరితంగా తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితులు ఇంటి పునర్నిర్మాణం, ఇతర అవసరాలతో సహా తప్పుడు నెపంతో డబ్బు తీసుకున్నారు. చైర్మన్ తిరిగి చెల్లించమని కోరగా.. నిందితుడు నిరాకరించడమే కాకుండా పరువు తీస్తానని బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ కు పాల్పడ్డాడు. అదనంగా నిధులు ఇవ్వాలని డిమాండ్ కూడా చేశారు. లక్నోలోని హజ్రత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం.. నిందితులు కంపెనీ నిధులను తారుమారు చేయడం, సందేహాస్పద మార్గాల్లో డబ్బు బదిలీ చేయడం చివరికి దొంగిలించిన ఆస్తులతో పారిపోవడం ద్వారా రూ.80 కోట్లను ఎగ్గొట్టారు. నాగి రెడ్డి శ్రేయ గ్రూప్ సీనియర్ నాయకుడు పీ మహేశ్వర్‌పై తప్పుడు ఆరోపణలు చేశారు. కర్నూలులోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అర్ధరాత్రి మహేశ్వర్‌ను అక్రమంగా నిర్బంధించారు. ఈ చర్య కంపెనీ యాజమాన్యాన్ని భయపెట్టడానికి దొంగిలించిన డబ్బును తిరిగి పొందే ప్రయత్నాలకు ఆటంకం కలిగించడానికి చేసిన ప్రయత్నంగా తెలుస్తుంది. నాగి రెడ్డి, అతని సహచరులు చేసిన ఆరోపణలను శ్రేయ గ్రూప్ గట్టిగా తిప్పికొట్టింది. లక్నో పోలీసులు ఈ విషయంపై పూర్తి స్థాయి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులపై భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) ప్రకారం నేరపూరిత విశ్వాస ఉల్లంఘన, కుట్ర, ఆర్థిక మోసం ఉన్నాయి. నిందితులను పట్టుకునేందుకు, ఆధారాలు సేకరించేందుకు కర్నూలు పోలీసులతో సమన్వయం చేస్తున్నారు

గురుగ్రామ్‌లో హ్యుందాయ్ ట్రాఫిక్ ఇంజినీరింగ్ సెంటర్

గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సిఎస్ఆర్ విభాగం హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ , గురుగ్రామ్ యొక్క మొదటి ట్రాఫిక్ ఇంజనీరింగ్ సెంటర్ మరియు ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను హర్యానాలోని గురుగ్రామ్‌లోని డిసిపి కార్యాలయంలో ప్రారంభించింది. ఈ కేంద్రం అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉంది, ఇది ఒకే ప్రదేశం నుండి 1,100 కెమెరాలను పర్యవేక్షించగలదు, వేగవంతమైన చర్య మరియు మెరుగైన ప్రతిస్పందన సమయం కోసం క్రమబద్ధమైన నిర్వహణను నిర్ధారిస్తుంది. నగరంలో రహదారి భద్రతను పెంపొందించడానికి ఒక ముఖ్యమైన అడుగు, ట్రాఫిక్ ఇంజనీరింగ్ కేంద్రం 218 జంక్షన్‌లను పర్యవేక్షిస్తుంది, ట్రాఫిక్‌ను మెరుగ్గా నిర్వహించడంలో సహాయపడుతుంది, ప్రమాదాలు మరియు వాటి కారణాలను విశ్లేషించడం, లోపాలను గుర్తించడం మరియు మెరుగుదల కోసం సిఫార్సులను పంచుకోవడం. అదనంగా, ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ సెంటర్ ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి శిక్షణా స్థలంగా పనిచేస్తుంది, ఇక్కడ వారు నగరం అంతటా మెరుగైన మరియు సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ కోసం శిక్షణ పొందుతారు. ట్రాఫిక్ ఇంజనీరింగ్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా హెచ్ఎంఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ ఉన్సూ కిమ్ మాట్లాడుతూ, "హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్‌లో, మా 'ఈజీ రోడ్స్' చొరవ ద్వారా రహదారి భద్రతను మెరుగుపరచడానికి మేము కట్టుబడి ఉన్నాము. మొదటిది ప్రారంభించబడింది– హర్యానాలోని గురుగ్రామ్‌లోని ఎవర్ ట్రాఫిక్ ఇంజినీరింగ్ సెంటర్, ఈ ప్రయాణంలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా, ప్రమాదాలను తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. డ్రైవర్ ప్రవర్తనను మెరుగుపరచడం మరియు నగర పౌరుల కోసం సురక్షితమైన, మరింత సమర్థవంతమైన రవాణా పర్యావరణ వ్యవస్థను సృష్టించడం, మా సమిష్టి ప్రయత్నాల ద్వారా, ఈ ట్రాఫిక్ ఇంజినీరింగ్ కేంద్రం మన రోడ్లను తయారు చేసే ఒక నమూనా సౌకర్యంగా రూపొందుతుందని నేను విశ్వసిస్తున్నాను. అందరికీ సురక్షితమైనది."

బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ 2024

బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ , నెట్‌ఫ్లిక్స్ మద్దతుతో, తన బ్రేక్‌త్రూ ఇండియా 2024 కోహోర్ట్ కోసం ఎంపిక చేయబడిన చలనచిత్రం, టెలివిజన్ మరియు ఆటల పరిశ్రమల నుండి తొమ్మిది మంది వర్ధమాన ప్రతిభావంతులను ఆవిష్కరించింది. బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ దాని యుకె, యుఎస్ఏ మరియు భారతదేశం పాల్గొనేవారిని ఏకకాలంలో పరిచయం చేస్తోంది, ప్రపంచవ్యాప్తంగా 43 మంది ప్రతిభావంతులైన వ్యక్తులు ఎంపికయ్యారు. బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ బ్రేక్‌త్రూ ఇండియా కోసం తొమ్మిది పేర్లను జ్యూరీ చైర్ మరియు బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ బ్రేక్‌త్రూ అంబాసిడర్ గునీత్ మోంగా కపూర్ (నిర్మాత, వ్యవస్థాపకుడు సిఈఓ, సిఖ్యా ఎంటర్‌టైన్ మెంట్), మాన్వేంద్ర శుకుల్ (సిఈఓ, లక్ష్య)తో సహా సృజనాత్మక పరిశ్రమలోని ప్రముఖ నిపుణులతో కూడిన ప్రముఖ జ్యూరీ ఎంపిక చేసింది. , మోనికా షెర్గిల్ (వైస్ ప్రెసిడెంట్, కంటెంట్ – నెట్‌ఫ్లిక్స్ ఇండియా), పలోమి ఘోష్ (నటుడు మరియు భారత మాజీ పురోగతి), రాజీవ్ మీనన్ (చిత్ర నిర్మాత), రత్న పాఠక్ షా (నటుడు, థియేటర్ డైరెక్టర్), సంగీతా దత్తా (చిత్ర నిర్మాత), షోనాలి బోస్ (చిత్ర నిర్మాత) మరియు సుమిత్ ఘోష్ (చిత్ర నిర్మాత).తో కూడిన బృందం ఎంపిక చేసింది. 2024 కోసం బాఫ్టా బ్రేక్‌త్రూ ఇండియా పాల్గొనేవారి జాబితా:అభినవ్ చోభావతియా గేమ్ నిర్మాత – డౌన్ అండ్ అవుట్ క్రిస్టో టామీ ఎ దర్శకుడు – కర్రీ అండ్ సైనైడ్: ది జాలీ జోసెఫ్ కేస్ దీపా భాటియా ఎరచయిత/ దర్శక/ నిర్మాత – మొదటి చట్టం ధీమాన్ కర్మాకర్ ఎ సౌండ్ డిజైనర్/ ప్రొడక్షన్ సౌండ్ మిక్సర్ – అమర్ సింగ్ చమ్కిలా జయదీప్ సర్కార్ ఎ షోరన్నర్/ సిరీస్ డైరెక్టర్/ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్– రెయిన్‌బో రిష్ట మోనిషా త్యాగరాజన్ ఎసిరీస్ నిర్మాత – హంట్ ఫర్ వీరప్పన్ నీరజ్ కుమార్ ఎ నిర్మాత/ లీడ్ డెవలపర్ – ఆర్టిఫైస్ : వార్ టాక్టిక్స్ సింధు శ్రీనివాస మూర్తి రచయిత /దర్శకుడు/ ప్రదర్శకుడు – ఆచార్&కో వరుణ్ గ్రోవర్ ఎరచయిత/ దర్శకుడు – ఆల్ ఇండియా ర్యాంక్

సోనీలివ్‌లో ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్ రచయిత తుషార్ గాంధీ

తాజా చారిత్రాత్మక నాటకం, ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్, భారతదేశ స్వాతం

వాడీవేడిగా అఖిలపక్ష సమావేశం

- నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు
- అదానీ గ్రూప్‌పై అమెరికా మోపిన లంచం ఆరోపణలపై కాంగ్రెస్ గురి
- మణిపుర్‌లోని పరిస్థితులు తదితర విషయాలపై చర్చకు అవకాశం

డిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పార్లమెంట్ ఉభయ సభల్లోని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్‌లతో సమావేశం అయ్యారు. ఈ భేటీకి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం వాడీవేడిగా జరిగింది. అదానీ గ్రూప్‌పై అమెరికా మోపిన లంచం ఆరోపణలు, మణిపుర్‌లోని పరిస్థితులు తదితర విషయాలపై ఈ సమావేశాల్లో చర్చించాల్సిందిగా కాంగ్రెస్ పిలుపునిచ్చినట్లు ఆ పార్టీ నేత ప్రమోద్ తివారీ పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న కాలుష్యం, రైలు ప్రమాదాలు వంటి విషయాలపైనా చర్చిస్తామన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈ నెల 25 నుంచి మొదలై డిసెంబరు 20 వరకూ కొనసాగనున్నాయి. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 26న ఈ సమావేశాలు జరగవని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో పాత పార్లమెంటు భవనంలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై ఏర్పాటైన పార్లమెంటు సంయుక్త కమిటీ ఈ నెల 29న తన నివేదికను సమర్పించే అవకాశం ఉంది.



నేను కూడా ఎన్‌సీసీలో ఉన్నా

- యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాతత్వాన్ని పెంపొందాలి
- ఎన్‌సీసీలో తన అనుభవాలను పంచుకున్న ప్రధాని
- 116వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మోడీ వ్యాఖ్యలు

డిల్లీ: యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాతత్వాన్ని పెంపొందించడంలో ఎన్‌సీసీ ప్రముఖ పాత్ర వహిస్తుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆదివారం ప్రసారమైన 116వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సీసీ డే సందర్భంగా మాట్లాడిన ఆయన.. తాను క్యాడెట్‌గా ఉన్న సమయంలోని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. "ఈ రోజు ఎన్‌సీసీ దినోత్సవం. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజు. ఎన్‌సీసీ పేరు వినగానే మనందరికీ మన కాలేజీ, అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తుంటాయి. నేను కూడా ఎన్‌సీసీ క్యాడెట్‌నే. ఆ సమయంలో నేను పొందిన అనుభవం నాకెంతో అమూల్యమైంది. పూర్తి విశ్వాసంతో ఈ మాట మీకు చెబుతున్నాను. యువతలో క్రమశిక్షణ, సేవా గుణాన్ని, నాయకత్వ లక్షణాలను మరింత పెంపొందించడంలో దీని పాత్ర కీలకం" అని ప్రధాని వ్యాఖ్యానించారు. గయానాలో తన పర్యటన గురించి మోడీ ప్రస్తావించారు. "భారత్‌కు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న గయానాలో ఒక మినీ భారత్ ఉంది. కూలీ పనుల కోసం 180 ఏళ్ల క్రితం ఎంతోమంది భారతీయులను అక్కడికి తీసుకెళ్లారు. అయితే.. నేడు విద్య, రాజకీయాలు, సంస్కృతి, వ్యాపారం ఇలా ఎన్నో రంగాల్లో భారత మూలాలున్న వ్యక్తులు తమదైన ముద్ర వేస్తున్నారు. ఆయా రంగాల్లో నాయకత్వం వహిస్తున్నారు. గయానా అధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ అలీ కూడా భారత్ సంతతి వ్యక్తే. దేశ వారసత్వం పట్ల గర్వపడేలా చేస్తున్నారు" అని కొనియాడారు. "మరోవైపు, స్లోవేకియాలో కూడా భారత్ సంస్కృతి పరిరక్షణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన ఉపనిషత్తులు తొలిసారిగా వారి భాషలోకి అనువాదం జరిగాయి. ఈ ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా భారతీయ సంస్కృతి ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కోట్లాది మంది హృదయాల్లో మన దేశ సంస్కృతి సంప్రదాయాల పట్ల ఉన్న అభిమానం మనందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు. పిచ్చుకలు జీవవైవిధ్య నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయని, కాబట్టి పిచ్చుకల జనాభాను తిరిగి పెంచాల్సిన అవసరం చాలా ఉన్నదని ప్రధాని చెప్పారు. ఈ తరం పిల్లల్లో చాలా మందికి పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసిన అనుభవం లేదని, కేవలం ఫొటోల్లో, వీడియోల్లో వాటిని చూపించాల్సి వస్తోందని ప్రధాని మోదీ అన్నారు. అలాంటి పిల్లలు పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసే రోజు మళ్లీ రావాలని ఆకాంక్ష వెలిబుచ్చారు. కలిసికట్టుగా ప్రయత్నాలు చేస్తే అది అసాధ్యమేమీ కాదని అన్నారు. ఈ సందర్భంగా తమిళనాడు రాజధాని చెన్నైలోని కుడుగల్ ట్రస్ట్ పిచ్చుకల జనాభా పెంపు కోసం చేస్తున్న కృషి గురించి ప్రధాని తెలియజేశారు. కుడుగల్ ట్రస్ట్ వారు పిచ్చుకల జనాభా పెంచే ప్రయత్నంలో స్కూల్ పిల్లలను భాగస్వాములను చేస్తున్నారని ప్రధాని చెప్పారు. రోజువారి జీవితంలో పిచ్చుకల ప్రాముఖ్యాన్ని గురించి వారు స్కూల్ పిల్లలకు వివరిస్తున్నారు. పిల్లలు పిచ్చుక గూళ్లను నిర్మించేలా కుడుగల్ ట్రస్ట్ సిబ్బంది శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. చిన్నచిన్న చెక్క గూళ్లను ఎలా నిర్మించాలో చూసిస్తున్నారని చెప్పారు. పిచ్చుకలకు ఆవాసాలతోపాటు ఆహారాన్ని కూడా అందుబాటులో ఉంచేలా తర్ఫీదు నిస్తున్నారని ప్రధాని తెలిపారు.

ఫిలిప్పీన్స్ దేశాధ్యక్షుడిని హత్య చేయిస్తా

- ఓ హంతకుడిని సిద్ధంగా ఉంచానంటున్న ఉపాధ్యక్షురాలు
- దేశ స్పీకర్ మార్టిన్‌ను కూడా మట్టుబెట్టాలని ఆదేశాలు

న్యూయార్క్ : తన ప్రాణాలకు ముప్పు ఏర్పడితే.. దేశాధ్యక్షుడిని చంపేందుకు ఏర్పాట్లు చేసి పెట్టానని ఓ మహిళ బెదిరించారు. ఆమె ఎవరో కాదు.. ఆ దేశ ఉపాధ్యక్షురాలు. ఫిలిప్పీన్స్‌లో ఈ ఘటన చోటు చేసుకొంది. ఆ దేశ వైస్ ప్రెసిడెంట్ సారా డ్యూటెర్టో ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతుండగా.. ఓ ఆన్‌లైన్ కామెంటర్ ఆమెను జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాడు. ప్రత్యర్థి ప్రదేశంలో ఉన్నారు జాగ్రత్త అని పేర్కొన్నాడు. దీనికి ఆమె స్పందిస్తూ.. "నేను కూడా ఓ వ్యక్తిని మాట్లాడి సిద్ధంగా ఉంచాను. నేను ఎప్పుడు హత్యకు గురవుతానో.. అప్పుడే.. బీబీఎం (అధ్యక్షుడు మార్కోస్), ఆయన భార్య లీజా, దేశ స్పీకర్ మార్టిన్‌ను కూడా మట్టుబెట్టాలని ఆదేశించాను. ఇది జోక్ కాదు.. వారిని చంపేదాకా ఆగొద్దని చెప్పాను. దానికి అతడు ఓకే అన్నాడు" అని వ్యాఖ్యానించారు. తన ప్రాణాలకు ఎలాంటి ముప్పు ఉందో మాత్రం ఆమె వెల్లడించలేదు. ఈ బెదిరింపులతో ఫిలిప్పీన్స్ అధ్యక్షుడి సెక్యూరిటీ కమాండ్ అప్రమత్తమైపోయింది. మార్కోస్ భద్రతను మరింత కట్టు దిట్టం చేసింది. 'అధ్యక్షుడి సురక్షితను మరింత పెంచాం' అని పేర్కొంది. పోలీస్ చీఫ్ రోమెల్ ఫ్రాన్సిస్కో స్పందిస్తూ ఈ వ్యాఖ్యలపై తక్షణమే దర్యాప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మరోవైపు సాయంత్రం మరోసారి ఉపాధ్యక్షురాలు సారా స్పందిస్తూ.. ఎంత ఆలోచించినా.. దానిని పసిగట్టలేరని పేర్కొన్నారు. "నా చావుపై దర్యాప్తు మొదలైన తర్వాత అది జరుగుతుంది. వారి చావులపై దర్యాప్తు ఆ తర్వాత మొదలవుతుంది" అని మరోమారు హెచ్చరించారు. ఫిలిప్పీన్స్ స్పీకర్, అధ్యక్షుడు బంధువులు. ఇటీవల ఉపాధ్యక్ష కార్యాలయ బడ్జెట్‌కు స్పీకర్ కోత విధించారు. దీనిపై సారా తీవ్రంగా స్పందించారు. అక్టోబర్‌లో కూడా సారా ఇలానే స్పందించారు. అధ్యక్షుడి తల నరకాలని తాను ఊహించుకున్నట్లు పేర్కొన్నారు. ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటెర్టో కుమార్తె సారా. తన వద్ద డెత్ స్క్వాడ్‌లు ఉన్నాయని.. నేరగాళ్లను చంపేందుకు వాడినట్లు ఆమె తండ్రి ఇటీవల ఓ విచారణలో పేర్కొన్నారు.

నేడు మహారాష్ట్రలో సీఎం, మంత్రిమండలి ప్రమాణ స్వీకారం

ముంబయి : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే సారథ్యంలోని మహాయుతి కూటమికి ఓటరు పట్టం కట్టాడు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి. అందులోభాగంగా సోమవారం సీఎంతోపాటు మంత్రి మండలి ప్రమాణ స్వీకారం చేయనున్నారని.. సీఎం శిండే కేబినెట్‌లోని సీనియర్ మంత్రి దీపక్ కేశర్‌కర్ ఆదివారం ముంబయిలో వెల్లడించారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలుగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే దానిపై ఇంకా ఒక క్లారిటీ అయితే రాలేదని తెలిపారు. అలాగే మంత్రి వర్గంలో చోటు దక్కే వారు ఎవరనే విషయంలో సైతం స్పష్టత లేదన్నారు. కానీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాజీ సీఎం, ప్రస్తుతం డిప్యూటీ సీఎం, బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ పేరు ప్రముఖంగా వినిపిస్తుందని చెప్పారు. అయితే సీఎం అభ్యర్థి ఎంపిక విషయంలో .. మిత్రపక్షాలను సంప్రదిస్తారని దీపక్ వివరించారు. మరోవైపు ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో ఎలాంటి వివాదాలు ఉండవని దేవేంద్ర ఫడ్నవీస్ తెలిపారు. ఎన్నికల అనంతరం మూడు పార్టీల నేతలు కలిసి కూర్చొని సీఎం సీటుపై నిర్ణయం తీసుకోవాలని తొలి రోజు నుంచే నిర్ణయించుకున్నామని ఫడ్నవీస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. నవంబర్ 20వ తేదీన మహారాష్ట్ర అసెంబ్లీకి ఒక విడతలో పోలింగ్ జరిగింది. మొత్తం 288 అసెంబ్లీ స్థానాల్లో.. మహాయుతి కూటమి 235 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక కూటమిలోని భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీనే 132 అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంది. దీంతో మహారాష్ట్రంలో ఆ పార్టీ గెలుపు కోసం కీలకంగా వ్యవహరించిన దేవేంద్ర ఫడ్నవీస్.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారనే ఓ ప్రచారం అయితే వాడి వేడిగా సాగుతుంది. గతంలో ఆయన మహారాష్ట్ర సీఎంగా పని చేశారు. అలాగే ప్రస్తుతం ఆయన డిప్యూటీ సీఎంగా పని చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎన్సీపీ (అజిత్ పవార్), శివసేన (శిండే) పార్టీలకు చెందిన మహాయుతి కూటమికి.. కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్), శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) పార్టీలకు చెందిన మహా వికాస్ అఘాడీ మధ్య గట్టి పోరు జరిగింది. దీంతో ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎన్సీపీ (అజిత్ పవార్), శివసేన (శిండే) కూటమి ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో ఈ కూటమికి ఏక పక్షంగా విజయం దక్కింది. దాంతో సోమవారం మహాయుతి కూటమిలోని నేతలు ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని ప్రచారం సాగుతుంది. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీలోని భాగస్వామ్య పక్షాలు పట్టుమని 50 సీట్లను సైతం గెలుచుకో లేక పోయింది.

పాక్‌లో భారీ నిరసనలకు పిలుపు

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో భారీ నిరసనలకు తెహ్రీక్ -ఏ- ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ నేతలు పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని, ఆ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్‌ను జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన మద్దతుదారులు రాజధాని నగరంలో నిరసనలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఇస్లామాబాద్‌లో భద్రత దృష్ట్యా లాక్‌డౌన్ విధించారు. పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇమ్రాన్ మద్దతుదారులు భారీ నిరసనలకు సిద్ధమయ్యారు. ఇస్లామాబాద్‌లోని రెడ్ జోన్‌లో ఉన్న 'డీ చౌక్' ప్రాంత ప్రవేశద్వారం దగ్గర నిరసనలకు రావాలంటూ ఇమ్రాన్ సహాయకుడు, ఖైబర్ పఖ్తుంక్వా ముఖ్యమంత్రి అలీ అమీన్ ప్రజలకు పిలుపునిచ్చారు.

డిమాండ్లు నెరవేర్చేవరకు అక్కడే..

డిమాండ్లను నెరవేర్చేంత వరకు అక్కడే ఉండాలని ఖాన్ వీడియో సందేశంలో పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఇమ్రాన్ ఖాన్‌తో సహా పీటీఐ నేతలందరినీ విడుదల చేయడంతో పాటు.. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ ఆరోపిస్తూ ప్రభుత్వ నేతలంతా రాజీనామా చేయాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నారు. నిరసనల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. నిరసనకారులను అడ్డుకునేందుకు రాజధానికి వెళ్లే మార్గాలను బ్లాక్ చేశారు.

సమావేశాలపై నిషేధం..

అల్లర్ల జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో కీలక నగరాల్లో పోలీసు బలగాలు, పారామిలటరీ సిబ్బందిని మోహరించారు. మొబైల్ ఫోన్ సేవలను నిలిపివేశారు. నిబంధనల ప్రకారం ఏ విధమైన సమావేశాలు నిర్వహించడం, జనం గుమిగూడడంపై నిషేధం విధించారు. వాట్సాప్ మేనేజింగ్ సేవలను పరిమితం చేశారు. పోలీసులు ఓ ప్రకటనలో ఈ విషయాలను వెల్లడించారు. కాగా.. గతేడాది అల్ ఖాదిర్ ట్రస్టు కేసులో ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేయగానే.. ఆయన పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసనలకు దిగారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై దాడులకు దిగారు.ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే.

మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడెవరు?

- ఏ పార్టీకి దక్కని ప్రతిపక్ష హోదా
- పదవి కోసం కూడా పార్టీల మధ్య కుమ్ములాటలు
- ప్రతిపక్ష నాయకుడు లేని రాష్ట్రాల జాబితాలోకి మహారాష్ట్ర

ముంబైః మహారాష్ట్ర రాజకీయాలు గత అయిదు సంవత్సరాలుగా థ్రిల్లర్ సినిమాకు తలపించే విధంగా ఉన్నాయి. ఇప్పుడు ఎన్నికలు ముగిసినా కొన్ని తేలని ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. ఎన్నికల్లో ఆరు ప్రధాన పార్టీలు రెండు కూటములుగా తలపడ్డాయి. అయితే ఎన్నికల ఫలితాలు మాత్రం వార్ వన్ సైడే అన్నట్లు వెలువడ్డాయి. అధికార మహాయుతి పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించింది. ఈ కూటమిలో బిజేపీ, అజిత్ పవర్ ఎన్సీపీ, షిండ్ శివసేన ఉండగా.. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమిలో శరద్ పవార్ ఎన్సీపీ, ఉద్ధవ్ శివసేన, కాంగ్రెస్ ఉన్నాయి. అయితే ఎన్నికలు ముగిసిన ప్రతిపక్ష కూటమిలో ఏ పార్టీకి కూడా కనీసం 10 శాతం సీట్లు కూడా రాలేదు. దీంతో మూడు పార్టీలు కలిసి ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకుంటాయా? లేక ఆ పదవి కోసం కూడా పార్టీల మధ్య కుమ్ములాటలు ఉంటాయా? అనేది పెద్ద ప్రశ్నగా మారింది. మొత్తం 288 అసెంబ్లీ సీట్లలో అధికార కూటమికి 235 సీట్లు లభించాయి. ఇందులో బిజేపీ అత్యధికంగా 132 సీట్లు సాధించింది. దీంతో ముఖ్యమంత్రి పదవి బిజేపీ అభ్యర్థికే దక్కే అవకాశాలున్నాయి. మరోవైపు కొత్తగా కొలువుదీరిన అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 16 మంది ఎమ్మెల్యేలు ఉండగా, శరద్ పవార్ ఎన్సీపీకి 10 సీట్లు మాత్రమే ఉన్నాయి. ప్రతిపక్ష కూటమిలో అత్యధికంగా ఉద్ధవ్ బాల్ ఠాక్రే శివసేన పార్టీకి 20 సీట్లు లభించాయి. కానీ నిబంధనల ప్రకారం.. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా పొందడానికి ఒక పార్టీకి కనీసం 10 శాతం సీట్లు ఉండాలి. అయితే మొత్తం 288 అసెంబ్లీ సీట్లలో 29 సీట్లు ఒకే పార్టీ సాధించి ఉండాలి. ప్రతిపక్ష కూటమిలో ఏ పార్టీకి కూడా ఆ సంఖ్య దక్కలేదు. దీంతో 15వ మహారాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు లేకుండానే కొనసాగుతుంది. దేశంలో 16వ లోక్ సభ కూడా ప్రతిపక్ష నాయకుడు లేకుండా సాగింది. అయితే ప్రతిపక్ష కూటమిలోని అన్ని పార్టీల ఎమ్మెల్యేల సంఖ్య కలిపితే పది శాతం కంటే ఎక్కువగా ఉన్నా.. నిబంధనల ప్రకారం ఒకే పార్టీకి 10 శాతం సీట్లు తప్పకుండా లేకుంటే ప్రతిపక్ష హోదా దక్కదు. అందుకుగాను ఒకే పార్టీలోకి మిగతా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు మారాల్సి ఉంటుంది. ఇప్పటి రాజకీయాలలో అది కుదిరే పనికాదు. దేశంలోనే మహారాష్ట్ర ఒక్క రాష్ట్రమే కాదు.. ప్రతిపక్ష నాయకుడు లేని రాష్ట్రాల జాబితాలో ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, నాగాల్యాండ్, సిక్కిం లాంటి రాష్ట్రాలు ఉన్నాయి. ఈ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీలు భారీ మెజారిటీతో విజయాన్ని నమోదు చేశాయి. ఈ సంవ్సరం జరిగిన 18వ లోక్ సభ ఎన్నికల్లో బిజేపీ, ఎన్సీపీ, శివసేన కూటమి మహారాష్ట్రలో ఓడిపోయినా.. కేవలం అయిదు నెలల్లోనే అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించింది. బిజేపీకి అత్యధికంగా 132 సీట్లు, షిండే శివసేనకు 57 సీట్లు, అజిత్ పవార్ ఎన్సీపీకి 41 సీట్లు వచ్చాయని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఈ ఎన్నికలు మహారాష్ట్ర రాజకీయాలో కురువృద్ధుడు అయిన శరద్ పవార్ ఘోర పరాజయం చవిచూశారు. ఇనేళ్ల ఆయన రాజకీయ ప్రస్థానంలో ఆయన పార్టీ కేవలం 10 సీట్లు మాత్రమే సాధించడం అవమానకరంగా మారింది. అలాగే మహారాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక బాలాసాహెబ్ ఠాక్రేకు వారుసుడైన ఉద్ధవ్ ఠాక్రే కు కూడా కేవలం 20 దక్కాయి. వీరిద్దరి పార్టీలు రెండుగా చీలి పోవడం వల్లనే వీరి రాజకీయ దుస్థితికి కారణమని రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

మాంట్రియల్‌లో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా హింసాత్మక నిరసనలు

- మ్యూజిక్ షోలో ప్రధాని డ్యాన్సులు!

కెనడాః దేశంలో హింసాత్మకంగా నిరసనలు జరుగుతుంటే.. ప్రధాన మంత్రి మాత్రం మ్యూజిక్ కార్యక్రమంలో ఎంజాయ్ చేస్తూ డాన్సులు వేశారు. ఈ ఘటన ప్రస్తుత భారత శత్రువు కెనడా దేశంలో జరిగింది. ప్రముఖ పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్ మ్యూజిక్ కాన్సర్ట్ నవంబర్ 23న టొరొంటో నగరంలో జరిగింది. ఆమె మ్యూజిక్ షో టికెట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. అయితే పాప్ సింగ్ టేలర్ మ్యూజిక్ షోలో కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో డాన్సులు వేస్తూ కనిపించారు. ఆయన తన కుటుంబంతో పాటు ఈ షో చూడడానికి వెళ్లారు. టేలర్ స్విఫ్ట్ ఐకానిక్ పాట 'యు డోంట్ ఓన్ మి' చాలా పాపులర్. ఈ పాటకు మ్యూజిక్ షో జరుగుతుండగా అభిమానుల మధ్య కూర్చొని ఉన్న ట్రూడో చిందులు వేస్తూ కనిపించారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. కానీ ఈ వీడియోలపై కెనడా జనం మండిపడుతున్నారు. కారణం అదే సమయంలో అంటే నవంబర్ 22న కెనడాలోని మాంట్రియల్ నగరంలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా భారీ నిరసనలు జరిగాయి. ఈ నిరసనల్లో దాదాపు 800 మంది నిరసనకారులు పాల్గొన్నారు. అదే సమయంలో నాటో దేశాల (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) సదస్సు క్యూబెక్ నగరంలో జరిగింది. అయితే యూదులకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు బొమ్మను నిప్పంటించారు. ఆ తరువాత నిరసనకారులు పరిసరాల్లోని షాపులు, కార్లు కూడా ధ్వంసం చేశారు. మాంట్రియల్ నగరంలో ఇంత హింస జరుగుతుంటే దేశ ప్రధాని మ్యూజిక్ షోలో ఫ్రెండ్ షిప్ బ్యాండ్స్ పంచుతూ, డాన్సులు చేస్తూ కనిపించడంతో ఆయనపై తీవ్ర విమర్శలు వెలువెత్తాయి. దీనికి ముఖ్య కారణం మాంట్రియల్ నగర ప్రతినిధి మరెవరో కాదు స్వయంగా జస్టిన్ ట్రూడోనే. సోషల్ మీడియాలో నిరసన వీడియోలు, ప్రధాని ట్రూడో మ్యూజిక్ షో వీడియోలు ఒకేసారి దర్శన మిస్తున్నాయి. దీంతో నెటిజెన్లు ప్రధాని ట్రూడోని ఒకప్పటి రోమ్ నగర నియంత నీరోతో పోల్చుతూ కామెంట్లు చేశారు. రోమ్ నగరం తగలబడుతూ ఉంటే ఆ రాజ్యం చక్రవర్తి నీరో మాత్రం కవిత్వం, పద్యాలు వల్లేస్తూ ఉన్నారంట. అందుకే రోమ్ నగర అతిక్రూర చక్రవర్తి నీరో చరిత్రలో నిలిచిపోయారు. ఒక యూజర్ అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలపై కామెంట్ చేస్తూ.. "మాంట్రియల్ కాలిపోతోంది. ప్రధాని ట్రూడో టేలర్ స్విఫ్ట్ మ్యూజిక్ లో ఎంజాయ్ చేస్తున్నాడు" అని రాశాడు. మరొక యూజర్ అయితే.. "దేశాన్ని 1.2 ట్రిలియన్ డాలర్ల అప్పుల ఊబిలోకి నెట్టేసి, దేశ సరిహద్దులు ప్రమాదంలో పడేసి ఈ ప్రధాని టేలర్ స్విఫ్ట్ షోలో డ్యాన్సులు చేస్తున్నాడా?" అని కామెంట్ పెట్టాడు. కానీ కొందరు ప్రధాని ట్రూడోకు మద్దతుగా నిలబడ్డారు. "ప్రధాని మనిషి కాదా. అతను తన కూతురితో కాసేపు మ్యూజిక్ షోకు వెళ్లకూడదా?" అని ప్రశ్నించారు. మాంట్రియల్ హింసాత్మక నిరసనలను ప్రధాన మంత్రి ట్రూడో ఖండించారు. యూదులకు వ్యతిరేకంగా నిరసనలు చేయడం, హింసను ప్రేరేపించడం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ట్విట్టర్ ఎక్స్ లో ఓ పోస్ట్ చేశారు

గవర్నర్‌తో హేమంత్ సోరెన్ భేటీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం

రాంచీ : ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విపక్ష కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. జేఎంఎం కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరెన్ అధ్యక్షతన ఆదివారం భేటీ అయిన భాగస్వామ్య పక్షాలు.. కూటమి నేతగా హేమంత్‌ను ఎన్నుకున్నాయి. అనంతరం రాష్ట్ర గవర్నర్ సంతోష్ గంగ్వార్‌తో హేమంత్ సోరెన్ భేటీ అయ్యారు. ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన ఆయన.. నూతన ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి భాగస్వామ్య పక్షాల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేసినట్లు సమాచారం. ఝార?ండ్ నూతన ముఖ్యమంత్రిగా నవంబర్ 28న హేమంత్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు జేఎంఎం వర్గాలు వెల్లడించాయి.

అమెరికాలో మరో కీలక పదవి రేసులో భారతీయుడు

జై భట్టాచార్య వైపు ట్రంప్ మొగ్గు..!

వాషింగ్టన్: అమెరికాలో వైద్య పరిశోధనలను పర్యవేక్షించే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కు నూతన డైరెక్టర్‌గా భారతీయ మూలాలున్న జై భట్టాచార్యను నియమించాలని ట్రంప్ భావిస్తున్నారు. ఈ విషయాన్ని ఆంగ్ల పత్రిక 'వాషింగ్టన్ పోస్టు' కథనంలో పేర్కొంది. రేసులో మొత్తం ముగ్గురు వ్యక్తులు ఉండగా.. జై వైపు ట్రంప్ ఆసక్తి చూపుతున్నారని తెలిపింది. ఆయన స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ఫిజీషియన్, ఆర్థికవేత్తగా శిక్షణ పొందారు. ట్రంప్ కార్యవర్గంలో ఆర్థిక మంత్రిగా ఎంపికైన రాబర్ట్ ఎఫ్ కెన్నడీని జై గత వారం కలిశారు. ఎన్ఐహెచ్‌పై తన ఆలోచనలను ఆయనతో పంచుకున్నారు. దీనికి కెన్నడీ కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. దాదాపు 50 బిలియన్ డాలర్ల విలువైన ఈ సంస్థ అమెరికా బయోమెడికల్ రీసెర్చిని పర్యవేక్షిస్తుంది. ఇతర ఏజెన్సీలతో కలిసి ఇది అమెరికా వైద్య విభాగం కింద పనిచేస్తుంది. ట్రంప్ ప్రభుత్వం అమెరికాలో సంస్కరణలు తీసుకురావడంపై దృష్టిపెట్టింది. ఈ నేపథ్యంలో భట్టాచార్య.. సరికొత్త సృజనాత్మక అంశాలపై ఎన్ఐహెచ్ దృష్టి సారించాలని వాదిస్తున్నారు. ఎప్పటి నుంచో ఆ సంస్థలో పాతుకుపోయిన వారి పట్టు తొలగించాలని చెబుతున్నారు. కెన్నడీ సార్థ్యంలో హెచ్‌హెచ్ఎస్ ట్రంప్ కార్యవర్గానికి అత్యంత కీలకమైంది. ఇది అమెరికాలో వైద్య సేవలను చూసుకోవాల్సి ఉంటుంది. నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్ రీసెర్చిలో జై అసోసియేట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇక స్టాన్‌ఫోర్డ్‌లో ప్రస్తుతం ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. సెంటర్ ఫర్ డెమోగ్రఫీ అండ్ ఎకనామిక్ ఆఫ్ హెల్త్ అండ్ ఏజినింగ్ డైరెక్టర్‌గానూ ఉన్నారు.

ఇండియా కూటమి పార్టీలు సహకరించుకోలేదు

- మహా వికాస్ అఘాడి (

బీసీలంతా ఏకమయ్యారు

● ఇక అగ్రకులాల ఆధిపత్యం నడవదు ● నల్లగొండ జిల్లాలో బీసీ రాజ్యాధికారం ● అగ్రకుల బ్రాహ్మణులు వైశ్యులు బీసీలతో కలిసి వస్తే రాజకీయ అవకాశాలు ● మాజీమంత్రి జానారెడ్డి విమర్శలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలంతా ఏకమయ్యారని, రాబోయే రోజుల్లో బీసీలది రాజ్యాధికారం గాయపడి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం కూడా నిర్వహించిన బీసీ బహిరంగ సభకు వెళుతూ హాలియాలో ఆయన మాట్లాడారు. నల్గొండ జిల్లాలో అగ్రకుల నాయకులు బీసీల పదవులు గుంజుకొని అగ్రకులాల వారికి కట్టబెడుతున్నారని ఆరోపించారు.

రాహుల్ గాంధీ రాష్ట్రంలో బీసీ గణన చేసి బీసీలకు న్యాయం చేయాలని జరిగిన సమావేశంలో మాజీ మంత్రి జానారెడ్డి రేవంత్ రెడ్డి సమక్షంలోనే సచివాలయంలో ఆ అంశాన్ని స్కిప్ చేయాలని అన్నారని తెలిపారు. ఇది నిజం కాదా జానారెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తన పిల్లలపై ఒట్టు వేసి చెబుతానని, జారా రెడ్డి తల పిల్లలపై ఒట్టు వేసి చెబుతారా అది ప్రశ్నించారు. ఈ కాగ్ర కులాల వారసత్వ రాజకీయాల కు చెక్ పెట్టాల్సిందేనని రాబోయే రోజుల్లో బీసీ రాజ్యాధికారం సాధ్యమని ఆయన అన్నారు. బీసీ ఉద్యోగులకు సైతం తీరని అధ్యయం జరుగుతుందని బిసి ఉద్యోగులపై ఏసీబీ రైడ్ చేయిస్తున్నారని ఆరోపించారు. నల్గొండ జిల్లాలోని ప్రతిష్టాత్మక నాగార్జున్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో కట్టెలు తవ్వింది కట్టలు కట్టింది ప్రాజెక్టు నిర్మించింది.

బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లేదని అన్నారు. నియోజకవర్గంలో కుమ్మరుల ఆరాధ్య దైవం మొల్లమాంబ విగ్ర ఆవిష్కరణకు ప్రయత్నం చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే రెడ్డి అడ్డుకున్నారని, ఈ విషయంలో బతిమాడడం లేదని తప్పకుండా ప్రతి దగ్గర బీసీ కులాల ఆదర్శ నేతల విగ్రహాలు పెడతావని స్పష్టం చేశారు. బిసి జాతికి అవమానం జరిగితే సహించే ప్రసక్తే లేదని బరి గీసి కొట్లాడుతావని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, కుమ్మర సంగం అధ్యక్షుడు బాలకృష్ణ, వట్టే జానయ్య, అర్జున్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నుకున్న ప్రజల కోసం
కష్టపడి పని చేయండి

● ఈ దేశాన్ని వికృత పార్టీ పాలిస్తోంది
● తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ దేశాన్ని ఒక వికృతమైన పార్టీ పరిపాలిస్తోంది, ఆ పార్టీని కాదని మిమ్ములను ఎన్నుకున్న ప్రజల కోసం కష్టపడి పని చేయాలని ఎఐసిసి పరిశీలకుడు ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం సీఎం హేమంత్ సోరేన్ ను కాంగ్రెస్ కీలక నేతలతో కలిసి చర్చలు జరిపారు, తదుపరి ఇండియా కూటమి నేతలు అంతా కలిసి గవర్నర్ను సంప్రదించి సంఖ్యా బలాన్ని వివరించారు. ఆదివారం సాయంత్రం రాంచీలోని హోటల్ చాణక్యలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశంలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని వికృత పార్టీ చూస్తోంది, అటువంటి విచ్ఛిన్నకర పార్టీని కాదని మిమ్ములను ఎన్నుకున్న ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు గట్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యేలను కోరారు. ఈ సమావేశంలో కూర్చున్న వాళ్లు అదృష్టవంతులు, ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయాలని బలంగా ఆశించారు, ఆశించిన అందరికీ సీట్లు దొరకలేదు అన్నారు. కానీ రాజకీయాల్లో పనిచేయడం ఒక ఎత్తు అయితే కాంగ్రెస్ పార్టీలో పని చేయడం అదృష్టం అనుకోవచ్చు అని వివరించారు. ఎందుకంటే ఈ పార్టీ దేశాన్ని వలస పాలన నుంచి విముక్తి చేసింది, ప్రజాస్వామ్య పరిరక్షణకు అలుపెరగని పోరాటం చేస్తుంది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పార్టీ మిమ్ములను సాధరం గా ఆహ్వానిస్తుంది, తెలంగాణ ప్రభుత్వం, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పక్షాన మీ అందరిని అభినందిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జార?ండ్ ఇంచార్జ్ సిరివెళ్ల ప్రసాద్, ఏఐసిసి సెక్రెటరీ గులాం అహ్మద్ మీర్, పార్టీ సీనియర్ పరిశీలకుడు పిసిసి ప్రెసిడెంట్ కేశవ్ మహాతో తదితర నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఏ మృతి బాధాకరం

● ఆయన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మాజీ ఎంఎల్ఏ ఊకె అబ్బయ్య గత కొంత కాలంగా అనారోగ్యం తో భాదపడుతూ తుది శ్వాస విడువగా ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1983 లో తొలిసారి ఎంఎల్ఏ గా బుర్గం పాడు నియోజకవర్గం నుండి ఎంఎల్ఏ గా 1994,2009 లో ఇల్లందు ఎంఎల్ఏ గా సుదీర్ఘకాలంగా పని చేశారు అని తెలిపారు. ఆయన మృతి మమ్ములను ఎంతో కలిచి వేసింది అని, అబ్బయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి సీతక్క అన్నారు.

మిద్దెల తోటలకు ప్రభుత్వ ప్రోత్సాహం కల్పిస్తాం

● మహిళలు ముందుకు రావాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మిద్దె తోటలు పెచండంలో ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని మహిళలు ముందుకు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. కల్తీ ఆహారం పురుగు మందుల అవశేషాలున్న కూరగాయలు తిని మనిషి కష్టార్జితం అంతా హాస్పిటల్ పాలవుతుందని చెప్పారు. మిద్దె తోటలకు తమ ప్రభుత్వ ప్రోత్సాహం ఇస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెనింగ్ ఫౌండర్ హర్కర శ్రీనివాస్ సరోజ ఆధ్వర్యంలో ఇవాళ ఆదివారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ పురుగు మందులు లేని కూరగాయల సాగును మిద్దె తోటల్లో చేయాలని సూచించారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా మిద్దె తోటల్లో కూరగాయల సాగుతో ఆ కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కల్తీ ఆహారం పురుగు మందుల అవశేషాలున్న కూరగాయలు తిని మనిషి కష్టార్జితం అంతా హాస్పిటల్ పాలవుతుందని చెప్పారు. టెర్రస్ గార్డెనింగ్ సామాజిక ఉద్యమంగా సాగాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. కాగా మార్కెట్‌లో పండ్లు, కూరగాయలు కొనాలన్నా భయం రసాయనాలతో పండించిన పంట ఆరోగ్యానికి చేటు చేస్తుందని టెన్షన్. అందుకే ఇంట్లోనే ఎంచక్కగా నచ్చిన వాటిని కొందరు పండిస్తున్నారు. హైదరాబాద్, తెలంగాణలోని పలు జిల్లాలో ఈ ట్రెండ్ ఎక్కువగా కనిపిస్తోంది. ఉద్యానశాఖ అధికారులు కూడా అర్బన్ ఫార్మింగ్‌పై దృష్టి పెట్టారు. మిద్దెలమీద సాగుకు జనం జై కొట్టేలా అధికారులు ప్రొత్సహిస్తున్నారు. ప్రజలకు హార్టీ కల్చర్ డిపార్ట్ మెంట్ అవగాహన కల్పిస్తోంది. నాంపల్లిలో ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌ను కూడా ప్రారంభించింది. గత కొన్నేళ్లుగా టెర్రస్ గార్డెనింగ్‌పై ఔత్సాహికులకు శిక్షణ ఇస్తోంది. ప్రతి శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తోంది. ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు వాట్సాప్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేసింది.

రూ. 4 వేల పెన్షన్‌కు ముహుర్తం ఖరారు?

తెలంగాణ ప్రభుత్వం కసరత్తు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావ డానికి ప్రధాన కారణాల్లో ఆరు గ్యారంటీలు ప్రధాన కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉచిత బస్సు మొదలు రైతు భరోసా, ఆసరా పింఛన్ల పెంపు వరకు ఇలా ప్రజలను ఆకట్టుకునే పథకాలతో కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్లింది.మరీ ముఖ్యంగా ఆసర పింఛన్ల పెంపునకు సంబంధించి ప్రజలు బాగా అట్రాక్ట్ అయ్యారని చెప్పొచ్చు. ఇప్పటికే ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు, సిలిండర్‌పై సబ్సిడీ వంటి గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసింది. అయితే తాజాగా మరో రెండు పథకాలను అమలు చేసేందుకు రేవంత్ సర్కార్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆసరా పింఛన్ పెంపుతో పాటు రైతు భరోసాపై త్వరలోనే ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోన్న నేపథ్యంలో ఇంకా పింఛన్ల పెంపు లేకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి ఉన్నట్లు పార్టీలో చర్చ సాగుతోంది. తాజాగా నిర్వహించిన కులగణన సర్వేలో కూడా ఇదే విషయం స్పష్టమైనట్లు తెలుస్తోంది. ఎన్యూమరేటర్లను ప్రజలు పింఛన్ విషయమై ప్రస్తావిస్తున్నట్లు ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ అందింది. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ అంశం కాంగ్రెస్‌కు ఇబ్బందిగా మారే అవకాశాలు ఉన్నట్లు భావిస్తోందని సమాచారం. ఇందులో భాగంగానే రూ. 2 వేలు ఉన్న పెన్షన్‌ను రూ. 4వేలకు, దివ్యాంగులకు రూ. 4 వేలుగా ఉన్న పెన్షన్‌ను రూ. 6 వేలకే పెంచేందుకు ప్రభుత్వం కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఎన్నికల్లోపే పింఛన్ పెంపుతో పాటు, రైతు భరోసా పథకాలను అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వృద్ధాప్య పింఛన్‌తో పాటు బీడీ కార్మికులకు పింఛన్ పెంచడం, రైతు భరోసా అందించడంతో అటు మహిళలు, ఇటు రైతుల నుంచి తమకు పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని కాంగ్రెస్ పెద్దలు లెక్కలు వేసుకుంటున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. రైతు భరోసాకు సంబంధించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్ని ఎకరాల వరకు భరోసా ఇవ్వాలనే దానిపై ప్రభుత్వం సభలో అభిప్రాయాన్ని సేకరించాలని భావిస్తోంది. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం అన్ని జిల్లాల్లో పర్యటించి, రైతులు, రైతు సంఘాలు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన విషయం తెలిసిందే. ఈ వివరాలతో పాటు అసెంబ్లీలో రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఈ పథకానికి సంబంధించి విధివిధానాలను ప్రకటించాలని చూస్తోంది.

ప్రభుత్వాలు శాశ్వతం కాదు

● పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హితవు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సీఎం రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి ప్రభుత్వ దవాఖాన మార్చురీలో ఉన్న సాయిరెడ్డి భౌతిక కాయానికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాళులర్పించారు. సాయిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తన చావుకు సీఎం రేవంత్ రెడ్డి బ్రదర్స్ కారణమని సాయిరెడ్డి తన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారని తెలిపారు. అయిన ప్పటికీ పోలీసులు 108 బీఎన్ఎస్ కింద కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం బద్రర్స్ రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని.. రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వహించాలని పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హితవు పలికారు. సాయిరెడ్డి మృతికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్యాయానికి గురైన వారి తరపున బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా టిపిటిఎఫ్ అభ్యర్థి

● వై. అశోక్ కుమార్‌ను గెలిపించండి
● ఉపాధ్యాయులకు టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం పిలుపు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉపాధ్యాయుల హక్కులు పరి రక్షణ,సమస్యల పరిష్కారం, విద్యారంగ అభివృద్ధి మరియు ఉద్యమాలే ఎజెండాగా జరగాల్సిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్ని కలు ధన ప్రవాహం చుట్టూ తిరుగుతున్నాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు సంచుల తో ప్రవేశించి విద్యారంగాన్ని కలుషితం చేస్తున్నారు. ఉపాధ్యాయుల,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న టీపీటీఎఫ్ అభ్యర్థి మరియు తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు వై. అశోక్ కుమార్‌ను గెలిపించాలని టీపీటీఎఫ్ జనరల్ కౌన్సిల్ సమావేశం ఉపాధ్యాయలోకానికి పిలుపునిచ్చింది. ఆదివారం హైదరాబాద్ అబిడ్స్ లోని ఫర్వానా హాల్లో టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్ కుమార్ అధ్య క్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కౌన్సిలర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నివేదిక పై చర్చించి ఆమోదించిడం జరి గింది. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కరీం నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మె ల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి డబ్బు సంచుల తో ఉపాధ్యా యులను ప్రలోభాలకు గురి చేయడానికి వస్తున్నారని ఉపాధ్యా యులు అప్రమత్తంగా ఉండి ఉపాధ్యాయుల హక్కుల కోసం,విద్యా రంగ అభివృద్ధి కోసం పోరాడే సమరశీల అభ్య ర్థినే ఎన్నుకోవాలని కోరా రు. సిపియస్ రద్దు కోసం, సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యుల రైజేషన్ మరియు టైం స్కేల్ పొందడానికి పనిచేస్తానని తెలి పారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లకు కూడా ఎమ్మెల్సీ ఓటు హక్కు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రజాప్రతినిధిగా చట్ట సవరణకు కేంద్రానికి పంపాలని కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర అధనపు ప్రధాన కార్యదర్శి యం.రవీందర్,ఉపాధ్యాయ దర్శిని పత్రిక ప్రధాన సంపా దకులు యం ప్రకాశ్ రావు, ఫెడరేషన్ సీనియర్ నాయకులు కె.వేణుగోపాల్, వి.మనోహర్ రాజు, బి.కొండల్ రెడ్డి,మైసా శ్రీనివాస్,ఏ.రాంచంద్రం మరియు రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు యన్ తిరుపతి,డి.శ్రీనివాస్,పి.నారాయణమ్మ, పి.మహెందర్ రెడ్డి,యం.క్రిష్ణా రెడ్డి,ఎ.భాస్కర్ రెడ్డి కార్యదర్శులు కే.భోగేశ్వర్, యస్. కనకయ్య,ఆర్.రమేశ్,యం.రాములు,జి. ఎల్లయ్య,ఎ. భుజంగరావు,యస్. కవిత పాల్గొన్నారు.

మేయర్ ఆదేశాలు సైతం
ఖాతరు చేయని ఎమ్మెల్సీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పాతబస్తీలో జీహెచ్ఎంసీ ఆహార భద్రతా అధికారులకు ఎదురుదెబ్బ తగిలింది. దుకాణాల మూసివేత విషయంలో ఎంఐఎం నేతల బెదిరింపులతో ఫుడ్ సేఫ్టీ అధికారులు వెనక్కి తగ్గారు. సీజ్ చేసిన చికెన్, మటన్ షాపులు తెరవకపోతే ఉద్యోగాలు పోతాయంటూ ఫుడ్ సేఫ్టీ అధికారులను మజ్లిస్ ఎమ్మెల్సీ బేగ్ బెదిరించారంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇంకోసారి తమ దుకాణాలపై దాడులు చేస్తే చర్యలు తప్పవంటూ ఆయన హెచ్చరించినట్లు తెలుస్తోంది. జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి ఆదేశాలు సైతం డోంట్ కేర్ అంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే అధికారులు సీజ్ చేసిన 24 గంటల్లోనే కోఠి, మోతి మార్కెట్‌లోని చికెన్, మటన్ షాపులను వ్యాపారులు తెరిచారు. రెండ్రోజుల క్రితం ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి హోటళ్లు, రెస్టారెంట్లు, మాంసం దుకాణాలను హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో చికెన్‌ను తింటున్న ఎలుకలను చూసి మేయర్ అవాక్కయ్యారు. పలు చికెన్ షాపుల్లో చనిపోయిన కోళ్లను సైతం అమ్ముతున్నట్లు గుర్తించిన మేయర్.. షాపుల యజమానులపై సీరియస్ అయ్యారు. కుళ్లిన చికెన్ అమ్ముతున్న వారిపై చర్యల తీసుకోవాలని ఫుట్ సేఫ్టీ అధికారులను ఆమె ఆదేశించారు. దీంతో అధికారులు పలు దుకాణాలను మూసివేశారు.

అయితే మూసివేసిన 24 గంటల్లోనే షాపుల వ్యాపారులు దుకాణాలను తిరిగి తెరిచారు. కనీసం ఫుడ్ సేఫ్టీ అధికారులకు పెనాల్టీలు సైతం వ్యాపారులు చెల్లించలేదు. మేయర్ ఆదేశాలను సైతం అధికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి.

అపరిశుభ్ర వాతావరణంలో చికెన్, మటన్ షాపుల ను యథేచ్ఛగా వ్యాపారులు కొనసాగిస్తున్నారు. అయితే అధికారులపై ఎమ్మెల్సీ బేగ్ బెదిరింపులకు దిగడంతోనే వ్యాపారులు తమ దుకాణాలు తెరిచారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

బీఆర్ఎస్ మహాధర్నాను అడ్డుకునేందుకు
కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది : ఎర్రబెల్లి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నేటి మహబూబాబాద్ మహా ధర్నాను అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ యత్నిస్తుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. గిరిజన, దళిత, పేద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వ దమనకాండకు నిరసనగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన మహా ధర్నా స్థలాన్ని మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యా నాయక్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేయడం వల్లనే మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిందని విమర్శించారు. ముఖ్యమంత్రిగా ఉండి రేవంత్ రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నాడని ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుంటుందని మండిపడ్డారు. సోషల్ మీడియాలో వాస్తవాలను వెల్లడిస్తే తమపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాలను అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. నేటి మహబూబాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జైలులో లగచర్ల రైతులను విచారించిన ఎన్ హెచ్ఆర్‌సీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవల వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో భూసేకరణ సభ హింసాత్మకంగా మారడం తెలిసిందే. రైతులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ పై దాడి చేశారు. దాంతో రైతులపై పోలీసు కేసులు నమోదు కాగా, అరెస్టయిన రైతులు ప్రస్తుతం సంగారెడ్డి జైలులో ఉన్నారు. కాగా, ఈ వివాదాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ఆర్ సీ) సుమోటోగా తీసుకుంది. ఈ క్రమంలో, నేడు సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను కలిసిన ఎన్ హెచ్ఆర్ సీ ప్రతినిధులు విచారణ జరిపారు. ఈ విచారణ కొద్ది సేపటి కిందట ముగిసింది. ఎన్ హెచ్ఆర్ సీ డిప్యూటీ రిజిస్ట్రార్ ముఖేశ్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులు, వికారాబాద్ జిల్లా అధికారులు ఈ విచారణలో పాలుపంచుకున్నారు. ఈ మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ దాదాపు 5 గంటల పాటు సాగింది. లగచర్ల కేసులో పూర్తి విచారణ చేపట్టాలని ఎన్ హెచ్ఆర్ సీ నిర్ణయించింది. ఈ విచారణ ఈ నెల 26 వరకు కొనసాగనుంది.

హైదరాబాదులో డిసెంబరు 8 నుంచి అగ్నివీర్ రిక్రూట్ మెంట్ ర్యాలీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గచ్చిబౌలిలో డిసెంబర్ 8 నుండి 16 వరకు రిక్రూట్మెంట్ ర్యాలీ చేయనున్నారు. భారత సైన్యంలో సేవలు అందించాలని భావించే యువతీయువకులకు ఇది గుడ్ న్యూస్. ఆర్మీ రిక్రూట్‌మెంట్ బోర్డు.. అభ్యర్థుల ఎంపికకు చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో డిసెంబర్ 8 నుండి 16 వరకు హైదరాబాద్‌లో అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తోంది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం నందు నియామక ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆర్మీ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారులు తెలిపారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్ ట్రేడ్స్‌కు పదవ తరగతి అర్హతగా ఉండాలని పేర్కొన్నారు.

నిరుద్యోగులకు దిక్సూచి లాస్య ఇన్ఫోటెక్

● 9వ వార్షికోత్సవాన్ని జరుపు కుంటున్న లాస్య ఇన్ఫోటెక్
● 30 వేల మంది విద్యార్థులకు సాధికారత చేకూర్చిన ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: లాస్య ఇన్ఫోటెక్ 9వ వార్షికోత్సవాన్ని సగర్వంగా నిర్వహించు కుంటుంది, ఈ సందర్భంగా లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ సంస్థ గురించి మాట్లాడుతూ లాస్య ఇన్ఫోటెక్ 2016 లో ప్రారంభమైనప్పటి నుండి సంస్థ ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లను అధిగమించింది. ప్రపంచవ్యాప్తంగా 29 సంవత్సరాలకు పైగా విభిన్న కార్పొరేట్ అనుభవాన్ని తెచ్చిన ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ లాస్య ఇన్ఫోటెక్‌ను స్థాపించడం జరిగింది ఈ సంస్థ స్థిరంగా దృష్టి సారించి ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడం మరియు విద్యార్థులకు విస్తారమైన ఉద్యోగ అవకాశాలను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం లో మరియు అనేక ఇతర పరి శ్రమలలోకల్పించడం జరిగిందని, గత తొమ్మిదేళ్లుగా, లాస్య ఇన్ఫోటెక్ 30,000 మందికి పైగా అభ్యర్థులకు అనేక నైపుణ్యాలలో శిక్షణనిచ్చిమరియు మార్గనిర్దేశం చేసి , భారతదేశం మరియు విదేశాలలో వారి కెరీర్‌లను తొడ్పాటు అందించింది. లాస్య ఇన్ఫోటెక్ యొక్క దృఢమైన శిక్షణా కార్యక్ర మాలు మరియు సమగ్ర కెరీర్ డెవలప్‌మెంట్ చొరవలు నైపుణ్యాభివృద్ధి మరి యు ఉపాధి సౌకర్యాలలో విశ్వసనీయ సంస్థగా పేరు గడించింది. శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ కార్యకలాపాలతో పాటు, లాస్య ఇన్ఫోటెక్ అనుకూ లీకరించిన వ్యాపార మరియు ఐటీ కన్సల్టింగ్ సేవలను కూడా అందించింది, తెలంగాణ అంతటా అనేక చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు వారి వ్యాపార లక్ష్యాలను సాధించడంలో మరియు స్థిరమైన వృద్ధిని పెంపొం దించడంలో సహాయం చేసింది. ఇంకా, లాస్య ఇన్ఫోటెక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత పట్ల బలమైన నిబద్ధతను ప్రదర్శించింది, మేడ్చల్‌లోని కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ స్థాపనలో కీలక పాత్ర పోషిస్తోంది, అలాగే ఆ ప్రాంతంలో మెట్రో రైలు కనెక్టివిటీని మెరుగుపరచడం, తద్వారా ఉత్తర హైదరాబాద్ ప్రాంత అభివృద్ధికి గణనీయంగా దోహదపడింది. మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ఇంకా వివరిస్తూ గత తొమ్మిదేళ్లుగా తిరుగులేని సహ కారం అందించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, శిక్షకులు, సిబ్బంది మరియు వ్యాపార భాగస్వాములందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రయాణం విశేషమైనది, మరియు ఇది మా విద్యార్థుల అంకితభావం మరియు మా భాగస్వాముల సహకారం వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయ ని అన్నారు. లాస్య ఇన్ఫోటెక్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రతిభను పెంపొందించడం, ఆవిష్కరణలను నడిపించడం సమాజానికి సానుకూలంగా సహకరించడం, దాని వాటాదారులందరికీ ఉజ్వలమైన భవిష్యత్తును అందించడంలో దాని నిబద్ధతతో ఉందని చెప్

ఐపీఎల్ 2025 మెగా వేలంలో నువ్వా ? నేనా ?

భారీ రేట్లకు ఆటగాళ్లని దక్కించుకున్న జట్లు

భారత యువ స్టార్ ప్లేయర్ల కోసం పోటాపోటీ

ఐపీఎల్ 2025 మెగా వేలంలో నువ్వా ? నేనా ? భారీ రేట్లకు ఆటగాళ్లని దక్కించుకున్న జట్లుభారత యువ స్టార్ ప్లేయర్ల కోసం పోటాపోటీజెడ్డా వేదికగా మొదలైన ఐపీఎల్ 2025 మెగా వేలం నువ్వా నేనా అన్నట్లుగా జరుగుతోంది. ఈ వేలంలో భారత యువ, స్టార్ ప్లేయర్లను కొనేందుకు అన్ని జట్లు పోటీ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో మొదట టీమిండియా ఆటగాడు రికార్డ్ శ్రేయస్ అయ్యర్ ను పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్లు పెట్టి భారీ ధరకు కైవసం చేసుకుంది. ఆ తర్వాత టీమిండియా ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ ను రూ. 18 కోట్లకు పంజాబ్ కింగ్స్ " రైట్ టు మ్యాచ్ " ద్వారా చేజిక్కించుకుంది. ఇది ఇలా ఉండగా టీమిండియా డైనమెట్ రిషబ్ పంత్ ఇప్పటి వరకు జరిగిన ఐపీఎల్ వేలంలో రికార్డ్ ధరకు కొనుగోలు చేసింది లక్నో సూపర్ జెయింట్స్. ఈ వేలంలో ఏకంగా రూ. 27 కోట్ల భారీ ధరకు లక్నో సూపర్ జెయింట్స్ రిషబ్ పంత్ దక్కించుకుంది. ఇప్పటి వరకు ఇదే అత్యధిక ధర ఒక ఆటగాడికి. మరిన్ని వివరాలలోకి వెళితే...

క్రికెట్ అభిమానులు ఎంతోగానో ఎదురుచూస్తున్న రోజు వచ్చేసింది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి సర్వం సిద్ధమైంది. మొత్తం 577 మంది ఆటగాళ్లు వేలంలో ఉండగా.. 10 ఫ్రాంచైజీలు ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు రెడీ అయ్యాయి. రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్, అర్ష్‌దీప్ సింగ్, షమీ వంటి స్టార్ ప్లేయర్లు వేలంలోకి వస్తుండడంతో భారీ ఆసక్తి నెలకొంది. రూ.25 కోట్ల రికార్డు బ్రేక్ అవుతుందని అందరూ అంచనా కొంత అందుకుంది.

సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా రెండు రోజులపాటు వేలం కొనసాగనుంది. నిన్నటి వేలంలోకి పంత్, అయ్యర్, అర్ష్‌దీప్ రానుండగా.. రెండో సెట్లో నేటి కేఎల్ రాహుల్, యుజ్వేంద్ర చాహల్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్ పేర్లు ఉన్నాయి. మొత్తం 1574 మంది ఆటగాళ్లు పేర్లు నమోదు చేసుకోగా.. 1000 మంది పేర్లు తొలగించి 574 మంది ఆటగాళ్ల పేర్లు షార్ట్ లిస్ట్ చేశారు. మొత్తం 366 మంది భారత ఆటగాళ్లు కాగా.. 208 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు.

ఆ ఐపీఎల్ 2025 వేలానికి సంబంధించి వివరాలలోకి వెళితే...

లియామ్ లివింగ్స్టోన్

ఇంగ్లాండ్ ఆటగాడు లియామ్ లివింగ్స్టోన్ రూ.2 కోట్ల బేస్ ప్రైస్తో వేలంలోకి వచ్చాడు. ఆర్సీబీ, ఎస్ఆర్హెచ్ జట్లు బిడ్ ఓపెన్ చేశాయి. ఢిల్లీ, చెన్నై పోటీలోకి వచ్చినా రూ.8.75 కోట్లకు ఆర్సీబీ దక్కించుకుంది.



డేవిడ్ మిల్లర్ :

రూ.1.50 కోట్ల బేస్ ప్రైస్తో డేవిడ్ మిల్లర్ వేలంలోకి రాగా.. గుజరాత్, ఆర్సీబీ జట్లు పోటీలోకి వచ్చాయి. గుజరాత్ తప్పు కోగా.. ఢిల్లీ ఎంట్రీతో రేటు మరింత పెరిగింది. చివర్లో పోటీలోకి వచ్చిన లక్నో రూ.7.50 కోట్లకు దక్కించుకుంది.

మహ్మద్ సిరాజ్:

భారత బౌలర్, ఆర్సీబీ జట్టు ప్లేయర్, హైదరాబాద్ కు చెందిన మహ్మద్ సిరాజ్ రూ.2 కోట్ల బేస్ ప్రైస్తో వేలంలోకి రాగా.. కొనేందుకు చెన్నై , గుజరాత్, జట్లు పోటీ పడ్డాయి. గుజరాత్ బిడ్ ఓపెన్ చేసింది. చెన్నై పోటీ పడడంతో రేటు పెరిగింది. సీఎస్కే తప్పుకోవడంతో రాజస్థాన్ పోటీలోకి వచ్చింది. అయినా గుజరాత్ వెనక్కి తగ్గకుండా రూ.12.25 కోట్లకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకుంది. అన్ని ఫార్మట్లలో నిలకడగా రాణిస్తున్న సిరజ్ ధర అమాంతం పెరిగిపోయింది. గుజరాత్, రాజస్థాన్ జట్లు నువ్వా నేనా అన్నట్లు సిరజ్ కోసం వేలం పాడగా.. చివరకు 12.25 కోట్లకు గుజరాత్ టైటాన్స్ జట్టు మహ్మద్ సిరాజ్ ను సొంతం చేసుకుంది.

మహ్మద్ షమీ:

రెండో సెట్లో మొదటి పేరు టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ పేరు వచ్చింది. చెన్నై, కేకేఆర్ జట్లు పోటీపడ్డాయి. చివర్లో ఎస్ఆర్హెచ్ ఎంట్రీ రూ.10 కోట్లకు దక్కించుకుంది.

యుజ్వేంద్ర చాహల్:

రూ.2 కోట్లతో యుజ్వేంద్ర చాహల్ వేలంలోకి రాగా.. సీఎస్కే, లక్నో జట్లు పోటీ పడ్డాయి. చెన్నై తప్పుకోగా.. పంజాబ్ పోటీలోకి వచ్చింది. రూ.14 కోట్ల వద్ద ఆర్సీబీ ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత సన్‌రైజర్స్ పోటీలోకి రావడంతో రేటు అమాంతం పెరుగుతూ పోయింది. చివరకు పంజాబ్ కింగ్స్ ఎలెవన్ రూ.18 కోట్లకు దక్కించుకుంది. దీంతో ఐపీఎల్ వేలం చరిత్రలో అత్యధిక ధర పలికిన భారత స్పిన్నర్గా చాహల్ కొత్త చరిత్ర సృష్టించాడు. 2022 వేలంలో రాజస్థాన్ చాహల్ను రూ. 6.50 కోట్లకు కొనుగోలు చేసింది. దాంతో పోలిస్తే చాహల్కు ఈ వేలంలో 177 శాతం ఎక్కువ ధర పలకడం విశేషం.

రిషబ్ పంత్ :

అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రిషబ్ పంత్ పేరు వేలంలోకి రాగానే.. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు.. పంత్ ను కోనేందుకు దాదాపు 20.50 కోట్ల వరకు వేలం పాడింది. అనంతరం పంజాబ్ జట్టు 20.75 కోట్లకు వేలం పాడగా.. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఆర్టీఎమ్ చేసుకునేందు ముందుకు వచ్చింది. ఈ క్రమంలో అప్రమత్తమైన లక్నో జట్టు పంత్ కు ఏకంగా.. 27 కోట్లకు కోనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఆర్టీఎమ్ చేసుకోవడం సాధ్యం కాలేదు. ఈ క్రమంలో భారత స్టార్ ప్లేయర్, ఢిల్లీ మాజీ కెప్టెన్ అయిన రిషబ్ పంత్ ఏకంగా 27 కోట్లకు అమ్ముడు పోయాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ప్లేయర్ గా కొద్ది క్షణాల క్రితం నిలిచిన శ్రేయస్ అయ్యర్ ను బీట్ చేసిన పంత్.. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధరకు అమ్ముడుపోయి చరిత్ర సృష్టించాడు. మొత్తానికి రూ. 27 కోట్లకు రిషబ్ పంత్ ను లక్నో జట్టు సొంతం చేసుకుంది.

ఫ్రాంచైజీ వద్ద ఎంత మొత్తం?

పంజాబ్ కింగ్స్ వద్ద అత్యధికంగా రూ.110.5 కోట్లు ఉన్నాయి. అత్యల్పంగా రాజస్థాన్ రాయల్స్ వద్ద రూ. 41 కోట్లు ఉన్నాయి. ఇక సీఎస్కే- రూ.55 కోట్లు, ఢిల్లీ క్యాపిటల్స్- రూ. 73 కోట్లు, కేకేఆర్- రూ. 51 కోట్లు, ఆర్సీబీ- రూ. 83 కోట్లు, లక్నో- రూ. 69 కోట్లు, ముంబై ఇండియన్స్- రూ.45 కోట్లు, ఎస్ఆర్హెచ్- రూ.45 కోట్లు, గుజరాత్ టైటాన్స్- రూ. 69 కోట్లు ఉన్నాయి.



మిచెల్ స్టార్క్:

ఆసీస్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్రూ .2 కోట్లతో వేలంలోకి రాగా.. ముంబై ఇండియన్స్ బిడ్ ఓపెన్ చేసింది. కేకేఆర్ పోటీ పడడంతో రేటు పెరుగుతూ పోయింది. ముంబై తప్పుకోగా.. కేకేఆర్, ఢిల్లీ జట్లు పోటీ పడ్డాయి. కేకేఆర్ తప్పుకోగా.. ఆర్సీబీ పోటీలోకి వచ్చింది. చివరకు రూ.11.75 కోట్లకు ఢిల్లీ దక్కించుకుంది. మొన్న జరిగిన మినీ వేలంలో 24. 75 కోట్లు పలికిన మిచెల్ స్టార్క్ ఈసారి వేలంలో ప్రభావం చూపించలేకపోయాడు. అంటే మిచెల్ స్టార్క్ రేటు సగాని కంటే ఎక్కువనే పడిపోయిందని చెప్పవచ్చు. కేకేఆర్ జట్టు తరఫున గత సీజన్లో పెద్దగా రాణించలేదు మిచెల్ స్టార్క్.జోస్ బట్లర్ : ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ రూ.2 కోట్లతో వేలంలోకి రాగా.. ఆరంభంలో గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు పోటీ పడ్డాయి. రాజస్థాన్ తప్పుకోగా.. పంజాబ్ పోటీ పడింది. లక్నో సూపర్ జెయింట్స్ ఎంట్రీతో రేటు మరింత పెరిగింది. గుజరాత్ వెనక్కి తగ్గకుండా రూ.15.75 కోట్లకు దక్కించుకుంది.

శ్రేయాస్ అయ్యర్ :

టీమిండియా స్టార్ ప్లేయర్ శ్రేయాస్ అయ్యర్ రూ.2 కోట్ల బేస్ ప్రైస్తో వేలంలోకి రాగా.. కేకేఆర్, పంజాబ్ జట్లు ఆరంభంలో పోటీ పడ్డాయి. మధ్యలో ఢిల్లీ క్యాపిటల్స్ ఎంట్రీ ఇచ్చింది. కేకేఆర్ తప్పుకోగా.. ఢిల్లీ, పంజాబ్ జట్లు పోటీ పడ్డాయి. రెండు జట్లు వెనక్కి తగ్గకపోవడంతో ధర రికార్డు స్థాయికి చేరింది. చివరకు రూ.26.75 కోట్లకు పంజాబ్ కింగ్స్ దక్కించుకుంది.

కగిసో రబాడ ' :

సౌతాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబాడ రూ.2 కోట్ల బేస్ ప్రైస్తో వేలంలోకి రాగా..తీవ్ర పోటీ మధ్య రూ.10.75 కోట్లకు గుజరాత్ టైటాన్స్ దక్కించుకుంది.

అర్ష్‌దీప్ సింగ్ '

వేలంలో మొదటి పేరు అర్ష్‌దీప్ సింగ్ పేరు వచ్చింది. ఊహించినట్లే భారీ ధర దక్కించుకున్నాడు. .. అతన్ని తీసుకునేందుకు సన్ రైజర్స్ హైదరాబాద్ , పంజాబ్ కింగ్స్ నువ్వా నేనా అన్నట్లు పోటీ పడ్డాయి. రూ.2 కోట్ల బేస్ ప్రైస్తో వేలంలోకి రాగా.. చెన్నై, ఢిల్లీ జట్లు తీవ్రంగా పోటీ పడ్డాయి. మధ్యలో గుజరాత్ టైటాన్స్ ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత ఢిల్లీ తప్పుకోగా.. ఆర్సీబీ పోటీ పడింది. దీంతో అర్ష్‌దీప్ రేటు మరింత పెరిగింది. రాజస్థాన్, ఎస్ఆర్హెచ్ కూడా బిడ్ ఓపెన్ చేశాయి. చివరకు రూ.15.75 కోట్లకు ఎస్ఆర్హెచ్ దక్కించుకుంది. పంజాబ్ ఆర్టీఎమ్ కార్డు ఉపయోగించగా.. ఎస్ఆర్హెచ్ రూ.18 కోట్లు ఆఫర్ చేసింది. అంతే మొత్తం పంజాబ్ ఇస్తామనడంతో మళ్లీ పాత టీమ్కే అమ్ముడుపోయాడు.

సీక్రెట్‌గా ఆస్ట్రేలియాలో రోహిత్ శర్మ

పెర్త్: భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ భార్య రితికా ఇటీవల మగబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. దీంతో పెర్త్ వేదికగా ఆసిస్ తో జరుగుతున్న తొలి టెస్టుకు రోహిత్ అందుబాటులో లేడు. దీని తర్వాత నవంబర్ 22 నుంచి ప్రారంభమైన తొలి టెస్టు మ్యాచ్కు రోహిత్ ఆడే అవకాశం ఉన్నప్పటికీ అతడు వెళ్లలేదు. రోహిత్ గైర్హాజరీ తో అతడి స్థానంలో జస్ప్రీత్ బుమ్రా సారథిగా వ్యవహరిస్తున్నాడు. తొలి టెస్టు మూడో రోజు ఆట జరుగుతున్న సమయంలో రోహిత పెర్త్ కు చేరుకోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. దీంతో రెండో టెస్టులో రోహిత్ పాల్గొనడం ఖాయమని ఫ్యాన్స్ ఫిక్స్ ఐపోతున్నారు.డిసెంబర్ 6 నుంచి 10 వరకు అడిలైడ్ వేదికగా ఆ మ్యాచ్ జరగనుంది. అంతకుముందే ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవెన్ జట్టుతో కాన్బెర్రా వేదికగా వార్మప్ మ్యాచ్లో భారత్ ఆడనుంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 1 వరకు రెండు రోజుల వార్మప్ మ్యాచ్లో రోహిత్ ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఆసీస్ పిచ్లపై అవగాహన తెచ్చుకొనేందుకు వీలుంటుంది.తొలి, రెండో టెస్టు మ్యాచ్ల మధ్య తొమ్మిది రోజుల గ్యాప్ ఉంది. ఈ పరిస్థితుల్లో రోహిత్ తిరిగి రిథమ్ అందుకోవడానికి అవసరమైన సమయం లభిస్తుంది. నిన్న రాత్రి ఆస్ట్రేలియా వెళ్లిన రోహిత్ ఫ్లైట్ ఎక్కే ముందు విమానాశ్రయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యాడు. రోహిత్ కు ఆల్ ది బెస్ట్ చెప్తూ అతడి భార్య రితిక ఎయిర్ పోర్టులో అతడిని డ్రాప్ చేయడానికి వచ్చింది. ఈ ఫొటోలు నెట్టింట వైరలవుతున్నాయి.

పెర్త్ టెస్టులో విజయం దిశగా టీమిండియా

ఆస్ట్రేలియాతో పెర్త్ టెస్టులో టీమిండియా విజయం దిశగా దూసుకెళ్తున్నది. యశస్వి జైశ్వాల్, విరాట్ కోహ్లీ సెంచరీలకు తోడు మూడో రోజే ఆసిస్ పతనం మొదలవడంతో భారత్ తిరుగులేని స్థితిలో నిలిచింది. అద్భుతం జరిగితే తప్ప విజయం దాదాపు ఖాయమే. బుమ్రా ధాటికి ఆసిస్ మూడో రోజే మూడు వికెట్లు కోల్పోగా.. మరో 7 వికెట్లు తీస్తే మ్యాచ్ మనదే. పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో మూడో రోజూ భారత్దే. ఆదివారం ఓవర్నైట్ స్కోరు 170/0తో ఆట కొనసాగించిన భారత జట్టు రెండో ఇన్నింగ్స్లు 487/6 స్కోరు వద్ద డిక్లేర్డ్ ఇచ్చింది. యశస్వి జైశ్వాల్(161, 297 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సు) భారీ సెంచరీతో రాణించగా.. కోహ్లీ(140 నాటౌట్, 143 బంతుల్లో 8 ఫోర్లు, 2సిక్సు) కదం తొక్కాడు. తొలి ఇన్నింగ్స్లో 46 పరుగుల ఆధిక్యం కలుపుకుని భారత్.. ఆసిస్ ముందు 534 పరుగుల భారీ లక్ష్యం నిర్దేశించింది. ఛేదనలోనూ కంగారుల జట్టు తడబడింది. మూడో రోజు ఆఖర్లో రెండో ఇన్నింగ్స్లు దిగిన ఆ జట్టు మూడు వికెట్లు కోల్పోయింది. బుమ్రా మరోసారి వికెట్ల వేట మొదలుపెట్టాడు. రెండు వికెట్లు తీసి ప్రత్యర్థిని దెబ్బకొట్టాడు. తొలి ఓవర్లోనే ఆసిస్కు షాకిచ్చిన అతను..ఓపెనర్ మెక్స్వీనీ(0)ని వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. కాసేపటికే ప్రమోషన్పై ఫస్ట్ డౌన్లో వచ్చిన కెప్టెన్ కమిన్స్(2)ను సిరాజ్ పెవిలియన్ పంపాడు. ఆ తర్వాతి

ఓవర్లోనే బుమ్రా.. లబుషేన్(3)ను అవుట్ చేశాడు. ఆ బంతి తర్వాత అంపైర్లు మూడో రోజు ముగిసినట్టు ప్రకటించారు. ఆసిస్ చేతిలో ఇంకా 7 వికెట్లు ఉండగా.. ఆ జట్టు ఇంకా 522 పరుగులు చేయాల్సి ఉంది.

మూడో రోజు కూడా ఆసిస్ బౌలర్లను భారత బ్యాటర్లు ముప్పుతిప్పలు పెట్టారు. పంత్, ధ్రువ్ జురెల్ మినహా మిగతా వారందరూ ఆచితూచి ఆడి కంగారుల ఓపికను పరీక్షించారు. యశస్వి జైశ్వాల్(161) భారీ సెంచరీ నమోదు చేయగా.. కోహ్లీ(100 నాటౌట్) కూడా శతక్కొట్టడంతో టీమిండియా తిరుగులేని స్థితిలో నిలిచింది. ఓవర్నైట్ స్కోరు 172/0తో భారత్ ఆటను కొనసాగించగా.. జైశ్వాల్ ఆరంభంలోనే సెంచరీ పూర్తి చేశాడు. అయితే, కాసేపటికే ఓవర్నైట్ బ్యాటర్ కేఎల్ రాహుల్(77) వికెట్ కోల్పోవడంతో ఈ జోడీ విడిపోయింది. తొలి వికెట్కు ఈ జంట 201 పరుగుల భారీ భాగస్వామ్యం జోడించింది. అనంతరం పడిక్కల్(25)సహకారంతో జైశ్వాల్ ఇన్నింగ్స్ను నడిపించాడు. ఆచితూచి ఆడుతూనే అడపాదడపా బౌండరీలు బాదాడు. ఈ క్రమంలోనే 150 రన్స్ మార్కు అందుకుని ద్విశతకంపై కన్నేశాడు. అయితే, రెండో సెషన్లో ఆసిస్ బౌలర్లు పుంజుకున్నారు. 84 పరుగులే ఇచ్చి 4 వికెట్లు తీశారు. పడిక్కల్, జైశ్వాల్ స్వల్ప వ్యవధిలోనే అవుటవ్వగా.. పంత్(1), ధ్రువ్ జురెల్(1) నిరాశపరిచారు. దీంతో భారత్ జోరుకు బ్రేక్లు పడినట్టే అనిపించింది. కానీ, ఆ తర్వాత ఆసిస్ జట్టుపై కోహ్లీ పిడుగు పడింది. సుందర్(29) స్ట్రైక్రొటేట్ చేస్తుంటే కోహ్లీ ఆసిస్ బౌలర్లను పరుగులు పెట్టించాడు.చాలా కాలం తర్వాత విరాట్ సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. ఇక, సుందర్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి(38 నాటౌట్) మరోసారి ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్లో టాప్ స్కోరర్గా నిలిచిన అతను.. రెండో ఇన్నింగ్స్లో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. మరోవైపు, హాఫ్ సెంచరీ తర్వాత విరాట్ దూకుడు పెంచాడు. వీరిద్దరూ బౌండరీలతో చెలరేగడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఈ క్రమంలోనే లుబుషేన్ వేసిన 134 ఓవర్లో విరాట్ ఫోర్ కొట్టి 81వ సెంచరీ నమోదు చేశాడు. అదే బంతికి టీమిండియా రెండో ఇన్నింగ్స్లు 487/6 స్కోరు వద్ద డిక్లేర్డ్ ఇచ్చింది.

స్కోరుబోర్డు :

భారత్ తొలి ఇన్నింగ్స్ : 150 ఆలౌట్

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 104 ఆలౌట్

భారత్ రెండో ఇన్నింగ్స్ : 487/6 డిక్లేర్డ్(134.3 ఓవర్లు)

యశస్వి జైశ్వాల్(సి)స్మిత్(బి)మార్ష్ 161, రాహుల్(సి)అలెక్స్ కేరీ(బి)స్టార్క్ 77, పడిక్కల్(సి)స్మిత్(బి)హాజెల్వుడ్ 25,కోహ్లీ 100 నాటౌట్, పంత్(స్టంప్)అలెక్స్ కేరీ(బి)లియోన్ 1, ధ్రువ్ జురెల్ ఎల్బీడబ్ల్యూ(బి)కమిన్స్ 1, వాషింగ్టన్ సుందర(బి)లియోన్ 29, నితీశ్ రెడ్డి 38 నాటౌట్బీ ఎక్స్ట్రాలు 55.

వికెట్ల పతనం : 201-1, 275-2, 313-3, 320-4, 321-5, 410-6

బౌలింగ్ : స్టార్క్(2-2-111-1), హాజెల్వుడ్(21-9-28-1), కమిన్స్(25-5-86-1), మార్ష(12-0-65-1), లియోన్(39-5-96-2), లబుషేన్(6.3-0-38-0), హెడ్(5-0-26-0)

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ : 12/3(4.2 ఓవర్లు)

మెక్స్వీనీ ఎల్బీడబ్ల్యూ(బి)బుమ్రా0, ఉస్మాన్ ఖవాజా 3 బ్యాటింగ్, కమిన్స్(సి)కోహ్లీ(బి)సిరాజ్ 2, లబుషేన్ ఎల్బీడబ్ల్యూ(బి)బుమ్రా 3బీ ఎక్స్ట్రాలు 4.

వికెట్ల పతనం : 0-1, 9-2, 12-3

బౌలింగ్ : బుమ్రా(2.2-1-1-2),సిరాజ్(2-0-7-1)

కంగారూలకే కంగారు పుట్టిస్తున్న యశస్వి

సూపర్ సెంచరీతో భారత్ ముందంజ

పెర్త్: ఆదివారం పెర్త్లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో ఓపెనర్ యశస్వి జైస్వాల్ అదరగొడుతున్నాడు. రెండో రోజూ మ్యాచ్ లోనూ భారత్ భారీ ఆధిక్యం సాధించింది. టీ బ్రేక్ సమయానికి రెండో ఇన్నింగ్స్లో టీమ్ ఇండియా ఐదు వికెట్ల నష్టానికి 359 పరుగులు చేసింది. క్రీజ్లో విరాట్ కోహ్లీ (40), వాషింగ్టన్ సుందర్ (13) ఉన్నారు. దీంతో భారత్ 405 పరుగుల ఆధిక్యంలో ఉంది. యశస్వి జైస్వాల్ (161: 297 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సు) మరో సూపర్ సెంచరీ బాదాడు. రిషభ్ పంత్ (1), ధ్రువ్ జురెల్ (1) రాణించలేకపోయారు. యశస్వి 161, విరాట్ కోహ్లీ 40 పరుగుల సౌజన్యంతో ఈ జోడీ అద్భుతమైన ప్రదర్శన చేశారు. టీ ముగిసే సమయానికి భారత్ 359-5కి చేరుకుంది.

ఐదు టెస్టుల సిరీస్లో ప్రారంభ మ్యాచ్లో కంగారూలు 405 పరుగుల సమగ్ర ఆధిక్యాన్ని నిర్మించారు. ఆసీస్ బౌలర్లు మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్వుడ్, పాట్ కమిన్స్, మిచెల్ మార్ష్, నాథన్ లైయన్ ఒక్కో వికెట్ తీశారు. ఆస్ట్రేలియాను 104 పరుగులకు ఆలౌట్ చేయడానికి ముందు వారి మొదటి ఇన్నింగ్స్లో 150 పరుగులు చేశారు. ప్రస్తుతం అక్కడి పరిస్థితులు సీమ్కు అనుకూలంగా ఉన్నాయి. ఓపెనర్ కేఎల్ రాహుల్ (77) గాయపడటంతో 84 ఓవర్ల పాటు ఊపిరి సలపకుండా శ్రమించిన ఆస్ట్రేలియాకు నాలుగు వికెట్ల రెండవ సెషన్ లో ఉపశమనం లభించింది.

లంచ్ తర్వాత మొదటి బంతికి జోష్ హేజిల్వుడ్ ఐదవ స్టంప్ లైన్పై పూర్తి 130 కేఎంపీహెచ్ డెలివరీని 25 పరుగుల వద్ద రెండవ స్లిప్లో స్టీవెన్ స్మిత్కి క్యాచ్ ఇచ్చాడు. టాప్-ఆర్డర్ బ్యాట్స్మన్ అలెక్స్ కారీకి కఠినమైన అవకాశాన్ని అందించాడు. కెప్టెన్ పాట్ కమ్మిన్సు లెగ్ సైడ్ డౌన్ టిక్లింగ్ చేశాడు. అయితే ఆస్ట్రేలియా కీపర్ నాలుగు పరుగులకు దూరంగా ఉండటంతో అవకాశాన్ని జారవిడిచాడు.

ఆల్-రౌండర్ మిచెల్ మార్ష్ అదృష్టానికి యశస్వి పరీక్ష పెట్టాడు. అయినప్పటికీ, పూర్తి-బ్లడెడ్ కట్సు స్మిత్ ఒక అద్భుతమైన నాక్తో ముగించాడు. స్పిన్నర్ నాథన్ లియాన్ ఈజీ స్టంపింగ్ ద్వారా ఆటలో తన మొదటి వికెట్సు కైవసం చేసుకున్నాడు. రిషబ్ పంత్ (ఒకటి)ను తెలివిగా వైడ్గా పిచ్ చేశాడు. ఆస్ట్రేలియా 18 బంతుల్లో మూడో వికెట్సి సెలబ్రేట్ చేసుకున్న సమయంలో ధ్రువ్ జురెల్ కూడా ఒక పరుగుకే పడిపోయాడు.

టెస్టుల్లో 492 రోజుల తర్వాత విరాట్ కోహ్లీ సెంచరీ

•పెర్త్ లో విరాట్ కోహ్లి భారీ రికార్డులు.

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్లోని ఆప్టస్ స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్టు మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్లో భారత స్టార్ బ్యాట్స్మెన్ విరాట్ కోహ్లీ అదిరిపోయే రీతిలో సెంచరీ చేసి చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాలో అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యధిక సెంచరీలు సాధించిన తొలి భారతీయ బ్యాట్స్మెన్గా చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాలో విరాట్ 10 సెంచరీలు చేశాడు. ఈ మ్యాచ్లో విరాట్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి 143 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 100 పరుగులు పూర్తి చేశాడు. అంతకుముందు విరాట్ కోహ్లీ 94 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 50 పరుగులు పూర్తి చేశాడు. విరాట్ కోహ్లీ 100 పరుగులు పూర్తి చేసిన వెంటనే భారత్ తన రెండో ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేసింది.

విరాట్ కోహ్లీ తన చివరి టెస్ట్ సెంచరీ తర్వాత 492 రోజుల తర్వాత పెర్త్లో సెంచరీ చేశాడు. 2023లో వెస్టిండీస్పై చివరి సెంచరీ సాధించాడు. అతను 20 జూలై 2023న వెస్టిండీస్పై 212 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. కింగ్ కోహ్లీకి ఇది అంతర్జాతీయ కెరీర్లో 81వ సెంచరీ. టెస్టు క్రికెట్లో 30 సెంచరీలు చేశాడు. అయితే అతని పేరు వన్డే క్రికెట్లో 50 సెంచరీలు, టి20 క్రికెట్లో 1 సెంచరీని కలిగి ఉన్నాడు.

పెర్త్లో విరాట్ కోహ్లి భారీ రికార్డులు లిస్ట్ ఇలా..

ఆస్ట్రేలియాలో అత్యధిక టెస్టు సెంచరీలు సాధించిన మూడో ఫారిన్ బ్యాట్స్మెన్గా కోహ్లీ నిలిచాడు. ఇందులో

9 – జాక్ హాబ్స్

7 – వాలీ హమ్మండ్

7 – విరాట్ కోహ్లీ

6 – హెర్బర్ట్ సుట్క్లిఫ్

6 – సచిన్ టెండూల్కర్.

భారత్ తరపున విదేశీ గడ్డపై సంయుక్తంగా అత్యధిక టెస్టు సెంచరీలు సాధించిన తొలి బ్యాట్స్మెన్గా విరాట్ నిలిచాడు. ఈ లిస్ట్ లో

7 – సునీల్ గవాస్కర్, వెస్టిండీస్

7 – ఆస్ట్రేలియాలో విరాట్ కోహ్లీ

6 – రాహుల్ ద్రవిడ్, ఇంగ్లాండ్లో

6 – సచిన్ టెండూల్కర్, ఆస్ట్రేలియాలో

ప్రత్యర్థిపై అత్యధిక టెస్టు సెంచరీలు సాధించిన భారత్ తరపున నాలుగో బ్యాట్స్మెన్గా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఈ లిస్ట్ లో

13 – సునీల్ గవాస్కర్ vs వెస్టిండీస్

11 – సచిన్ టెండూల్కర్ vs ఆస్ట్రేలియా

9 – సచిన్ టెండూల్కర్ vs శ్రీలంక

9 – విరాట్ కోహ్లీ vs ఆస్ట్రేలియా

8 – సునీల్ గవాస్కర్ vs ఆస్ట్రేలియా.

కోహ్లి.. జైస్వాల్‌ను చూసి

ఎలా ఆడాలో నేర్చు కో

పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ సత్తాచాటాడు. ఆస్ట్రేలియా గడ్డపై తన మొదటి టెస్టు మ్యాచ్లోనే జైశ్వాల్ సెంచరీతో చెలరేగాడు. తొలి ఇన్నింగ్స్లో డకౌటైనా.. రెండో ఇన్నింగ్స్లో మాత్రం కంగారులను కంగరెత్తించాడు. స్టార్క్, హాజిల్వుడ్ వంటి వరల్డ్క్లాస్ బౌలర్లను ఆలోవకగా ఎదుర్కొని శెభాష్ అన్పించుకున్నాడు. భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ను గుర్తు చేసేలా సిక్సర్తో తన సెంచరీ మార్కు జైశ్వాల్ అందుకున్నాడు. ఓవరాల్గా జైశ్వాల్కు ఇది నాలుగో టెస్టు సెంచరీ కావడం గమనార్హం.

ఓవరాల్గా 297 బంతులు ఎదుర్కొన్న జైశ్వాల్.. 15 ఫోర్లు, 3 సిక్సుతో 161 పరుగులు చేసి ఔటయ్యాడు.

ఈ క్రమంలో జైశ్వాల్పై భారత మాజీ క్రికెటర్ సంజ య్ మంజ్రేకర్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఆస్ట్రేలియా వంటి కఠిన పరిస్థితుల్లో అత్యుత్తమ ఇన్ని ంగ్స్ ఆడాడని మంజ్రేకర్ కొనియాడాడు. అదేవిధంగా బ్యాక్ ఫుట్లో జైశ్వాల్ అద్భుతంగా ఆడుతున్నాడని అతడు మెచ్చుకున్నాడు.

"జైశ్వాల్ ఒక సంచలనం. అతడు షాట్ సెలక్షన్ చాలా బాగుంది. ఈ మ్యాచ్లో అతడు కట్ షాట్ వైట్బాల్ క్రికెట్లో ఆడినట్లు ఆడాడు. సాధారణంగా ఆటగాళ్ళు కట్షాట్ ఆడేందుకు ముందుగానే పొజిషన్లోకి వస్తారు. కానీ జైశ్వాల్ మాత్రం చాలా ఆలస్యంగా ఆడుతున్నాడు.అదే అతడి స్పెషల్. బ్యాక్ఫుట్లో నుంచి అద్భుతంగా కట్ షాట్ ఆడుతున్నాడు. బ్యాక్ఫుట్ నుంచి షాట్ ఆడి స్క్వేర్ వెనక దిశగా పరుగులు రాబడుతున్నాడు. విరాట్ కోహ్లి కంటే జైశ్వాల్ బాగా కట్ షాట్ ఆడుతున్నాడు.విరాట్ కోహ్లి మాత్రం ఫ్రంట్ ఫుట్లో ఉండి ఆడేందుకు ఇష్టపడతాడు. అందువల్ల పెద్దగా పరుగులు సాధించలేకపోతున్నాడు. ఆస్ట్రేలియా వంటి పరిస్థితుల్లో బ్యాక్ఫుట్లో ఎలా ఆడాలన్నది యశస్వి నుంచి కోహ్లి నేర్చుకోవాలి" అని స్టార్ స్పోర్ట్స్ ఇంటర్వ్యూలో సంజయ్ పేర్కొన్నాడు.

న్యూజిలాండ్ తో టెస్ట్ సిరీస్..

ఇంగ్లండ్ జట్టుకు ఎదురుదెబ్బ

న్యూజిలాండ్తో మూడు మ్యాచ్ల టెస్ట్ సిరీస్కు ముందు ఇంగ్లండ్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు వికెట్కీపర్ బ్యాటర్ జోర్డన్ కాక్స్ కుడి చేతి బొటన వేలు ఫ్రాక్చర్ అయ్యింది. క్వీన్స్టౌన్లో జరుగుతున్న నెట్ సెషన్ సందర్భంగా కాక్స్ గాయపడ్డాడు. గాయం కారణంగా కాక్స్ న్యూజిలాండ్తో జరిగే టెస్ట్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు కాక్సు రీప్లేస్మెంట్ను ప్రకటించాల్సి ఉంది.

కాగా, క్రైస్ట్ చర్చ్ వేదికగా నవంబర్ 28 నుంచి ప్రారంభం కాబోయే తొలి టెస్ట్ మ్యాచ్లో కాక్స్ అరంగేట్రం చేయాల్సి ఉండింది. అయితే ఈ లోపే అతను గాయపడి డెబ్యూ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. కాక్స్ జేమీ స్మిత్ స్థానంలో స్టాండ్ ఇన్ వికెట్కీపర్గా న్యూజిలాండ్ టూర్కు ఎంపికయ్యాడు. జేమీ స్మిత్ ప్రస్తుతం పితృత్వ సెలవులో ఉన్నాడు.

ఇదిలా ఉంటే, తొలి టెస్టుకు ముందు ఇంగ్లండ్ జట్టు న్యూజిలాండ్ ఎలెవెన్తో రెండు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది. జోర్డన్ కాక్స్ ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో పాల్గొన్నాడు. ఆతర్వాత అతను గాయపడ్డాడు. ఈ మ్యాచ్లో ఇంగ్లండ్ బ్యాటింగ్లో పేలవ ప్రదర్శన కనబర్చింది. తొలి ఇన్నింగ్స్లో జాక్ క్రాలే (94), ఓలీ పోప్ (42).. రెండో ఇన్నింగ్స్లో జో రూట్ (82 నాటౌట్), బెన్ స్టోక్స్ (59) మాత్రమే రాణించారు. ఈ మ్యాచ్లో ఇంగ్లండ్ పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగింది.

న్యూజిలాండ్తో టెస్ట్ సిరీస్కు ఇంగ్లండ్ జట్టు..

హ్యారీ బ్రూక్, బెన్ డకెట్, జాక్ క్రాలే, జో రూట్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాకబ్ బేతెల్, రెహాన్ అహ్మద్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, ఓలీ పోప్ (వికెట్కీపర్), , షోయబ్ బషీర్, గస్ అట్కిన్సన్, ఓల్లీ స్టోన్, జాక్ లీచ్, మాథ్యూ పాట్స్

ఇంగ్లండ్తో తొలి టెస్టుకు న్యూజిలాండ్ జట్టు..

గ్లెన్ ఫిలిప్స్, కేన్ విలియమ్సన్, విల్ యంగ్, డారిల్ మిచెల్, నాథన్ స్మిత్, రచిన్ రవీంద్ర, టామ్ లాథమ్ (కెప్టెన్), టామ్ బ్లుండెల్ (వికెట్కీపర్), డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, మ్యాట్ హెన్రీ, విలియమ్ ఓ రూర్కీ, టిమ్ సౌథీ

షెడ్యూల్..

నవంబర్ 28-డిసెంబర్ 2 వరకు- తొలి టెస్ట్ (క్రైస్ట్ చర్చ్)

డిసెంబర్ 6-10 వరకు- రెండో టెస్ట్ (వెల్లింగ్టన్)

డిసెంబర్ 14-18 వరకు- మూడో టెస్ట్ (హ్యామిల్టన్)

నవంబర్ 28న 'గేమ్ చేంజర్' థర్డ్ సింగిల్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఓ వైపు అభిమానులు, మరోవైపు సినీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. గేమ్ చేంజర్‌ను ఎస్‌వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో విడుదల చేస్తుండగా హిందీలో ఏఏ ఫిలిమ్స్ అనిల్ తడాని రిలీజ్ చేస్తున్నారు. పక్కా ప్రమోషనల్ స్ట్రాటజీతో సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌కు నెక్స్ట్ రేంజ్‌లో సినిమా ఉండేలా డైరెక్టర్ శంకర్ సినిమాకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇప్పటికే గేమ్ చేంజర్ చిత్రం నుంచి వచ్చిన పాటలు సోషల్ మీడియాను షేక్ చేశాయి. 'జరగండి', 'రా మచ్చా' పాటలు యూట్యూబ్‌లో చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. ఇక మరోసారి శ్రోతల్ని, అభిమానుల్ని కట్టి పడేసేందుకు మూడో పాటను రిలీజ్ చేయబోతోన్నారు. న్యూజిలాండ్‌లో రామ్ చరణ్, కియారా అద్వా నీలపై షూట్ చేసిన ఈ మెలోడీ గీతాన్ని నవంబర్ 28న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మేరకు అప్డేట్ ఇస్తూ వదిలిన పోస్టర్లో రామ్ చరణ్, కియారా ఎంతో కూల్‌గా కనిపిస్తున్నారు. డిసెం బర్ 21న అమెరికాలో చరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత భారీగా నిర్వహించబో తోన్నట్టుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. గేమ్ చేంజర్ టీజర్‌తో అంచనాలు పెంచిన చిత్రయూనిట్ మున్ముందు మరిన్ని ప్రమోషనల్ కంటెంట్‌తో ఆడియెన్స్ ముందుకు రానుంది. రామ్ చరణ్ ఈ చిత్రంలో రెండు పవర్‌ఫుల్ పాత్రల్లో మెప్పించనున్నారు.

ఎన్టీఆర్ తొలి పారితోషికం

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, అన్నగారు ఎన్టీఆర్ నటించిన మొదటి సినిమా ఏది? పాత తరం వెంటనే చెప్పగలుగుతుంది కానీ నేటి జెన్ -జెడ్ జనరేషన్ కి గుర్తు చేయాల్సిన పరిస్థితి ఉంది. తెలుగు సినిమా 100 ఏళ్ల చరిత్రలో తొలితరం పేజీలను అలంకరించిన, వీకీ చరిత్రలో అసాధారణ స్టార్‌గా ఏలిన మేటి నటుడు ఎన్టీఆర్ టాలీవుడ్ లో ప్రారంభరోజులను ఓసారి స్మరిస్తే... %-%మన దేశం%-% ఎన్టీఆర్ నటించిన మొదటి చిత్రం. 1949లో విడుదలైన ఈ సాంఘిక చిత్రం విడుదలై నేటికి 75 సంవత్సరాలు పూర్తయింది. ఈ చిత్రంలో ఎన్.టి. రామారావు బ్రిటీష్ పోలీస్‌గా ఓ చిన్న పాత్రలో కనిపిస్తారు. దీనికి ఎల్.వి.ప్రసాద్ దర్శకుడు. ప్రసిద్ధ నటి కృష్ణవేణి ఈ చిత్రానికి నిర్మాత. ఈ సినిమా విప్రదాస్ అనే బెంగాలీ నవల ఆధారంగా తెరకెక్కింది. భారత స్వాతంత్ర్య సంగ్రామం ఈ చిత్ర కథకు నేపథ్యం. ఈ చిత్రంతో పరిచయమైన ఎన్.టి. రామారావు తరువాత తెలుగు చలనచిత్ర రంగంలో ఎంతో ప్రసిద్ధుల య్యారు. అలాగే ఈ చిత్రం ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత దర్శత్వం వహించిన మొదటి సినిమా. గాయని పి. లీల కూడా ఈ సినిమా ద్వారా తెలుగు సినిమా రంగంలో నేపథ్యగానంలో ప్రవేశించారు. ఇందులో రామారావు పోలీసు వేషం వేశాడు. సినిమా కథనంలో బుర్ర కథ, ఒగ్గు కథ, వీధి నాటకాలు, బొమ్మలాటలు వంటి సాంస్కృతిక కళారూపాలను కథనానికి జోడించారు. ఇంకా దేశ భక్తి గీతాలు, దంపుడు పాటలు, భజనలు, ఇతర జానపద గీతాలను ఉపయోగించారు. సినిమాలో గాంధీ గారి ఉన్నతాదర్శాలను, స్వాతంత్రం సిద్ధించిన తరువాత దిగజారిన విలువలను చూపించారు. ఇది బెంగాలీ కథ ఆధారంగా వెలువడిన మొదటి తెలుగు సినిమా. తరువత దేవదాసు, ఆరాధన వంటి అనేక బెంగాలీ నవలలు తెలుగు సినిమా కథలుగా మారి విజయవంతమయ్యాయి. స్వాతంత్ర్యం రాకముందు ప్రారంభించినప్పటికి కొన్ని కారణాలవల్ల స్వాతంత్ర్యానంతరం పూర్తిచేసి విడుదల చేయగలిగారు. ఈ చిత్రంలో పోలీసు ఇన్స్పెక్టరు పాత్ర పోషించిన ఎన్.టి.ఆర్.కు రూ.2000 పారితోషికం ఇచ్చారు. నిజంగానే లాఠీ ఛార్జ్ తో రెచ్చిపోయిన ఎన్టీఆర్: ఎల్వీ ప్రసాద్ వద్ద ఫోటో చూసిన నిర్మాత బిఏ సుబ్బారావు ఎన్టీఆర్ ని స్క్రీన్ టెస్ట్ కి రావాల్సిందిగా పిలవగానే విజయవాడ నుంచి ఆయన మద్రాసు రైలెక్కారు. అలా తొలిసారి సినిమా కోసం ఫోటోషూట్ లో పాల్గొన్నారు ఎన్టీఆర్. టెస్ట్ పూర్తయ్యాక మరో ఆలోచన లేకుండా తను తీస్తున్న పల్లెటూరి పిల్ల చిత్రంలో హీరోగా అవకాశం కల్పించారు. కానీ ఆ సినిమా రకరకాల కారణా లతో మధ్యలో ఆగిపోయింది. అప్పటికే ఎల్వీ ప్రసాద్ మనదేశం కాస్టింగ్ ఎంపికలు పూర్తి చేసి దర్శకత్వ బాధ్యతలను చేపట్టారు. ఇక ఈ సినిమాలో సీనియర్ నటులంతా ఓకే అయ్యాక చివరిగా కానిస్టేబుల్ పాత్రకు ఎన్టీఆర్ అయితే సరిపోతాడని ఎంపిక చేసుకున్నారు. హీరోని అరెస్ట్ చేసి ఉద్యమకారులను అణచివేసే సీన్‌లో ఎన్టీఆర్ రంగ ప్రవేశం.. అతడు పూనకం వచ్చినట్టు ఉద్యమకారులపై లాఠీ ఛార్జ్ చేసారు. దీంతో ఎన్టీఆర్ దూకుడుకు బెదిరిన ఎల్వీ ప్రసాద్ ఇది రంగస్థలం కాదని, అక్కడిలా కాకుండా ఇక్కడ కేవలం కొడుతు న్నట్టు నటించాలని సూచించారు. మొత్తానికి ఎన్టీఆర్ చరిష్మా చూసాక ఇతడు పెద్ద స్టార్ అవుతాడని ఆరోజుల్లోనే ఎల్వీ ప్రసాద్ అంచనా వేసారు. కృష్ణవేణి- మీర్జాపూర్ రాజా నిర్మించిన ఈ చిత్రంతో ఎన్టీఆర్ అనే నటుడు భారతీయ సినిమా తెరకు పరిచయం అయ్యారు.

ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ లో "సత్య"

షార్ట్ టచింగ్ షార్ట్ ఫిలింగా అందరి ప్రశంసలు పొందింది సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్ నటించిన "సత్య". ఈ షార్ట్ ఫిలిం ఇప్పుడు ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2024లో పోటీ పడుతోంది. పీపుల్స్ ఛాయిస్ కేటగిరిలో "సత్య" షార్ట్ ఫిలిం పోటీలో నిలి చింది. ఈ సందర్భంగా సాయిదుర్గ తేజ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. తమ మనసుకు దగ్గరైన షార్ట్ ఫిలిం ఇదని, "సత్య" షార్ట్ ఫిలిం చూసి ఓటు వేయాలని ప్రేక్ష కుల్ని కోరారు. దిల్ రాజు ప్రొడక్షన్స్‌తో కలిసి తమ విజయదుర్గ ప్రొడక్షన్స్ సంస్థలో చేసిన తొలి ప్రయత్నంగా "సత్య" ఎన్నో మెమొరీస్ ఇచ్చిందని సాయిదుర్గ తేజ్ పేర్కొన్నారు. "సత్య" షార్ట్ ఫిలింలో స్వాతి రెడ్డి హీరోయిన్‌గా నటించింది. హర్షిత్, హన్షిత నిర్మాత లుగా వ్యవహ రించారు. విజయకృష్ణ వీకే దర్శకత్వం వహించారు. మ్యూజికల్ షార్ట్ ఫిలింగా "సత్య" ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చింది. ఫిలింఫేర్ వెబ్ సైట్ ద్వారా ప్రేక్షకులు తమ ఓటును వినియోగించు కోవచ్చు.

పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన "వశిష్ఠ"

సుమన్ తేజ్, అను శ్రీ హీరో హీరోయిన్లు గా నటిస్తున్న సినిమా "వశిష్ఠ". ఈ చిత్రాన్ని బేబి నేహా సమర్పణలో లిటిల్ బేబీస్ క్రియేషన్స్ బ్యానర్ పై నోరి నాగప్రసాద్ నిర్మిస్తున్నారు. మైథలాజికల్ సోషల్ డ్రామా కథతో దర్శకుడు హరీశ్ చావా రూపొందిస్తున్నారు. "వశిష్ఠ" మూవీ ఈ రోజు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు. తెలుగు టెలివిజన్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగబాల సురేష్ కుమార్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ నివ్వగా, నిర్మాత లయన్ సాయివెంకట్ స్క్రిప్ట్ అందజేశారు. నటుడు గగన్ విహారి కెమెరా స్విచ్ఛాన్ చేశారు. యాడ్ ఫిలింమేకర్ యమున కిషోర్ ఫస్ట్ షార్ట్ డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హరీశ్ చావా మాట్లాడుతూ - మా వశిష్ఠ మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే సోషల్ డ్రామా ఇది. ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్ టైనర్ మూవీ. కథ వినగానే సింగిల్ సిట్టింగ్ లో మా హీరో సుమన్ తేజ్ ఓకే చేశారు. మంచి టీమ్ నాకు సపోర్ట్ గా దొరికింది. మ్యూజిక్ మీర్ వలీ, డీవోపీ కార్తీక్ ఎంతో సపోర్టివ్ గా ఉన్నారు. టీమ్ లో ఏ టెక్నీషియన్ కూడా ఇబ్బంది పెట్టకుండా కోపరేట్ చేస్తున్నారు. అలాగే మా ప్రొడ్యూసర్ నాగ ప్రసాద్ నాకు వెన్నంటే ఉన్నారు. ఒక మంచి మూవీతో మీ ముందుకు వస్తాం. మీ అందరి సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా అన్నారు.



జ్యోతి గ్లామర్ డోస్

గుప్పెడంత మనసు సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకి పరిచయం అయిన కన్నడ నటి జ్యోతి పూర్వజ్. జ్యోతి రాయ్ పేరుతో నటిగా అరంగేట్రం చేసిన ఈ బ్యూటీ సీరియల్ లో హీరో తల్లి పాత్రలో నటించింది. తరువాత ఈ సీరియల్ లో తన పాత్ర కంప్లీట్ అయ్యాక పూర్తిస్థాయిలో గ్లామర్ వైపు ఫోకస్ చేసింది. యంగ్ డైరెక్టర్ సుకు పూర్వజ్ ని వివాహం చేసుకున్న జ్యోతి రాయ్ తన పేరుని కూడా మార్చుకుంది. ప్రస్తుతం సుకు పూర్వజ్ దర్శకత్వంలోనే 'ఏ మాస్టర్ పీస్' అనే సూపర్ హీరో చిత్రంలో జ్యోతి పూర్వజ్ నటించింది. ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. అలాగే భర్త సుకు దర్శకత్వంలో రీసెంట్ గా 'కిల్లర్' అనే సినిమాకి ఆమె సైన్ చేసింది. దాంతో పాటు మరో సినిమా కూడా ఆమె చేతిలో ఉంది. ఇలా మూడు, నాలుగు సినిమా లకి జ్యోతి పూర్వజ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇవన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. ఇదిలా ఉంటే జ్యోతి పూర్వజ్ ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్ గా తన గ్లామర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్‌లో జ్యోతి షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతాయి. రెగ్యులర్ గా జిమ్ లో వర్క్ అవుట్ లు చేస్తూ పర్ఫెక్ట్ లుక్ తో తన అందాన్ని జ్యోతి పూర్వజ్ మార్చుకుం టుంది. ఆమె అందం, ఆకర్షణతో ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ కారణంగానే జ్యోతి పూర్వజ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటుంది. కొన్ని ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతు న్నాయి. మంత్రముగ్ధులని చేసే అందంతో ప్రకాశవంతంగా మెరిసిపో తుంది. ప్రతి హృదయాన్ని ఆమె గ్లామర్ ఇట్టే ఆకర్షిస్తుంది.

పెయిడ్ ప్రీమియర్స్ ప్లస్సేనా?

పెయిడ్ ప్రీమియర్ అన్నది దమ్మున్నోడి మాట..బాట అనొచ్చు. ప్రొడక్ట్ పై ఎంతో నమ్మకం ఉంటే తప్ప పెయిడ్ ప్రీమియర్ సాహసం చేయరు. పక్కాగా కొడతాం? అనే నమ్మకం మేకర్స్ లో ఉంటేనే పెయిడ్ ప్రీమియర్ జోలికి వెళ్లాలి. లేదంటే? ఉన్నది కూడా ఊడిపోతుంది అన్నది అంతే వాస్తవం. పెయిడ్ ప్రీమియర్ కి ముందస్తు పాజిటివ్ టాక్ వస్తే ఓపెనింగ్స్ ఎలా ఉంటాయో? సినిమా పోయింది అనే టాక్ వస్తే? పరిస్థితి అంతే దారుణంగా ఉంటుంది అన్నది గుర్తించాలి. విషయం ఉన్న చిన్న సినిమాలకు పెయిడ్ ప్రీమియర్ అన్నది ఓ వరంగా చెప్పొచ్చు. టాలీవుడ్‌లో ఇప్పుడు ఇదే ట్రెండ్. 90 శాతం మందికి ఇది కలిసొస్తుంది. ఒక్కరోజు ముందు సినిమా చూపించడం అంటే అనుకున్నంత ఈజీ కాదు.. ఆ సినిమా భవిష్యత్తును ముందుగానే డిసైడ్ చేసే హక్కు ఆడియన్స్ చేతిలో పెట్టడమే. అది కొన్నిసార్లు వర్కవుట్ అవ్వొచ్చు.. కొన్నిసార్లు కాకపోవచ్చు. కానీ చిన్న సినిమాని జనాల్లోకి తీసుకెళ్లాడనికి ఏకైక మార్గం ఇది. పెళ్లి చూపులు' ఆ తర్వాత 'బేబి' ,'సామజవరగమన', 'మేజర్', 'సార్', 'ఘాజీ' ,'బలగం', 'రైటర్ పద్మభూషణ్' ఇంకా చాలా సినిమాలు పెయిడ్ ప్రీమియర్లతోనే మంచి విజయాలు సాధించాయి. ఇవన్నీ రిలీజ్ కి ఒకటి రెండు రోజుల ముందే వేసిన సినిమాలు. వీటికి రిలీజ్ అనంతరం మంచి పాజిటివ్ టాక్ వచ్చింది. దీంతో భారీ ఎత్తున ఓపెనింగ్స్ దక్కాయి. అప్పటికప్పుడు థియేటర్ల సంఖ్య పెరిగింది. ఈసినిమాల్లో కంటెంట్ ఉంది కాబట్టి హిట్ అయ్యాయి. కంటెంట్ లేకుండా పెయిడ్ ప్రీమియర్లు వేస్తే ఫలితం శూన్యమే. అలాంటి సినిమాలకు పెయిడ్ ప్రీమియర్ అన్నది అతి పెద్ద రిస్క్. కనీస ఓపెనింగ్‌లు కూడా రావు. ఇలాంటి సినిమాలు పెయిడ్ ప్రీమియర్ కాకపోయి ఉంటే? టాక్ ఎలా ఉంది? అన్నది జనాలకు తెలియదు. కనీసం ఓ సారి ట్రైచేద్దామనో? టైంపాస్ కోసమైనా థియేటర్ కి వచ్చే అవకాశ ఉంటుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.